WWW.nindam.co.in Andhrapradesh తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఫిబ్రవరి 10, 2024 | సంపుటి - 20 | సంచిక 153 | వెల - 6 | పేజీలు - 12

## చంద్రబాబు కేసులో సీఐడీకి షాక్!



**విజయవాడ:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ వేసిన ఛార్జిషీట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. సీఐడీ అధికారులు గురువారం ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేష్, రాజశేఖర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అయితే శుక్రవారం ఈ కేసుపై జరిగిన విచారణలో సీఐడీ చార్జ్‌షీట్‌ను కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. చార్జిషీట్ వేయాలంటే సెక్షన్ 19 ప్రకారం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.



02

## లోకేశ్ యాత్రతో కేడర్‌లో ఉత్సాహం

### 11నుంచి శంఖారావం యాతరకు శ్రీకారం

**అమరావతి,ఫిబ్రవరి 6(నినాదం న్యూస్):**

టిడిపి పధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 11వ తేదీ నుంచి 'శంఖారావం' పేరుతో మరో యాత్ర నిర్వహించనున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో యాత్ర సాగనుందని తెలిపారు. లోకేశ్ యాత్రతో టిడిపికి మంచి బలం రానుందన్నారు. కార్యకర్తల్లో జోష్ నింపుతుందని అన్నారు.

## ఎంపిలతో కలసి మోడీ లంచ్

05

### పాల్గొన్న టిడిపి ఎంపి రామ్మోహన్ నాయుడు



# భారత రత్నం మన పీవీ

### పివి,చరణ్‌సింగ్,స్వామినాథన్‌లకు భారతరత్న

- ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, అద్వానీలకు ప్రకటన
- ఈ యేడాది ఏకంగా ఐదుగురికి భారతరత్న
- పివి దార్శనికతను కొనియాడిన ప్రధాని మోడీ

దేశాన్ని ఆర్థిక అస్థిరత నుంచి సుస్థిరతకు మళ్లించి..ప్రపంచం ముందు గర్వంగా తలెత్తుకుని నిలిచేలా చేసిన భారత మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించింది. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు సైతం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 6(నినాదం న్యూస్):**

ఇటీవలే.. ఎల్ కే అద్వాణీ, కర్పూరీ ఠాకూర్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రికార్డు స్థాయిలో ఈ ఏడాది మొత్తం ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించినట్టయ్యింది. సాధారణంగా ఏడాదికి 3 భారతరత్న అవార్డులు ఇస్తారు. కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఐదుగురికి ప్రకటించడం విశేషం. ఈరంతా ఉద్దండులే కావడం విశేషం. చౌదరి చరణ్ సింగ్ జూలై 28, 1979 నుంచి జనవరి 14, 1980 మధ్యకాలంలో, పీవీ నరసింహారావు జూన్ 21, 1991 నుంచి మే 16, 1996 వరకు దేశ ప్రధానమంత్రులుగా సేవలు అందించారు. ఇక హరితవిప్లవ పితామహుడైన ఎంఎస్ స్వామినాథన్ దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'ఎక్స్ ( ట్విటర్)' వేదికగా వెల్లడిరచారు. దేశానికి వీరు అందించిన సేవలను కొనియాడారు. తాజా ప్రకటనతో ఈ ఏడాది మొత్తం ఐదుగురిని ఈ పురస్కారం వరించింది. అంతకుముందు భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ, బిహార్ మాజీ

02

### పివి సంస్కరణలే నేటికీ దిక్సూచి

03

- దేశగతిని మార్చిన అపర మేధావి
- భారతరత్న ఇచ్చి గౌరవించిన బిజెపి
- విద్యారంగంలో పివి సంస్కరణలు
- నవోదయ విద్యాలయాలకు అంకురార్పణ
- నేటి సంక్షోభాన్ని మించి ఎదుర్కొన్న పివి
- దేశానికి మహర్దశ పట్టించిన మహానుభావుడు

## ఏపీకి షర్మిల అన్యాయం చేస్తోంది

### మంత్రి రోజా సంచలన కామెంట్స్

**విశాఖ:**

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో అందరూ ఒక సారి గమనించాలన్నారు. జగన్మోహన్ రెడ్డిని జైలు పాలు చేసిన పార్టీతో షర్మిల చేతులు కలిపి ఏపీకి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం విశాఖ రైల్వే గ్రౌండ్‌లో ఆడుదాం – ఆంధ్రరాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు.

02

## 97 కోట్లు

### లోక్‌సభ ఎన్నికల్లో రిజిస్టర్డ్ ఓటర్ల సంఖ్య: ఈసీ ప్రకటన

**న్యూఢిల్లీ:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఏదో సమయంలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అర్హులైన ఓటర్ల సంఖ్యను ఎన్నికల కమిషన్ (EC) శుక్రవారంనాడు ప్రకటించింది. ఓటింగ్‌కు సుమారు 97 కోట్ల (96.88 కోట్లు) మంది అర్హులని తెలిపింది. 18 నుంచి 29 ఏళ్ల లోపు వయసున్న 2 కోట్ల మందికి పైగా యువ ఓటర్లను జాబితాలో చేర్చినట్టు వెల్లడించింది. 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి రిజిస్టర్ అయిన ఓటర్ల సంఖ్య 6 శాతం పెరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధికంగా 96.88 కోట్ల మంది ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. కాగా, ఏప్రిల్–మే నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

## ఈఫిల్ టవర్ ఐరన్‌తో ఒలింపిక్ పతకాలు

### ఐదు నెల్లో ప్యారిస్‌లో ప్రారంభం కానున్న ఒలింపిక్స్



**పారిస్:** మరో ఐదు నెలల్లో పారిస్‌లో ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్ ఆరంభం కానున్నాయి. 17 రోజుల పాటు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో విజేతలుగా నిలిచే అథ్లెట్లకు 5,084 పతకాలను అందించనున్నారు. అయితే వందేళ్ల తర్వాత తాము ఆతిథ్యం ఇవ్వబోతున్న ఈ గేమ్స్‌ను చిరస్మరణీయం చేసుకోవాలనే ఆలోచనలో నిర్వాహకులున్నారు. దీంట్లో భాగంగా ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో పోటీపడే విజేతలకు ప్రదానం చేసే స్వర్ణ,

మిగితా 2లో..

## పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

### రేపటి ఎన్నికల్లో కమ్యూనిస్టులు కూడా తోడు

### బహుముఖ పోటీ దిశగా ఎపి రాజకీయాలు

విభజన తరవాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందన్న పాయింట్ మీదే కాంగ్రెస్ తన ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ అనూహ్యంగా పోటీలోకి దూసుకుని వచ్చింది. బిజెపిపట్ల వైయస్‌ఆర్‌సిపి, తెలుగుదేశం వైఖరి ఏమిటి అనేదాన్ని బట్టి ఆ పార్టీల పట్ల కమ్యూనిస్టుల వైఖరి ఉంటుంది. అదే సమయంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తుంటే రాజీ పడకుండా కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. దీంతో ఎపిలో రాజకీయాలు క్రమంగా మారుతున్నాయి.

**అమరావతి,ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**

బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తే కమ్యూనిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ప్రకటించరు. వారు ఖచ్చింతంగా కాంగ్రెస్‌తో కలసి పోరాడుతారు. అలాగే వైసిపి కూడా ఒంటరి పోరుకు దిగుతోంది. అప్పుడు త్రిముఖ పోరు సాగనుంది. గత అనుభవపాఠాల కారణంగా కమ్యూనిస్టులు టిడిపిని కూడా



02

## పోలవరం నిధులు విడుదల చేయండి



### ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

### ఎన్నికల ముందు గంటన్నరపాటు సుదీర్ఘ చర్చ

### పోలవరం, నిధులు తదితర అంశాలపై చర్చించినట్లు సిఎంవో వెల్లడి

05

పోలవరం సహా నిధుల విడుదలకు సంబంధించి ఎపి సిఎం జగన్ ప్రధానిని కోరారు. ప్రధాని మోడీతో గంటన్నరపాటు భేటీ అయిన సిఎం సమస్యలతో పాటు తాజా రాజకీయాలపైనా చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిశారు. ఈ క్రమంలోనే పోలవరం నిధులు విడుదల చేయాలని సీఎం జగన్ ప్రధాని మోడీని కోరారు.

## కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న కెసిఆర్

### ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు

## జగన్‌తో లాలూచీ రాజకీయాలు

- కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం
- రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన
- మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు
- ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు
- వాహనాల రిజిస్ట్రేషన్ పేరు టిజిగా మార్పు
- తెలంగాణ తల్లి విగ్రహంలోనూ మార్పులు
- గ్రూప్ పరీక్షలు నిర్వహించి తీరుతాం
- అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**

కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న ఘనత కెసిఆర్‌దని, ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం రాశారని, ఇప్పుడేమో డ్రామాలు ఆడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జగన్‌తో లాలూచీ రాజకీయాలు నడిపిందెవరని ప్రశ్నించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన చేసింది నిజం కాదా అని అన్నారు. మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు వారు కాదా అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షింగా కృష్ణాజలాపై చేసిన అన్యాయాలు మొదలు అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమరవీరులకు జరిగిన

మిగితా 2 లో..

# లోకేశ్ యాత్రతో కేడర్‌లో ఉత్సాహం

**మొదటిపేజీ తరువాయి**

వైఎస్ జగన్ కుట్రలు, కుతంత్రాల వల్ల చంద్రబాబు జైలుకు వెళ్లడంతో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనుకున్న విధంగా ముందుకుసాగలేదని, కొన్ని నియోజకవర్గాల్లో కొన సాగించలేక పోయారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న లోకేష్ శంఖారావం యాత్ర 11 రోజుల పాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగుతుందన్నారు. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతారని చెప్పారు. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, నిమ్మల కిట్టప్ప పాల్గొన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం చలో విజయవాడ చేపట్టిన ఆశా వర్కర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం జగన్ నియంతృత్వ పాలనకు పరాకాష్ట అని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఐదేళ్లుగా ఆశాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న జగన్ వారి సమస్యలను పరిష్కరించక పోవడం దుర్మార్గం కాదా అని గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నిం చారు. బాధితుల పక్షాన నిలబడాల్సిన పోలీసులు అధికార వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. ఆశాలకు రూ.10 వేలు వేతనం ఇస్తానని ముఖ్యమంత్రిగా మొదటి సంతకం చేసిన జగన్ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఈఫిల్ టవర్ ఐరన్‌తో ఒలింపిక్ పతకాలు

**మొదటిపేజీ తరువాయి**

రజత, కాంస్యపతకాలను గురువారం విడుదల చేశారు. ఒలింపిక్స్ చరిత్రలోనే అత్యంత ప్రత్యేకంగా, చరిత్రాత్మకంగా, మరచిపోలేని విధంగా ఉండేలా ఈ పతకాలను రూపొందించారు. ఫ్రాన్స్ దేశ చరిత్రాత్మక కట్టడమైన ఈఫిల్ టవర్ నుంచి తీసిన ఇనుమును ఈ పతకాల తయారీలో వాడడం విశేషం. ప్రతి పతకానికి షడ్భుజాకారంలో 18 గ్రాముల ఇనుమును అద్దారు. దీనిపైనే పారిస్ 2024 ఒలింపిక్స్ లోగోను కూడా ఉంచారు. ప్రముఖ ఫ్రెంచ్ జ్యూవెలరీ హౌజ్ చౌమెట్ ఈ పతకాలను తయారు చేసింది. 'ఒలింపిక్స్, పారాలింపిక్స్ విజేతలకు ఈఫిల్ టవర్ ముక్కను అందించాలనుకుంటున్నాం. ఈ పతకాలు మా దేశ గౌరవానికి ప్రాతినిధ్యం వహించేలా ఉంటాయి' అని పారిస్ ఒలింపిక్స్ నిర్వాహక కమిటీ చీఫ్ టోనీ ఎస్టాంగ్యూట్ తెలిపారు.


# మారుతున్న రాజకీయ సమీకరణాలు

**పట్నం దంపతుల రాకతో పెరగనున్న బలం**

**వికారాబాద్ జిల్లాలో ఏకపక్షం కానున్న రాజకీయం**

హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినా... మర్యాద పూర్వకమేనంటూ దాట వేశారు. మరోవైపు అధికార పార్టీలోకి 20మంది ఎమ్మెల్యేలు చేరుతా రంటూ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్లుగా పలువురు నేతలు చేరుతూనే ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమయ్యింది. ముఖ్యమంత్రిని కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వారు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది... రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరంటారు. వికారాబాద్ జిల్లా రాజకీయాలను ఒకపక్క రేవంత్‌రెడ్డి, మరోపక్క పట్నం మహేందర్‌రెడ్డి శాసించారు. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధిష్ఠానం అప్పటి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అప్పుడు ఆయన తన సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డిని రంగంలోకి దింపి....తన అనుభవాన్ని, అధికారాన్ని ఉపయోగించి రేవంత్‌రెడ్డిని సొంత నియోజకవర్గంలో తొలిసారి ఓటమిపాలు చేశారు. ఆ తర్వాత ఆయన మల్కాజ్‌గిరి ఎంపీగా గెలవడం, పీసీసీ అధ్యక్షుడితో పాటు ఒంటిచేత్తో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరనున్నారు. మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో పాటు ఆయన సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మన్ సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అంగీకారం తెలిపారు. మహేందర్‌రెడ్డితో పాటు తాను, అనుచరగణంతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సునీతారెడ్డి ముందుగానే తెలపగా.... సీఎంను కలవడంతో వారు చేరిక ఖాయమని తేలిపోయింది. వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. డిల్లీ వెళ్లి మల్లికార్జునఖర్గే సమావేశంలో చేరాలా లేక...కొండగల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభలో చేరాలా అన్న దానిపై త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందే వీరు కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావించినా... బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. మహేందర్‌రెడ్డికి అప్పటికప్పుడు మంత్రిపదవి ఇచ్చి కాస్త చల్లబరిచారు. శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర ఓటమితో ఇప్పుడు వారు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. మహేందర్‌రెడ్డి మద్దతుదారులు ఇప్పటికే చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు రవి గౌడ్, కరణం పురుషోత్తంరావ్ తదితరులు పట్నం వెంట వెళ్లనున్నారు. వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సునీతారెడ్డి చేవెళ్ల(అర।ల।ి ిజీ) ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతోనే వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్ మహేందర్‌రెడ్డి ఆశించగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి బీఆర్ఎస్ కేటాయించింది. దీంతోపాటు మరో నేత మెతుకు ఆనంద్‌తో నెలకొన్న విభేదాల కారణంగానే మహేందర్‌రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు తెలిసింది.

# భారత రత్నం మన పీవీ



సీఎం కర్పూరీ ఠాకుర్‌కు 'భారతరత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు ఈ దేశానికి అందించిన సేవలు అపారం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో ఆయన నాయకత్వం బలమైన పునాది వేసింది. పీవీ హయాంలో ప్రపంచ మార్కెట్‌ను భారత్ ఆకర్షించింది. ఆయన పాలనలో ఆర్థిక వృద్ధికి కొత్త శకం మొదలైంది. విదేశాంగ విధానం, విద్యారంగంలో ఆయన అందించిన సహకారం.. దేశాన్ని సాంస్కృతికంగా, మేధోపరంగా సుసంపన్నం చేసిందని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్, శాస్త్రవేత్త స్వామినాథన్ కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. భారతదేశ ఐదో ప్రధానిగా పనిచేసిన దివంగత చౌదరి చరణ్ సింగ్ రైతుల సంక్షేమం కోసం చేసిన అచంచలమైన అంకితభావానికి మరణానంతరం భారతరత్నతో సత్కరించుకున్నామన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత హోం మంత్రిగా పని చేసిన చరణ్ సింగ్ రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా చేసిన ప్రతిఘటన, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత దేశానికి స్ఫూర్తినిచ్చేవిగా నిలిచాయి. దేశానికి ఆయన చేసిన సాటిలేని సేవలను గౌరవించడం ప్రభుత్వానికి దక్కిన అదృష్టం అని ప్రధాని మోదీ కొనియాడారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారత రత్నతో సత్కరించడం ఆనందంగా ఉంది. ప్రముఖ పండితుడు, రాజకీయవేత్త అయిన నరసింహారావు వివిధ హోదాలలో విస్తృత సేవలు అందించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యునిగా ఎన్నో ఏళ్లుగా ఆయన విశేష కృషి చేశారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో, దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేయడంలో దూరదృష్టి గల నాయకత్వం కీలక పాత్ర పోషించింది. నరసింహారావు ప్రధానిగా పనిచేసిన కాలం ఆర్థికాభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇస్తున్నట్లు ప్రకటించారు. దేశానికి చేసిన విశేష కృషికి గానూ భారతరత్న ఇవ్వడం సంతోషకరమైన విషయమని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సంక్షేమానికి వ్యవసాయం, రైతులు మూలస్తంభాలు. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు పెనుమార్పులు తీసుకువచ్చాయి. భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా చాలా ప్రయత్నాలు చేశారు. ఒక ఆవిష్కర్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారు. ఆయన ముందుచూపు వ్యవసాయ రూపరేఖలు మార్చడమే కాకుండా ఆహార భద్రతకు హామీ ఇచ్చిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## నిరాడంబర జీవితం పివి సొంతం

ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా పేరు పొందిన ఖ నరసింహరావుకు అత్యున్నత పురస్కారం భారత రత్నను వరించింది. 1990 దశాబ్దంలో భారత దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గ్టటెక్కించిన గొప్ప ఘనుడు మన తెలుగు వాడే కావడం విశేషం. నిరాడంబరమైన సాధారణ జీవన శైలి ఈయన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి వంటి గొప్ప పదవుల్లో నిలిపింది. పాములపర్తి వెంకట నరసింహా రావు 1921 జూన్ 28న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో రుక్నాభాయి, సీతారామరావులకు జన్మించారు. 1938లో హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ లో చేరి స్వతంత్రోద్యమంలో.. నిజాం రాజుకు వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో వందేమాతరం ఉద్యమంలో పాల్గొనడంతో బహిష్కరణకు గురయ్యారు. ఆ సమయంలో ఆయన నాగ్ పూర్ యూనివర్సిటీ నుంచి లా చదివి ఉత్తీర్ణులైయారు. 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరు. 1968లో సహస్రఫణ్ అనే ఓ అనువాదాన్ని కూడా రాశారు. పీవీ రాజకీయ జీవితాన్ని జర్నలిస్ట్ గా ప్రారంభి.. తర్వాత ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రిగా ఎదిగారు. పలు శాఖలకు మంత్రిగా చేశారు. కాకతీయ అనే పత్రికను నడిపి.. జయ అనే పేరుతో వివిధ రచనలు చేశారు. బుర్గుల రామకృష్ణ రావు సహకారంతో రాజకీయాల్లోకి వచ్చి, మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్ లతో కలిసి పని చేశారు. మొదటి సారి మంథని నియోజకర్గం నుంచి 1957 నుంచి వరసగా నాలుగు సార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యారు. 1971 సెప్టెంబరు 30న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. పీవీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే భూ గరిష్ట పరిమితి చట్టాన్ని తీసుకురావడం, ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు చేయడం ఆయనకు చాలా పేరు తెచ్చి పెట్టాయి. , పఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముల్కీ నిబంధన కోర్టు తీర్పుతో తెలంగాణ ఉద్యమం తీవ్రమైంది. జై ఆంధ్ర ఉద్యమం కూడా పీవీ కాలంలోనే జరిగింది. ఆంధ్ర, తెలంగాణ రాజకీయ సంక్షోభం కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశ పెట్టారు. 1973 జనవరి 18న ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతి పాలన విధించారు. హన్మకొండ నుంచి లోక్‌సభలో అడుగుపెట్టారు. 1980 నుంచి 1989 మధ్య కాలంలో కేంద్రంలో హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖలను వివిధ సమయాల్లో నిర్వహించారు. 1991 పార్లమెంట్ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన.. రాజకీయ సన్యాసం తీసుకున్నారు. రాజీవ్‌గాంధీ హత్యగావించ బడ్డ తర్వాత పీవిని ప్రధాని అధిష్ఠానం నిర్ణయించింది. పార్లమెంట్ లో లేని పీవీని అప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. రూపాయి విలువ పడిపోతుంది, దేశంలో పెట్టుబడులు లేవు. కరువు కాలం మిగిల్చిన కష్టకాలంలో దేశం ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తిన్నది. అందరూ చేతులెత్తేశారు. అలాంటి టైంలో ప్రధాని బాధ్యతలు స్వీకరించిన పీపీ ఒకడుగు ముందేసి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ అనే అంశాలను భారత ఆర్థిక వ్యవస్థకు పరిచయం చేశారు. అనేక విదేశీ పెట్టబడులకు స్వాగతం పలికారు. పీవీ నరసింహా రావుని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా చెప్పుకుంటారు. మంచి ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ ని ఆర్థిక శాఖ మంత్రిని చేసి ఆర్థిక వ్యవస్థను గ్టటెక్కించారు.

## ప్రధాని పదవి దక్కించుకున్నున్న దక్షిణాత్యుడు

ప్రధాని పదవిని అలంకరించిన తొలి దక్షిణ భారతీయులు, ఒకేఒక తెలుగువారు పీవీ నరసింహా రావు. 1991 నుండి 1995 వరకు ఆన ప్రధానిగా ఉన్నారు. బహుభాషావేత్త, రచయిత. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు బీజంవేసిన అపర చాణక్యులు. కుంటుతున్న భారత ఆర్థిక వ్యవస్థను సరళీకరణ విధానాల ద్వారా పట్టాలెక్కించిన వారు. నాడు తగిన సంఖ్యాబలం లేకపోయినప్పటికీ మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడిపంచారు. మన్మోహన్ సింగ్ సహకారంతో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల దేశం ముందుకు సాగేందుకు ఉపయోగపడ్డాయి. ప్రధాని పదవి చేపట్టినప్పుడు రోజువారీ ఖర్చులకు డబ్బుల్లేని స్థితిలో దేశం పీవీ నర్సింహా రావు భారత తొమ్మిదవ ప్రధాని. హిందీయేతర బెల్ట్ నుండి రెండో ప్రధాని. దక్షిణాది నుండి తొలి ప్రధాని. రాజీవ్ గాంధీ హత్య అనంతరం

కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేకుండా పోవడంతో పీవీ నర్సింహా రావు ఆమోద యోగ్యుడిగా కనిపించారు. అప్పటికి ఆయన దాదాపు రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, నంద్యాల నుండి గంగుల ప్రతాప్ రెడ్డితో రాజీనామా చేయించి, లోకసభకు పంపించారు. తెలుగువాడు కావడంతో ఎన్టీఆర్ నాడు టీడీపీ తరపున పోటీ పెట్టలేదు. నెహ్రూ`గాంధీయేతర కుటుంబం నుండి క్లిష్ట సమయంలో పూర్తికాలం పూర్తి చేసుకున్న మొదటి ప్రధాని పీవీ. 1990 చివరి నాటికి భారత ఆర్థికపరిస్థితులు దారుణంగా ఉన్నాయి.ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటింది. చమురు ఖరీదుగా మారింది. దిగుమతికి తగినంత విదేశీ మారక ద్రవ్యం లేదు. చేతిలోని విదేశీ మారకద్రవ్యపు నిల్వలు మూడు వారాలకే సరిపోతాయి. 1991 జనవరి నాటికి ప్రభుత్వం దివాళా తీసే పరిస్థితి. రుపాయి విలువ పడిపోయింది. అప్పులు పుట్టలేదు. పీవీకి ముందు బంగారాన్ని తనఖా పెట్టి కొంత సొమ్ము తెచ్చి, అప్పులు తీర్చాల్సిన దుస్థితి. 67 టన్నుల బంగారాన్ని విమానాంలో ఇంగ్లాండ్‌కు పంపి ఐఎంఎఫ్ వద్ద కుదువపెట్టి 2.2 బిలియన్ డాలర్ల రుణం తెచ్చారు. ద్రవ్యలోటు 12.7 చారిత్రక గరిష్టానికి చేరుకుంది. ప్రభుత్వ రుణం జీడీపీలో 53 శాతానికి చేరుకుంది. అప్పటి నుంచి సంస్కరణలు అమలు చేశారు. దేశాన్ని ఆర్థిక కష్టాల నుండి గ్టటెక్కించేందుకు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవడానికి అధికారులకు అవకాశం కల్పించారు. చెల్లింపుల సంక్షోభం నుండి గ్టటెక్కించేందుకు రూపాయి విలువ తగ్గించారు. దీనిని రెండు విడతలుగా తగ్గించారు. 1991 జూలై 1 9 పైసలు, ఆ తర్వాత రెండు రోజులకు మరో 11 పైసలు తగ్గించారు. ఆయన సంస్కరణల వల్ల దీంతో ద్రవ్యోల్బణం తగ్గి, ఎగుమతులు పెరగడానికి అవకాశం ఏర్పడిరది. ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల ఉపసంహరణను ప్రతిపాదించారు. పన్ను సంస్కరణలు తెచ్చారు. ఇవి ఆదాయం పెరిగి, ఖర్చులు తగ్గేందుకు దోహదపడ్డాయి. మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ఆర్థికమంత్రిగా నియమించారు. వడ్డీ రేట్లకు సంబంధించి బ్యాంకులకు స్వేచ్ఛ ఇచ్చారు. ప్రయివేటు బ్యాంకుల ఏర్పాటుకు వీలు కల్పించి పోటీతత్వాన్ని నింపారు. సెబికి 1992లో చట్టబద్ధత కల్పించారు. 1991లో నూతన పారిశ్రామిక విధానం తెచ్చారు. ఎనిమిది రంగాలు మినహా మిగతా అన్ని రంగాల్లో ప్రయివేటు అడుగు పెట్టేందుకు అవకాశం కల్పించారు. విదేశీ పెట్టుబడులకు అనుమతి, కొన్నింట 100 శాతం వరకు అనుమతించారు. పీవీ సంస్కరణలతో కరెంట్ ఖాతా లోటు తగ్గుముఖం పట్టింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. ప్రయివేటు పెట్టుబడులు, విదేశీ పెట్టుబడులు పెరిగింది. పీవీ నరసింహా రావు సంస్కరణలు, ఆ తర్వాత నరేంద్ర మోదీ వరకు వచ్చిన ప్రభుత్వాల దూరదృష్టి కారణంగా 1991లో ఈ మూడు దశాబ్దాల్లో విదేశీ మారకపు నిల్వలు 500 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. లైసెన్స్ రాజ్‌కు చెల్లుచీటీ పాడారు. పీవీ అమలు చేసిన సంస్కరణలే నేడు.. దేశానికి వెన్నుముకగా నిలిచాయి. అందుకే ఆయనకు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్ అన్ని వర్గాల నుంచి వచ్చింది. చివరికి కేంద్రం ఆ డిమాండ్ ను నెరవేర్చింది.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

**ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతూ..మహిళల పట్ల అవమానం**

**బిఆర్ఎస్ తీరుపై అసెంబ్లీలో మండిపడ్డ మంత్రులు**

**బెంజ్ కార్లలో తిరుగుతూ..ఆటోలో వచ్చి డ్రామాలు**

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ తీరుపై పొన్నం, సీతక్కల ఆగ్రహం**

హైదరాబాద్ : బిఆర్ఎస్ నాయకులను అసెంబ్లీలో మంత్రులు ఏకి పారేశారు. ఆర్టీసీపై వారు చేసిన నిర్వాకాన్ని ఎండగట్టారు. తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ ఇవ్వటం వల్ల.. ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రస్తావించారు.. ఈ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు తీవ్రంగా స్పందించారు. ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలో చేస్తున్న వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని.. తాము ఏం చెబితే అది వినాలనే భ్రమలో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగంపై దన్యవాద తీర్మానంలో భాగంగా బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్స్‌ని ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకి 15000 ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారని.. మరి మీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని పొన్నం ప్రశ్నించారు. సభని తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారని.. అసలు అటో డ్రైవర్లను ఆత్మహత్య చేసుకునేలా మీరే ప్రేరేపిస్తున్నారని పొన్నం దుయ్యబట్టారు. బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదని.. ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోల ద్వారా వస్తున్నారన్నారు. అక్క చెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మీకు ఎందుకు ఈర్ష్య అని ప్రశ్నించారు. 'వాళ్ళకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించవద్దా? మీరు వ్యతిరేకిస్తున్నారా? గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేశారా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఆటో డ్రైవర్లను పట్టించు కోవడం లేదన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లలో ఆర్టీసీ కార్మికులను, సిబ్బందిని ఆగం చేశారని ధ్వజమెత్తారు.. ఆటో డ్రైవర్లను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికులు తెలంగాణ బిడ్డలని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ అన్యాయం చేయదన్నారు. ధైర్యం ఉంటే మహిళలకు ఫ్రీ జర్నీ వద్దా..లేదా అన్నది బీఆర్ఎస్ నేతలు చెప్పాలని మంత్రి పొన్నం సవాల్ విసిరారు. 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని.. బీఆర్ఎస్ నేతలు సభను తప్పుదోవపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బెంజ్ కార్ల తిరిగినోళ్లు..ఇవాళ ఆటోలో వస్తూ అవమానిస్తున్నారని విమర్శించారు.

# ఏపీకి షర్మిల అన్యాయం చేస్తోంది

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ''షర్మిలకు సలహా ఇస్తున్నాను... తెలంగాణాలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా.. రేవంత్ రెడ్డి సర్కార్ నుంచి మనకి రావాల్సిన రూ. 6 వేల కోట్లు తీసుకురండి'' అని సూచించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ హయాంలో ఏపీకి రావాల్సిన రూ. లక్ష 80 కోట్ల ఆస్తులు రాబట్టాలని షర్మిలకు మంత్రి రోజా సూచించారు. ఇప్పుడు రాష్ట్రంలో టూర్‌లు పెట్టి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో పోరాటం చేస్తా అని చెప్పిన షర్మిల.. తన పార్టీని కాంగ్రెస్‌లో ఎందుకు విలీనం చేశారో చెప్పాలన్నారు. ఏపీలో ఏ లబ్ది పొందడానికి కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నారో ఆమె తెలపాలని డిమాండ్ చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే కాంగ్రెస్ మీద ఉమ్మేసే వాళ్ళని చెప్పి.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్‌లో మళ్ళీ జాయిన్ అయ్యారో షర్మిల చెప్పాలని మంత్రి రోజా డిమాండ్ చేశారు.

# అనూహ్యంగా పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

**మొదటిపేజీ తరువాయి**

దూరం పెట్టనున్నాయి. నూతన ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టాలని సిపియం నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఇండియా కూటమిలో భాగంగా కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలసి పోవడం ఖాయం కానుంది. రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం కూడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడటంలో మోడీకి ఏమీ తీసిపోవటం లేదు. అదానీ, అంబానీల స్థావరంగా ఎపి మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమై పోయింది. అలాగే మన రాష్ట్రానికి చెందిన పలు కార్పొరేట్ శక్తులు జాతీయ స్థాయికి ఎదిగాయి. వారికీ కార్మికోద్యమాల పొడగిట్టడం లేదు. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడం ద్వారా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే ప్రయత్నాల్లో అధికార వైసిపి ఉందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తూనే ఉన్నారు. పైకి ఏమి చెప్పినా అసలు రహస్యం అదే. ఉద్యోగులలో అసంతృప్తి లేదని, కమ్యూనిస్టులు ఇంకా ఎక్కడ ఉన్నారని చెప్తున్న వారే పనికట్టుకొని కమ్యూనిస్టులపై పథకం ప్రకారం దాడి చేస్తున్నారంటేనే వాస్తవమేమిటో అర్థమవుతుంది. ఆర్థిక సంస్కరణలు ఊపుగా వున్న కాలంలో కమ్యూనిస్టులు బలహీనపడ్డారు. కాని ఇప్పుడు ఒకదాని వెంట ఒకటిగా ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ వర్గాన్ని చుట్టుముట్టాయి. అనేక దేశాల్లో ప్రజా ఉద్యమాలు పెరుగుతున్నాయి. పాలకులు మారిపోతున్నారు. కార్పొరేట్ శక్తులు ఈ ప్రమాదాన్ని గుర్తించి రాజకీయాలపై తమ పట్టును పెంచాయి. ఈ క్రమంలోనే మరోసారి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి తెరలేపారు. మారుతున్న పరిస్థితులను గుర్తించడానికి ఈ పార్టీలు నిరాకరిస్తున్నాయి. మొండిగా అధికారాన్ని కాపాడుకోవటానికి పెత్తందారీ, నిరంకుశ పోకడలు అనుసరిస్తున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం ప్రజలపై బలమైన ముద్ర వేసింది. తమ రాజకీయ ప్రాబల్యం కోసం మతోన్మాద ఎజెండాను రుద్దాలని శతవిధాల ప్రయత్నిస్తున్నారు. బిజెపి కేంద్ర నాయకులు సైతం దిగి దీనికి ఊతం ఇస్తున్నారు. గుడిని, గోపురాలను, రథాలను, కట్టడాలను వివాదం చేసి మత విద్వేషాలను పెంచాలని చూసారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగు దేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతున్నాయి. బిజెపి విచ్ఛిన్న రాజకీయాలకు సవాలుగా నిలబడిరది కమ్యూనిస్టులే. అందుకనే మతోన్మాద శక్తులకు కమ్యూనిస్టులంటే కడుపు మంట. అటు కార్పొరేట్ ప్రయోజనాలు, ఇటు మతోన్మాద బిజెపి ఒత్తిళ్ళు కమ్యూనిస్టులపై దాడికి ఉసిగొల్పుతున్నాయి. బిజెపి ద్రోహంపై ఒక్కసారి కూడా నోరు విప్పని జగన్ మోహన్ రెడ్డి పనిగట్టుకొని కమ్యూనిస్టులపై దాడికి దిగారు. నేరుగా కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు కాబట్టి అప్రతిష్టపాలైన తెలుగుదేశంతో ముడిపెట్టి కమ్యూనిస్టుల ప్రతిష్టను మసకబార్చాలనే ప్రయత్నం వైయస్ఆర్‌సిపి చేస్తున్నది.రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి, తెలుగుదేశం పార్టీలు ఒకరి పొడ అంటే మరొకరికి గిట్టనట్లుగా కనిపిస్తుంటుంది. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానికి ధారాదత్తం చేస్తున్నది. సహకార చెక్కర, పాల సంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి రావటం లేదు. ప్రత్యేక హోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. ఎవ్వరు అధికారంలో ఉన్నా ఈ విధానాలపై పోరాటంలో కమ్యూనిస్టులు ముందున్నారు. వివిధ వర్గాలు, తరగతులు చేస్తున్న పోరాటాలకు అండగా ఉంటున్నారు. అదే కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు పోరాటాలు చేస్తుంటే వైయస్ఆర్‌సిపికి కంటగింపుగా వుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అనూహ్యంగా దూసుకుని రావడంతో కమ్యూనిస్టులు కూడా రేపటి ఎన్నికల్లో కలిసి పోరాడటం ఖాయం కానుంది.


## లక్నేపల్లిలో జన్మించిన పాములపర్తి

మాజీ ప్రధాని, దివంగత పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'ను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఆయన పూర్తి పేరు పాములపర్తి వెంకట నరసింహారావు. తెలంగాణలోని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921, జూన్ 28న రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు పీవీ జన్మించారు. ఆ తర్వాత పూర్వపు కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు అతన్ని దత్తత తీసుకోవడంతో పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. చదువుల అనంతరం ఆయన రాజకీయాలపై అడుగులు వేశారు. 1951లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో సభ్యుడిగా స్థానం పొందారు. తన రాజకీయ జీవితాన్ని జర్నలిస్టుగా ప్రారంభించి, కాకతీయ పత్రికలో 'జయ' అనే మారు పేరుతో 1950 ప్రాంతంలో ఆర్టికల్స్ రాశారు. 1957లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా మంథని నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1962, 1967, 1972లో వరుసగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన అనంతరం ఆయనకు మంత్రి పదవి దక్కింది. తొమ్మిదేళ్ల పాటు ఆయన న్యాయ, సమాచార, వైద్య, దేవాదాయ శాఖల మంత్రిగా పని చేశారు.

# పివి సంస్కరణలే నేటికీ దిక్సూచి

## దేశగతిని మార్చిన అపర మేధావి


## భారతరత్న ఇచ్చి గౌరవించిన బిజెపి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**

భారతదేశ ఆర్థిక స్థితిగతులను అనూహ్యంగా మార్చి పారిశ్రామిక ప్రగతికి గేట్లు తెరిచిన ఆర్థిక సంస్కర్త దివంగత పివి నరసింహారావు. అందుకే దేశం ఇవాళ విదేశాలతో పోటీ పడేలా చేయడం తన దూరదృష్టితో నిర్ణయాలు తీసుకున్నారు. ఎప్పటినుంచో పివికి భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఆయనను పూర్తిగా విస్మరించినా.. బిజెపి ప్రభుత్వం పివిని స్మరించింది. ఆయన సేవలను గుర్తించింది. ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది. 2004 డిసెంబర్ 23న పివి మరణించారు. ఆయన మరణంతో దేశం గొప్ప మేధావిని కోల్పోయింది. ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకు న్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి చెప్పుకోక తప్పదు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగినవారు బహు అరుదుగా ఉంటారని పివి తనరాజకీయ జీవితంలో నిరూపించారు. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా బహు అరుదు. ఓ మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. నిజానికి ఎక్కడో వరంగల్ జిల్లా వంగరలో పుట్టి దేశానికి దిక్సూచిగా అయిన తీరు గమనిస్తే ఎక్కడా ఆయన రాజకీయాలు చేయలేదు. రాజకీయాలు ఆయన అసవరాన్ని గుర్తించాయి. ఇందిర అయినా...రాజీవ్ అయినా ఆయనలోని అపార ప్రతిభను గుర్తించి చేరదీసారే తప్ప మరోటి కాదు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత ఉన్న అరుదైన నేతల్లో పివి ముందుంటారు. ఆయన స్వార్థం కోసం ఏనాడూ రాజకీయాలు చేయలేదు. అలాగే ఆయనలోని స్వార్థం దేశానికి మంచి చేయాలన్న తపన తప్ప మరోటి కాదు. రాజకీయాల్లో రాణించడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూ..ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.... అవసరమైతే ప్రత్యర్థులను మట్టుపెట్టడం లాంటి నేటి రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వం కలిగిన మహాను భావుడు దివంగత పివి నరసింహారావు. ఆయన ప్రధాని గా ఉన్నకాలంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణలే ఇవాళ దేశానికి అన్నం పెడుతున్నాయి. మన యువత విదేశాలకు ఉద్యోగాల వేటకు వెళ్లగలుగు న్నారు. ఆయన రాజకీయాల్లో స్వశక్తితతో,ప్రతిభతో రాణించారే తప్ప అడుగులకు మడుగులు ఒత్తిరాలేదు. ఆ మహానభావుడు మన తెలుగు వాడైనందుకు మనమంతా గర్వపడాలి. అలాంటి రాజకీయవేత్త ఒకరు భారత ప్రధాని అయినందుకు మనమంతా ఎంతో అదృష్ట వంతులం. అలాంటి వ్యక్తిని నీచాతినీచంగా అవమానించిన ఘనత కాంగ్రెస్‌ది, దాని అధినేత్రి సోనియాది. పివి కాంగ్రెస్‌కు ఎంతో పేరు తెచ్చారు. ఆయన పాలనా సంస్కరణలతో దేశానికి అలాగే కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో లిఖించదగ్గ ఘట్టాలను అందించారు. సానుకూల, ప్రతికూల రాజకీయాలను ఆమూలాగ్రం ఔపోసన పట్టిన ఘటికుడు ఆయన. అందుకే వాటిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పాలన చేసి..తిరుగలేని నేతగా రుజువు చేసుకున్నారు. నిజానికి పివి హయాం తరవాత సంకీర్ణాలు మొదలయ్యాయి. పివి కూడా ఆనాడు సంకీర్ణ రాజకీయాలకు తెరతీసి ఉంటే దేవేగౌడ స్థానంలో మళ్లీ పివియే ప్రధాని అయ్యేవారు. తనకున్న స్థానాలతో తానే మరోమారు ప్రధానిగా అయ్యేందుకు సంకీర్ణ రాజకీయాలు నెరపి ఉంటే భారత చరిత్ర మరోలా ఉండేది. ఆయనకు ఆనాడు ఈ ఆలోచన రాక కాదు. కానీ కుళ్లు రాజకీయాలు మోయడం ఇష్టం లేకే ఆయన అలాంటి ప్రతిపాదనలు చేసి ఉండక పోవచ్చు.అయినా ఆయన పాలనా కాలం ఓ స్వర్ణయుగం. ముఖ్యమంత్రిగా,కేంద్రమంత్రిగా,ప్రధాన మంత్రిగా,ఆర్థిక సంస్కరణ లను అద్వితీయంగా అమలుపరిచిన పాలనాదక్షుడు పీవీ నరసింహరావు. అందుకే బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన చరిత్ర పుటల్లో నిలిచిపోతారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ,ఊహించని రీతిలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ సరళీకరణ విధానాన్ని రూపొందించి భారత్‌కు మార్గాన్ని చూపారు. ఇప్పుడా మార్గంలోనే మన ఆర్థిక వ్యవస్థ నడుస్తోంది. ఆయన చూపిన బాట నుంచి పక్కకు తప్పినప్పుడల్లా మళ్లీ సంక్షోభాలు ఎదుర్కొంటున్నాం. పీవీ జీవిత కాలంలో అనేక సందర్భాలలో, ఆయనను తక్కువగా అంచనా వేసిన కాంగ్రెస్ ఇక ఎప్పటికీ కోలుకోదు. ఆయనకు చేసిన అవమానం అంతాఇంతా కాదు. కానీ పదవుల కోసం వెంపర్లాడే వారు పివిని ఆవమానించినా పట్టించు కోకుండా మిన్నకుండి ఇవాళ ఆయన గురించి మాట్లాడుతున్నారు.ఆయనను భారతరత్నతో గౌరవించాలన్న డిమాండ్ ఉన్నా...సంకుచిత రాజకీయాల కారణంగా దూరం పెట్టారు.

# విద్యారంగంలో పివి సంస్కరణలు




**నవోదయ విద్యాలయాలకు అంకురార్పణ**
**నేటి సంక్షోభాన్ని మించి ఎదుర్కొన్న పివి**
**దేశానికి మహర్దశ పట్టించిన మహానుభావుడు**
**దక్షిణాది నుంచి ఎదిగిన తొలి తెలుగు ప్రధాని**
**భూసంస్కరణలతో ఇందిరను ఆకట్టుకున్న మేధావి**


రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న రోజుల్లో జాతీయ విద్యా విధానం రూపొందించిన మహా విద్యావేత్త మన పివి నరసింహారావు. ఒక విద్యావేత్తగా తత్త్వవేత్తగా, ఆర్థిక వేత్తగా, సామాజిక వేత్తగా, రాజకీయవేత్తగా, భాషావేత్తగా, అభ్యుదయ వేత్తగా ఇలా బహుముఖ ప్రజ్ఞాశీలిగా పీవీ ఘనమైన చరిత్ర కలిగిన మహాను భావుడు. అందుకే తనకు ఏ మంత్రిపదవి అప్పగించినా అందులో రాటుదేలడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. అందుకే నవోదయ విద్యావిధానం ఆయన బుర్రలోంచి బయటకు వచ్చింది. పివి నర్సింహారావు కేంద్రంలో మానవ వనరుల మంత్రిగా ఉన్నప్పుడు విద్యారంగానికి ఎనలేని సేవలు అందించారు. అనేక కార్యక్రమాలను అమలు చేశారు. పీవీ మేధో సంపత్తి గురించి ఆయనను అనుసరించిన వారందరికీ తెలుసు. ఎప్పుడూ సమాజం గురించి ఆలోచించే దార్శనికుడని ఆయనతో పనిచేసిన వారు ఎదుగుదురు. అందుకే ఆయన నవోదయాలను తమకూ కావాలని ఇప్పటికీ అనేక రాష్ట్రాలు కోరుతున్నాయి. ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖ మంత్రిగా పేదలకు రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను తొలిసారిగా పరిచయం చేసిన ఘనత ఆయనదే. అందులో నవోదయ విద్యాలయాల ఏర్పాటు కూడా ఒకటి. ఇప్పుడు నవోదయలో చదివిన విద్యార్థులు అన్నిరంగాల్లో రాటుదేలుతున్నారు. దీనిని జాతీయస్థాయిలో ప్రవేశ పెట్టిన ఘనత కూడా ఆయనదే. ఇందిరా గాంధీ, ప్రాచీన గ్రీకు తాత్వికుడు ప్లేటో చెప్పినట్లు తత్త్వవేత్తలే పాలనలో న్యాయాన్ని ధర్మాన్ని సమానంగా స్వీకరిస్తారని అంటారు. గీతాచార్యుడు కూడా అలగా అంటాడు. స్థితప్రజ్ఞత ఉంటే ఏదైనా సాధించగలరని. అర్థశాస్త్ర రచయిత కౌటిల్యుడి అభిప్రాయం ప్రకారం మంచి, చెడు రెండిరటినీ ఒకే కోణంలో చూసినప్పుడు మంచి నాయకుడు కాగలడు. ఆయన రూపకల్పన చేసిన ప్రైవేటీకరణ, ఆర్థిక సరళీకరణ విధానాలను తదనంతర ప్రభుత్వాలు కొనసాగించలేకపోయాయి. సమైక్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, యాభై సంవత్సరాల క్రితం భూసంస్కరణలను ప్రవేశపెట్టిన ఘనత పీవీ సొంతం. పీవీ తీసుకువచ్చిన భూసంస్కరణలు భూస్వామ్య వ్యవస్థను సమూలంగా నిర్మూలించడానికి బాటలు వేశాయి. భూమిలేని పేదలు చిన్న`చిన్న కమతాల యజమానులుగా మారడానికి సహాయపడ్డాయి. పేద వారికి సమాజంలో గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయి. దున్నేవారికే భూమి ఎందుకు ఇవ్వాలో పీవీ సవివరంగా తెలియచెప్పారు. రాజకీయాల నుండి దాదాపు తప్పుకుంటున్న దశలో అనుకోకుండానే పివి ప్రధాని అయ్యారు. నెహ్రూ`గాంధీల కుటుంబానికి చెందని, పూర్తి అయిదు సంవత్సరాల పాటు ప్రధానిగా పనిచేసిన మొదటి వ్యక్తి పీవీ. తీరికలేని రాజకీయ కార్యకలాపాలు ఉన్నప్పటికీ, అన్ని భాషలలోని ప్రముఖ రచయితలతో పీవీ క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగించారు. ఆయన 18 భాషలలో నిష్ణాతులు. స్థితప్రజ్ఞతకి, మూర్తీభవించిన వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం. పి.వి ఎంత ఎదిగినా, ఎంత పాండితీ విభవ సంపన్నులైనా వినమ్రత ఆయన సొత్తు.

### ఆర్థిక సంక్షోభంలో ధృడ నిర్ణయాలు

ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటికి దేశాన్ని కుదిపి వేస్తున్న ఆర్థిక సంక్షోభాన్ని చాకచక్యంగా పరిష్కరించి, దేశానికి బంగారు బాట వేసిన ధీశాలి పివి నరసింహారావు. దేశానికి అవసరమైన ఆర్థిక,రాజకీయ సంస్కరణ లతో ముందుకు సాగిన రాజనీతిజ్ఞుడు పీవీ. ఆయన పాలనా ఫలితాలు, ఫలాలు నేటికీమనమంతా అనుభవిస్తూనే ఉన్నాం. వాటి నుండి పాఠాలు నేర్చుకోవడంలో మాత్రం వెనకబడి ఉన్నాం. భారత రాజకీయాలకు కొత్త అర్థాలు చెప్పి..దేశం కోసం పనిచేయడమే కర్తవ్యంగా భావించిన సదా స్మరనీయుడు మన పివి. భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థ సుస్థిరతకు ఆయన అందించిన విలువైన నాయకత్వం సదా స్మరణీ యం. యావత్ ప్రపంచం కరోనా సంక్షోభం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరీక్షా కాలంలో సామాన్య మానవుడి మనుగడే ప్రశ్నార్థక మవుతున్నది. కరోనా సంక్షోభ సమయంలో, ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ పీవీ ఆర్థిక సంస్కరణలే గుర్తుకు వస్తాయి. ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌ను తీసుకుని వచ్చి ఆయన ద్వారా తన ఆలోచనలను అమలు చేయించి దేశానికి దిశను చూపారు. అదే మన్మోహన్ పదేళ్ల కాలం దేశాన్ని ఏలినా అంతటి ప్రతిభ కనబర్చలేక పోయారు. కేవలం పివిని విస్మరించడం వల్ల వచ్చిన విమర్శలను తట్టుకు నేందుకు మాత్రమే సోనియా మన్మోహన్‌ను తెరపైకి తెచ్చి తన కుటిల రాజకీయాలను నడిపారనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. రాజనీతిజ్ఞత, ఆర్థిక సంస్కరణాభిలాష అన్నవి ప్రతిభ ఉండి అమలు చేయగల ధైర్యం ఉన్న నేతకు మాత్రమే సొంతం. అందుకే పీవీని స్మరించుకోవటం మన కర్తవ్యమే కాకుండా బాధ్యత కూడా.

### దక్షిణాది నుంచి ఎదిగిన తొలి తెలుగు ప్రధాని

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలంగాణ నుంచి ఎంపికైన తొలి ముఖ్యమంత్రిగా తెలుగు జాతి అంతా సగర్వంగా చెప్పుకునేలా దక్షిణ భారత దేశం నుంచే ప్రధాని పదవిని అధిష్ఠించిన మొట్ట మొదటి వ్యక్తిగా పీవీ నరసింహారావు రాజకీయాల్లో ప్రత్యేక స్థానం పొందారు. ఒక్క రాజకీయ రంగమే కాదు, సాహిత్యంలోనూ ఆయన సృజన ఎంతో గొప్పది.. కవిగా, కథకునిగా, నవలా రచయితగా, నాటక కర్తగా, అనువాద రచయితగా, విమర్శకునిగా ఆయన విశ్వరూపం బహుముఖం. పద్దెనిమిది భాషలలో ఆయన పాండితీ ప్రకర్ష కలిగిన వారు. అర్థశాస్త్రంలో ఎంత పట్టుందో, ఆధ్యాత్మిక విషయాలలోనూ అంతే పట్టుంది. ఈ శతాబ్ది దేశ చరిత్రలో ఇంతటి విశిష్ట విలక్షణ, బహుముఖ ప్రతిభాశాలి పీవీ ఒక్కరే. మనజాతి గౌరవాన్ని,ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పిన తెలంగాణ విలక్షణ నేత దివంగత పివి నరసింహారవు. పీవీ జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. సామాన్యుడు మాన్యునిగా ఎదగడం అన్నది పివికి మాత్రమే దక్కిన అరుదైన అదృష్టంగా చూడాలి. పీవీ రాజకీయ ప్రస్థానం 1952 జనరల్ ఎలక్షన్లతో మొదలైంది. అలా 1962లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో తొలిసారి న్యాయశాఖ, జైళ్లు, సమాచారశాఖ మంత్రిగా చేరి తన సంస్కరణల పర్వానికి తెరదీశారు. తదుపరి దేవాదాయ శాఖ వైద్య ఆరోగ్య శాఖ, విద్యామంత్రిత్వ శాఖలను సమర్థంగా నిర్వహించారు. పీయూసీకి బదులు మళ్లీ ఇంటర్మీడియట్‌ను తెలుగు మీడియంతో ప్రవేశపెట్టడమే కాదు, తెలుగు అకాడమికి రూపకల్పన చేసారు. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రోద్యమ సెగవల్ల కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయగా, 1971లో పీవీ ముఖ్యమంత్రిగా నియుక్తులయ్యారు. 1972 అసెంబ్లీ ఎన్నికల్లో పీవీ భారీ మెజారిటీ సాధించి భూ సంస్కరణల చట్టాన్ని ప్రవేశపెట్టి విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. అయితే తెలంగాణలోని భూస్వాములకు పీవీ సంస్కరణలు నచ్చక, ఆయనకు వ్యతిరేకంగా కేంద్రంలో హై కమాండ్‌ను కలిసి, పీవీ వల్ల పార్టీకి నష్టం వాటిల్లుతుందని ప్రచారం చేశారు. అయితే భూ సంస్కరణలు ఆవశ్యకతను సోదాహరణంగా వివరించి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీని మెప్పించారు. 1970లో ఆంధప్రదేశ్ హైకోర్టు ముల్కీ నిబంధనలు చెల్లుతాయని ఇచ్చిన తీర్పును, 1972 ఫిబ్రవరి 4న హైకోర్టు ధర్మాసనం రద్దు చేయటంతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం మొదలైంది. అది రాను రాను పీవీ వ్యతిరేక ఉద్యమంగా మారటంతో 1973 జనవరి 17న పీవీ ప్రభుత్వం రాజీనామా చేసింది. దాంతో పీవీ శకం ముగిసిందని, పీవీ వ్యతిరేక వర్గం సంతోషించింది. భూ సంస్కరణల చట్టం తెచ్చి పీవీ ముఖ్యమంత్రిగా విఫలమయ్యాడని చాలామంది ప్రచారం చేశారు. ఆంధ్రోద్యమం వల్లనే పీవీ రాజీనామా చేయాల్సి వచ్చింది. అనంతరం రాష్ట్రపతి పాలనే విధించారుగానీ పీవీ బదులు వేరే ముఖ్యమంత్రిని నియమించలేదు. కాని వారి సంతోషం ఎంతో కాలం నిలువలేదు. పీవీ వంటి మేధావి సేవలు రాష్ట్రస్థాయి కన్న అఖిల భారత స్థాయిలోనే అవసరమని భావించి, ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనతో పీవీని రాజకీయంగా దూరం చేయడానికి కొందరు అవకాశంగా వాడుకోవాలనుకున్నారు. నట్వర్‌సింగ్, అర్జున్‌సింగ్, ఎన్డీ తివారీ ప్రభృతులు ఇందులో ఉన్నారు. పీవీతో రాజీనామా చేయించడానికి వారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మొత్తానికి ఐదేండ్ల కాలంలో పీవీ దేశానికి సుస్థిర ప్రభుత్వాన్ని, పాలనను ఇచ్చారు. అంతేకాదు అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్ఠను ఇనుమడిరపచేశారు.మహారాష్ట్రలో ఉండగా గోపాల కృష్ణ గోఖలె ప్రభృతుల ఉపన్యాసాలు, మహారాష్ట్రలో వీరసావర్కర్ ప్రబోధాలు అక్కడి సంస్కృతి పీవీ జీవిత లక్ష్యాన్ని స్వాతంత్యోద్యమం వైపు మరల్చాయి. ఆ సమయంలో మరాఠి కన్నడ భాషల్లో పట్టుసాధించిన పీవీ హరినారాయణ్ ఆప్టె రచనలు, సంత్ తుకారాం అభంగాలు చదివి అనువాదాలకు ఉపక్రమించారు. బీఎస్సీ యూనివర్సిటీ ఫస్ట్‌గా నిలిచిన పీవీ నాగపూర్ యూనివర్సిటీలో లా చదివి, న్యాయవిద్యలోనూ సర్వోన్నత శ్రేణి సాధించారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం పీవీ ప్రతిభను ప్రశంసించి, జుడిషియల్ సర్వీస్‌లో చేరాలని ఆహ్వానించగా తిరస్కరించి, హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభల నిర్మాతలలో ప్రముఖంగా పేర్కొనదగిన బూర్గుల రామకృష్ణారావు వ్యక్తిత్వం పీవీని ఆకర్షించింది. ఆయన వద్ద జూనియర్‌గా చేరి న్యాయవాద వృత్తిని కొంతకాలం కొనసాగించారు. స్వామి రామానంద తీర్థ పిలుపునందుకొని వకాలత్ వృత్తికి స్వస్తి చెప్పి హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్య సమరంలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## పోటాపోటీ పత్రాలతో ఎన్నికల వేడి !

ఎన్నికల ముందు ఎవరికి వారు తమ గళాన్ని వినిపిస్తున్నారు. అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ బ్లాక్ పేపర్ విడుదల చేయగా, కేంద్రం ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేసింది. ఇలా పరస్పర విమర్శలకు పెద్దపీట వేవారు. ఎన్నికల వేళ తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. అయితే ప్రజలు ఎవరేంటన్నది గుర్తిస్తారు.రాష్ట్రపతి ప్రసంగాని కి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. నెహ్రూ మొదలు రాహుల్ వరకు విమర్శలు గుప్పించారు. అలాగే కాంగ్రెస్ పాలనాతీరును ఎండగట్టారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రతిపక్షాన్ని దెబ్బతీయాలన్న తలంపుతో బిజెపి, గత పదేళ్ల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్న సంకల్పంతో ప్రతిపక్షం గురువారం పార్లమెంటు వేదికగా రణానికి దిగాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో తాము సమర్థంగా పనిచేస్తున్నామని, గత యూపి హయాంలో జరిగిన దివాళాను సరిచేశామని నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దశాబ్దం క్రితం నాటి యుపిఎ ప్రభుత్వంపై దాడి చేయడమే లక్ష్యంగా 59 పేజీల శ్వేతపత్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్' పేరుతో 54 పేజీల పత్రాన్నొకదానిని రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మొత్తంగా పరస్పర విమర్శలు లక్ష్యంగా ఇరు పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయని చెప్పాలి. పార్లమెంట్ వేదికగా ఇప్పుడు ఇదే ప్రధాన అంశంగా మారింది.దేశ ఆర్థిక స్థితిగతులపై లోక్‌సభ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతూ, యుపిఎ పాలన పై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మోడీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ దివ్యంగా వెలిగిపోయిందని వెల్లడించారు. స్థూల ఆర్థిక కొలబద్ద ప్రకారం చూసినా యుపిఎ కన్నా ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ తీరు చాలా మెరుగ్గా వుందని ఆమె ఆ పత్రంలో సెలవిచ్చారు. యుపిఏ అవినీతి, ధరలు, చెడ్డ అప్పులు, విధానపరమైన అనిశ్చితితో భారత వ్యాపార వాతావరణాన్ని దెబ్బ తీసిందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి ఆర్థిక వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉందని అన్నారు. పబ్లిక్ ఫైనాన్స్, ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం యుపిఏలో పెరిగిపోయిందని ఆమె ఆరోపించారు. ఎప్పటిలానే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీవరకు కాంగ్రెస్ నాయకుల పై మోడీ ప్రభుత్వం తన అక్కసునంతా ఈ శ్వేత పత్రులో వెళ్లగక్కింది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా బిజెపి ఇటీవల వరుస దాడులకు దిగుతోంది. దానికి కొనసాగింపుగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకొచ్చిన ఈ శ్వేత పత్రంలో గత ప్రభుత్వ అసమర్థను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. గత పదేళ్ళ కాలాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసిన్లటైతే, గత ప్రభుత్వం వదిలిపెట్టిన సవాళ్ళన్నింటినీ విజయవంతంగా అధిగమించగలిగామని సంతృప్తికరంగా చెప్పగలుగుతామంటూ ఆ పత్రంలో ప్రభుత్వం పేర్కొంది. అయితే అంతటితో అగలేదు. అమృతకాలం ఇప్పడే ప్రారంభమైందని, 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించా లన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇది కర్తవ్య కాలమని ఆమె తన పద గాంభీర్యాన్నంతటినీ ప్రదర్శించారు. అంతకుముందే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బ్లాక్ పేపర్‌ను గురువారం రాజ్యసభలో ప్రవేశపెడుతూ పదేళ్ల నరేంద్ర మోడీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. బిజెపి హయాంలో అధిక ధరలు, అంతులేని నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆ పత్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తన వైఫల్యాలను దాచిపెట్టి ఎంతసేపు ప్రతిపక్షాలను ఆడిపోసుకుంటారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవాలను తెలియజే సేందుకు ఈ బ్లాక్ పేపర్ ప్రవేశ పెట్టామని ఖర్గే అన్నారు.మోడీ పదేళ్ల పాలనలో జిడిపి వృద్ధి రేటు ఇదివరకెన్నడూ లేని విధంగా 5 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకుంది. దేశం చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కొం టోంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. నిపుణులు దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ఆర్థికమాంద్యం వెంటాడుతోందని పేర్కొన్నారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోవడం, నోట్ల రద్దు, లోపభూయిష్ట జిఎస్‌టి వంటి ఆర్థిక విపత్తులు మోడీ సర్కార్ పుణ్యమేనని బ్లాక్ పేపర్ విమర్శించింది. ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల మిలియన్ల మంది రైతులు, రోజువారీ కూలీకార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరించింది. ఇప్పుడు దేశంలో 'మొదానీ రాజ్' సాగుతోంది అని ఆ పత్రం ధ్వజమెత్తింది. ఆర్థిక నేరగాళ్లకు సురక్షితమైన స్వర్గధామాలను తొలగిస్తామని చెప్పిన మోడీ దానికి భిన్నంగా క్రోనీ క్యాపిటలిజాన్ని పెంచి పోషిస్తున్నారు. సామాజిక అన్యాయం కింద, గత దశాబ్దంలో 'మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలపై క్రూరమైన వివక్ష, అణచివేత' కొనసాగుతోంది. 'ద్వేషం, మత పరమైన సమీకరణలు , దేశ సామాజిక నిర్మాణ చట్రాన్ని నాశనం చేస్తున్నాయి. 'అగ్నిపథ్' పేరుతో సైన్యాన్ని ప్రభుత్వం అణగదొక్కిందని. ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులను వేధించే సాధనాలుగా మార్చేసింది. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, ఆర్‌బిఐ వంటి స్వతంత్రతపైనా దాడులకు దిగుతోందని బ్లాక్ పేపర్ విమర్శించింది. మొత్తంగా పోటాపోటీగా పత్రాలు విడుదల చేశారు. ఎవరికి వారు పరస్పర విమర్శలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తంగా పార్లమెంట్ వేదికగా ఎన్నికల ప్రచారం మొదలయ్యిందని చెప్పకనే చెప్పారు.

## మారుతున్న రాజకీయ సమీకరణాలు

- పట్నం దంపతుల రాకతో పెరగనున్న బలం
- వికారాబాద్ జిల్లాలో ఏకపక్షం కానున్న రాజకీయం



హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినా... మర్యాద పూర్వకమేనంటూ దాట వేశారు. మరోవైపు అధికార పార్టీలోకి 20మంది ఎమ్మెల్యేలు చేరుతా రంటూ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్లుగా పలువురు నేతలు చేరుతూనే ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన సీనియర్ బీఆర్‌ఎస్ నేత, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమయ్యింది. ముఖ్యమంత్రిని కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వారు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది... ఔజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరంటారు. వికారాబాద్ జిల్లా రాజకీయాలను ఒకపక్క రేవంత్‌రెడ్డి, మరోపక్క పట్నం మహేందర్‌రెడ్డి శాసించారు. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ అధిష్ఠానం అప్పటి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అప్పుడు ఆయన తన సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డిని రంగంలోకి దింపి....తన అనుభవాన్ని, అధికారాన్ని ఉపయోగించి రేవంత్‌రెడ్డిని సొంత నియోజకవర్గంలో తొలిసారి ఓటమిపాలు చేశారు. ఆ తర్వాత ఆయన మల్కాజ్‌గిరి ఎంపీగా గెలవడం, పీసీసీ అధ్యక్షుడితో పాటు ఒంటిచేత్తో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరనున్నారు. మాజీమంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితోపాటు ఆయన సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మన్ సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అంగీకారం తెలిపారు. మహేందర్‌రెడ్డితో పాటు తాను, అనుచరగణంతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సునీతారెడ్డి ముందుగానే తెలపగా.... సీఎంను కలవడంతో వారు చేరిక ఖాయమని తేలిపోయింది. వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. డిల్లీ వెళ్లి మల్లికార్జునఖర్గే సమావేశంలో చేరాలా లేక...కొండగల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభలో చేరాలా అన్నదానిపై త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందే వీరు కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావించినా... బీఆర్‌ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. మహేందర్‌రెడ్డికి అప్పటికప్పుడు మంత్రిపదవి ఇచ్చి కాస్త చల్లబరిచారు. శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర ఓటమితో ఇప్పుడు వారు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. మహేందర్‌రెడ్డి మద్దతుదారులు ఇప్పటికే చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు రవి గౌడ్, కరణం పురుషోత్తంరావ్ తదితరులు పట్నం వెంట వెళ్లనున్నారు. వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సునీతారెడ్డి చేవెళ్ల(అర၊ల్గ၊గ్గ÷÷జీ) ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతోనే వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలసి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్ మహేందర్‌రెడ్డి ఆశించగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ కేటాయించింది. దీంతోపాటు మరో నేత మెతుకు ఆనంద్‌తో నెలకొన్న విభేదాల కారణంగానే మహేందర్‌రెడ్డి దంపతులు బీఆర్‌ఎస్‌ను వీడుతున్నట్లు తెలిసింది. వీరితోపాటు పలువురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మహేందర్‌రెడ్డి సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డి మాత్రం బీఆర్‌ఎస్‌లోనే ఉండనున్నారు. వారు కనీసం తనకు మాట మాత్రం కూడా చెప్పలేదన్నారు. శాసనసభ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరదామమని వారు ప్రపోజల్ పెట్టినా....తానే వారించానన్నారు. ఇప్పుడు వారు ఇష్టపూర్వకంగానే కాంగ్రెస్‌లో చేరారని నరేందర్‌రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ఎవరి ఇష్టం వారిదన్న నరేందర్‌రెడ్డి......తాను మాత్రం బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానన్నారు. ఈయన గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.

## కొత్త ఢిల్లీ నగరం అధికారికంగా ప్రారంభించబడిన దినం



అది భారత దేశపు రాజధాని. వివిధ పాలకుల ఎలుబడులలో మహోన్నత వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలిచిన ఢిల్లీ నగరమది. భారతీయ ప్రాచీన సభ్యతా సంస్కృతులకు, సాంప్రదాయాలకు, వారసత్వాలకు, ఆచార వ్యవహారాలకు విభిన్న జాతులకు, మతాలకు, కులాలకు వేలాది సంవత్సరాల సాక్షీభూతంగా నిలిచి ఉంది. సహస్రాబ్దుల కాలగమనంలో ఎన్నో ఉత్థాన పతనాలను అనుభవించింది. 42.7 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగిన ప్రస్తుత క్రొత్త ఢిల్లీ, మెట్రోపాలిత ప్రాంతంలో, భారత ప్రభుత్వ కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉంది. యునైటెడ్ కింగ్ డంకు చెందిన వాస్తు నిపుణులు తయారు చేసిన నిర్మాణ నమూనా అధారంగా రూపొందించిన కొత్త ఢిల్లీ 1931 ఫిబ్రవరి 10న ప్రారంభించారు. కొత్త ఢిల్లీ పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకుంటే... ఢిల్లీ కేంద్రంగా ఎన్నో వేల సంవత్సరాల చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు వెలిశాయి, పతన మైనాయి. మహా భారతంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థం అని ఈ నగరాన్ని ప్రస్తావించారు. 19వ శతాబ్దారంభం వరకు "ఇందర్‌పాత్" అనే గ్రామం ఇక్కడ ఉండేది. బ్రిటిష్‌వారి క్రొత్త రాజధాని నిర్మాణంలో ఆ గ్రామం కనుమరుగు అయింది. క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటి రంగువేసిన కూజాలు త్రవ్వకాలలో వెలుగు చూశాయి. పురావస్తు పరిశోధనా సంస్థ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) వారి అంచనాల ప్రకారం వేల సంవత్సరాలలో నిర్మించిన చారిత్రిక కట్టడాలు 60,000 పైగా ఢిల్లీలో ఉన్నాయి. ఇటీవలి చరిత్ర లోనే "ఏడు సామ్రాజ్యాల రాజధాని"గా ఢిల్లీని వర్ణిస్తారు. గంగా – యమునా మైదానానికి... ఆరావళీ – వింధ్య పర్వత శ్రేణులకు మధ్య ప్రాంతంలో క్రొత్త ఢిల్లీ, యమునా నదికి పశ్చిమ భాగాన ఉన్నందున పురాతన కాలం నుండి ఢిల్లీ ప్రధాన వర్తక మార్గాలకు కూడలిగా ఉంది. ఆ సౌకర్యాల కారణంగానే అక్కడ విద్య, సంస్కృతి, రాజ్యాధికారాలు, వర్ధిల్లాయి. మౌర్యసామ్రాజ్యం కాలం నాటి (క్రీ.పూ. 300) ఆధారాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. అప్పటి నుండి ఢిల్లీ అవిచ్ఛిన్నంగా జనావాసంగా వర్ధిల్లింది. శ్రీనివాసపురి ప్రాంతంలో అశోకుని కాలంనాటి శాసనం 1966లో కనుగొన్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ రెండు అశోకుని కాలం నాటి శాసన స్తంభాలను ఢిల్లీకి తెచ్చాడు. కుతుబ్ మినార్ వద్ద ప్రసిద్ధి చెందిన ఉక్కు స్తంభం గుప్త వంశజుడు కుమార గుప్తుడు క్రీ.శ. 320–540 మధ్యకాలంలో తయారు చేయించ బడింది. దానిని 10వ శతాబ్దంలో ఢిల్లీకి తెచ్చారు. 1857 నుండి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత, ఢిల్లీ బ్రిటిష్‌వారి అధీనంలోకి వచ్చింది. అప్పుడు బ్రిటిషు వారు కలకత్తా నుండి రాజ్యం చేస్తున్నందు వలన ఢిల్లీ రాజధాని నగరం హోదాను కోల్పోయింది. మళ్ళీ 1911 లో కలకత్తా నుండి రాజధాని ఢిల్లీకి మార్చారు. ఎడ్విన్ లుట్యెన్స్ అనే భవన నిర్మాణ శిల్పి పాత నగరంలో కొంత భాగాన్ని పూర్తిగా కూలద్రోయించి క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేయించాడు. ఆంగ్లేయుల పాలనా కాలమందు డిసెంబరు 1911 వరకూ భారత రాజధాని కలకత్తా నగరం వుండేది. ఆ తరువాత రాజధాని ఢిల్లీకి మార్చ బడింది. కానీ ప్రాచీన కాలం నుండి ఢిల్లీ రాజకీయ కేంద్రముగా వుంటూ వస్తున్నది. ప్రత్యేకంగా మొఘల్ సామ్రాజ్య కాలం నుండి ముఖ్యంగా 1799 నుండి 1849 వరకూ ఢిల్లీ కేంద్రంగా వుంటూ వచ్చింది. 1900 ప్రారంభంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. కలకత్తా భారత్ కు ఈశాన్య దిశలోనూ, భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలకు చాలా దూరంగా వుండేది. ఈ కారణాన బ్రిటిష్ రాజ్ పరిపాలనా సౌలభ్యం కొరకు రాజధానిని ఢిల్లీకి మార్చడమే ఉత్తమమని భావించింది. చక్రవర్తి 5వ జార్జి, భారత రాజధాని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించాడు. షాజహాన్ చే నిర్మింపబడిన పాత ఢిల్లీకి దక్షిణాన క్రొత్త ఢిల్లీ ఉంది. క్రొత్త ఢిల్లీ ఏడు ప్రాచీన నగరాల ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలోనే "యంత్ర మందిరం" లేదా జంతర్ మంతర్, లోధీ గార్డెన్స్ మొదలగునవి ఉన్నాయి. కొత్త ఢిల్లీని బ్రిటిష్ వాస్తు శిల్పులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపొందించారు. కొత్త రాజధానిని 10 ఫిబ్రవరి 1931 న వైస్రాయ్ మరియు భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) బ్రిటిష్ రాజ్ కాలంలో, డిసెంబర్ 1911 వరకు భారత దేశానికి రాజధానిగా ఉంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి కలకత్తా జాతీయవాద ఉద్యమాలకు కేంద్రంగా మారింది. ఇది బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేత బెంగాల్ విభజనకు దారి తీసింది. ఇది కలకత్తాలో బ్రిటిష్ అధికారుల రాజకీయ హత్యలతో సహా భారీ రాజకీయ, మత పరమైన తిరుగు బాటును సృష్టించింది. ప్రజలలో వలస రాజ్యాల వ్యతిరేక భావాలు బ్రిటీష్ వస్తువులను పూర్తిగా బహిష్కరించ డానికి దారి తీశాయి. పరిస్థితులను గమనించి, వెంటనే రాజధానిని న్యూ ఢిల్లీకి మార్చింది. డిసెంబర్ 12, 1911 న, అప్పటి భారత చక్రవర్తి జార్జ్ %౦%, అయన భార్య క్వీన్ మేరీతో కలిసి బ్రిటిష్ రాజ్ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించారు. ఢిల్లీ కొత్త నగరాన్ని నిర్మించడానికి భూమిని, భూసేకరణ చట్టం 1894 కింద స్వాధీనం చేసుకున్నారు. 1912 లో మొదటిసారి ఢిల్లీ సందర్శించిన బ్రిటిష్ వాస్తు శిల్పులు ఎడ్విన్ లుటియెన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రణాళిక సిద్ధం చేశారు. కాంట్రాక్టు శోభా సింగ్‌కు ఇవ్వబడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రారంభమై 1931 నాటికి పూర్తయింది. 10 ఫిబ్రవరి 1931 నుండి వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ వేడుకలలో ప్రారంభించారు. భారత స్వాతంత్ర్యం తరువాత, 1947 లో, కొద్దిపాటి స్వయం ప్రతిపత్తి నిచ్చి, భారత ప్రభుత్వంచే నియమించ బడ్డ ప్రధాన కమీషనర్ కు పరిపాలనాధికారాలు ఇవ్వ బడ్డాయి. 1956 లో ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటింప బడినది. అలాగే ప్రధాన కమీషనర్ స్థానే లెఫ్టినెంట్ గవర్నర్ ను నియమించారు. భారత రాజ్యాంగ (69వ సవరణ – 1991) ప్రకారం, పూర్వపు జాతీయ రాజధాని ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ద్వంద ప్రభుత్వ ( దయార్కీ) వ్యవస్థను పరిచయం చేశారు. ఈ వ్యవస్థలో ఎన్నికైన ప్రభుత్వానికి విశాలాధికారాలు ఇవ్వబడ్డాయి. లా–,–ఆర్డర్ అధికారాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ చేతులలో వుంటాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**


## ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మర్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్– కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెప్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్–కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్–కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

## పరమ పవిత్రం... మాఘమాసం

హైందవ సాంప్రదాయంను అనుసరించి ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంది. మాఘ ఫాల్గుణాలు శిశిర రుతువులో ఉంటాయి. సంవ త్సరంలో పదవ మాసమూ, హేమంత రుతువులోని రెండో మాసమూ అయిన పుష్యం తెలుగు వారికి శూన్యమాసం. సంవత్సరం లోని నాలుగవ మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండవ మాసమూ అయిన ఆషాఢం కూడా తెలుగు వారికి శూన్య మాసమే. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరానివి. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి, మరు సంవత్సరం రెండవ పాదంలో వచ్చే ఆషాఢానికీ మధ్య ఆయిదు మాసాల తేడా ఉంటుంది. మాఘం, ఫాల్గుణం, చైత్రం, వైశాఖం, జ్యేష్టంలకు "మాఘాది పంచకం" అని పేరు. ఇవి శుభకార్యాలకు అనుకూల కాలం. వాన, చలి అంతగా ఉండక, వస్త్ర గృహ సమస్య ఇబ్బంది కలిగించక, ధాన్యలక్ష్మి ఆరు బయట విరివిగా మసలే కాలమిది. శాక పాకాలు సమృద్ధిగా, అనుకూలంగా ఉండే మాస పంచకానికి తొలిమాసం మాఘం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించేవారు. మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థం. ఈ మఘాధిపత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘ మాసమైంది. సంవత్సరంలో పదకొండవ మాసమైన మాఘంలో గృహ నిర్మాణాలు ఆరంభిస్తే సంపత్తి కలుగ గలదని మత్స్య పురాణం స్పష్ట పరుస్తున్నది. మాఘ మాసపు ఆది వారాలు మహిమాన్వితాలు. ఈ రోజులలో సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్య, భోగ భాగ్యాలు కలుగుతాయని పద్మ పురాణాధారం. కార్తీకంలో "దీపానికి" ఎంత ప్రాధాన్యత ఉందో, మాఘ మాసంలో "స్నానానికి" అంత ప్రాముఖ్యత ఉంది. మరమేశ్వరుడు లింగరూపంలో ఆవిర్భవించింది ఈ మాసంలోనే. శుక్ల పక్ష చవితి" దీనిని "తిల చతుర్థి"అంటారు. దీన్నే "కుంద చతుర్థి" అని కూడా అంటారు. "మాఘంలోనే వసంత పంచమి నాడు జ్ఞాన స్వరూపిణి సరస్వతీ దేవి జన్మించింది. ఆరోగ్యం ప్రసాదించమని కొలిచే కాల చక్రాత్మగా పిలువబడే ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుని జయంతి "రథ సప్తమి"గా పిలువబడే మాఘ శుక్ల సప్తమి. సూర్యుడు తనను పూజించిన సత్రాజిత్తుకి ఈ రోజునే "శమంతకమణి" హనుమంతునికి ప్రసాదించాడు. వ్యాకరణ శాస్త్రాన్ని యజమానికి యజుర్వేదాన్ని బోధించాడు. మకర లగ్నంలో సూర్య భగవానుడు ఉండే సమయాన స్నానం ఫలితం కోటి జన్మాల పుణ్య కార్యాలతో లభ్యం కానిదని చెపుతారు. శుక్లపక్షంలో రోహిణి నక్షత్రం ఉన్న అష్టమి (భీష్మాష్టమి తిథినాడు మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తిన ప్రకాశిస్తూ ఉండగా అభిజిత్ లగ్నంలో భీష్మ పితామహుడు ప్రాణ త్యాగం చేశాడు. మాఘ పూర్ణిమను 'మహా మాఘం' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. మహా మాఘి ఇది విశేష పర్వదినం. కృష్ణ పాడ్యమి సౌభాగ్య ప్రాప్తి వ్రతం చేస్తారు. కృష్ణ సప్తమి నాడు సర్వాప్తి సప్తమి వ్రతం, సూర్య వ్రతాలు ఆచరిస్తారు. అష్టమినాడు మంగళా వ్రతం చేస్తారు. కృష్ణ ఏకాదశిని విజయ ఏకాదశి అని, రామసేతు నిర్మాణం పూర్తి అయిన రోజుని చెబుతారు. ద్వాదశినాడు తిల ద్వాదశీ వ్రతం జరుపుతారు. త్రయోదశిని ద్వాపర యుగాదిగా పేర్కొంటారు. చతుర్దశి మహాశివ రాత్రి పర్వదినం వ్రతం జరుపుతారు. చివరిద్కెన కృష్ణ అమావాస్యనాడు పితృశ్రాద్ధం చెయ్యడం అధిక ఫలప్రదనని విశ్వాసం. మాఘమాసంలో ఉషఃకాల స్నానం పుణ్యప్రదం. సూర్యుడు ఉన్న మకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరుతాయి. ఆ సమయంలో సూర్య కిరణాల్లో ఉండే అతినీల లోహిత, పరారుణ కిరణాల మార్పులొస్తాయి. సూర్యుడు మకర రాశిగతుడు అయినప్పటి నుండి ప్రాతఃకాల స్నానాలు తప్పక



చేయాలి. మాఘ మాసంలో ఉ షఃకాల సమయాన నదులలో, చెరువులలో, మడుగులలో, కొలనులలో, తుదకు బావులలో స్నానం చేస్తే ప్రయాగ స్నాన ఫలితం దక్కుతుంది. "గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు". గంగ, గోదావరి, కావేరి లాంటి పవిత్ర నదులను తలుచుకుని, పుణ్య స్నానం ఆచరించాలి. సూర్యుడికి అర్ఘ్యం ప్రదానం చేయాలి. అశక్తత చేత నిర్ణీత సమయ మందు స్నానం చేయ జాలని వారు పొద్దు పొడిచిన జాములోగా చేయాలి. చలికి వెరవకయే, మంచు ఆవరించి ఉన్న నదీ జలాలలో, స్నానం శ్రేష్ఠమని పురాణాలు ఘోషిస్తున్నాయి. స్నానానంతరం శివాలయా లకు వెళ్ళి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే సకల దోష పరిహారం కాలదనే విశ్వాసం. మాఘమాస అరుణోదయ స్నానం, అరుణోదయ దీపారాధనం, తిల దానం, తిల భక్షణం ఉత్కృష్ట మైనవి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

నినాదం



## ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు

**దాడుల్లో హిజ్బుల్లా కమాండర్ హతం**

బాగ్దాద్ :
ముగ్గురు సైనికుల మరణం తర్వాత ఇరాన్ అనుకూల మిలీషియాపై అమెరికా రక్తపాత దాడులను కొనసాగిస్తోంది. తాజా దాడిలో, ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో డ్రోన్ దాడిలో కారులో ప్రయాణిస్తున్న ఇరాన్ అనుకూల ఖతైబ్ హిజ్బుల్లా టాప్ కమాండర్‌ను అమెరికా చంపేసింది. హిజ్బుల్లా కమాండర్‌పై ఈ దాడికి అమెరికా తన రహస్యహెల్‌ఫైర్ క్షిపణిని ఉపయోగించిందని సమాచారం. ఈ క్షిపణితో అమెరికా అల్‌ఖైదా నాయకుడు అమాన్ అల్ జవహిరిని హతమార్చింది. ఈ క్షిపణికి కత్తిలా కనిపించే బ్లేడ్‌ను అమర్చినట్లు సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రాలు చూపిస్తున్నాయి. ఇరాక్‌లోని మిలిటెంట్ల స్థావరాలపై బుధవారం జరిపిన డ్రోన్ దాడిలో ఇరాన్ మద్దతున్న ఓ కీలక కమాండర్ హతమైనట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. జోర్డాన్‌లో ఇటీవల ముగ్గురు అమెరికా సైనికుల మరణానికి ప్రతీకారంగానే తాము ఈ దాడి చేశామని వివరించింది.యూఎస్ దళాలపై దాడికి ప్రణాళిక, దాడికి కతైబ్ హిజ్బుల్లా కమాండర్ ప్రత్యక్ష బాధ్యత వహిస్తారని యూఎస్ మిలిటరీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దాడిలో పౌరులెవరూ చనిపోలేదని అమెరికా తెలిపింది. ఈ ఘటనలో సామాన్య పౌరులు మరణించిన ఆనవాళ్లు లేవని ఓ సైనికాధికారి వెల్లడిరచారు. కేవలం కారు మాత్రమే దగ్ధమైనట్లు చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బహుశా ఆర్9ఎక్స్ అనే హెల్‌ఫైర్ రకం క్షిపణిని ఉపయోగించి ఉంటారని ఓ అమెరికా మాజీ సైనికాధికారి తెలిపారు. పేలుడు తీవ్రత ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2020లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కీలక కమాండర్ ఖాసీమ్ సులేమానీని సైతం అమెరికా ఇదే తరహాలో హతమార్చింది.రహస్య క్షిపణి గురించి అమెరికా చెప్పలేదు..
ది డ్రైవ్ నివేదిక ప్రకారం.. అమెరికా %R9శ% క్షిపణిని ఉపయోగించింది. దానికి బ్లేడ్లు జోడిరచబడ్డాయి. సరిగ్గా అలాంటి దాడుల కోసమే ఈ క్షిపణిని రూపొందించారు. అందులో అమర్చిన బ్లేడ్ కారులో లేదా ఇతర వాహనంలో కూర్చున్న లక్ష్యాన్ని చంపేస్తుంది. ఇది పరిసరాలకు చాలా తక్కువ నష్టం కలిగిస్తుంది. బరాక్ ఒబామా హయాంలో ఈ క్షిపణి తయారు చేయబడిరది. ఈ క్షిపణి విషయంలో అమెరికా ఇంకా మౌనంగానే ఉంది. యూఎస్ మిలిటరీ అనేక ఇతర రకాల హెల్‌ఫైర్ క్షిపణుల ఉనికిని బహిరంగంగా అంగీకరించింది. ఈ క్షిపణులను డ్రోన్ల నుంచి మాత్రమే ప్రయోగిస్తారు. దీనిని అమెరికన్ స్పెషల్ ఆపరేషన్స్ ఫోర్స్ లేదా %జIA% నిర్వహిస్తుంది. ఈ క్షిపణి సాయంతో అమెరికా ఇప్పటి వరకు అల్ ఖైదాతో పాటు పలువురు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. నివేదిక ప్రకారం, 2022 సంవత్సరంలో, సీఐఏ ఈ క్షిపణి ద్వారా అల్ ఖైదా టాప్ కమాండర్ అమాన్ అల్ జవహిరిని చంపింది.

## మహారాష్ట్ర కాంగ్రెస్‌కు వరుస షాకులు

**కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మాజీ మంత్రి రాజీనామా**

మహారాష్ట్ర : మహారాష్ట్ర కాంగ్రెస్‌కు వరుస షాకులు తగులుతున్నాయి. కేంద్రంలో వరుసగా పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉండడంతో పాటు సాధారణ ఎన్నికల్లో మళ్లీ గెలిచే అవకాశం లేకపోవడం, రాష్ట్రంలో బీజేపీ కూటమికి ఎదురులేకపోవడంతో పార్టీ సీనియర్ నాయకులు ఒక్కొక్కరిగా తమదారి తాము చూసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం మాజీ మంత్రి మిలింద్ దేవరా కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పగా.. మరో సీనియర్ నాయకుడు బాబా సిద్దిక్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 48 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా ఉన్న ఆయన.. ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. ''నేను యుక్తవయసులో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరాను ఇది 48 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం. ఈ రోజు నేను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తక్షణమే రాజీనామా చేస్తాను. ఈ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.'' అని ట్విట్టర్‌లో ప్రకటించారు.మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని పార్టీలో సిద్దిక్ చేరతారని భావిస్తున్నట్లు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నాయకులు చెప్పిన కొద్ది రోజులకే గురువారం నాటి పరిణామం జరిగింది. ఫిబ్రవరి 1న ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్‌తో సిద్దిక్, ఆయన కుమారుడు ఎమ్మెల్యే జీషన్ భేటీ అయిన తర్వాత ఎన్‌సీపీ నేతలు ఈ ఊహాగానాలు చేశారు. బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సిద్దిక్ మాజీ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన మహారాష్ట్ర హౌసింగ్ అండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ముంబై విభాగానికి ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు. మొదట బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (%దీవీజ%) కు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యాడు.సిద్దిక్ 1999, 2004 మరియు 2009లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ముంబై బీజేపీ అధ్యక్షుడు ఆశిష్ షెలార్ చేతిలో ఓడిపోయారు.

## ప్రత్యేకహోదా హామీని విస్మరించిన ప్రధాని

**మోడీ తీరుపై కెవిపి ఘాటు విమర్శలు**

విజయవాడ : మోదీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ.. ఏపీకు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నారని.. ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. మోదీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోదీని ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాలల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని.. కానీ ఈడీ, ఇన్ కం టాక్స్, మోదీ దృష్టిలో ఏపీ క్లీన్‌గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోదీ అంగీకరించరని దెప్పిపొడిచారు. మోదీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా..? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు.

# కేంద్రంపై యుద్ధానికి ఏకమైన దక్షిణ భారతం

- సర్కారు వైఖరిపై నిరసనల వెల్లువ
- ఢిల్లీలో ఆందోళన చేపట్టిన కేరళ ప్రభుత్వం
- మద్దతు తెలిపిన ఢిల్లీ ముఖ్యమంత్రి, పంజాబ్ సీఎం
- మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (నినాదం న్యూస్):**

నిధుల కేటాయింపులో వివక్ష, నిర్లక్ష్యంపై బీజేపీ నేతృత్వంలోని కేంద్రానికి వ్యతిరేకంగా కేరళ, తమిళనాడు తమ పొరుగు రాష్ట్రమైన కర్ణాటకతో కలిసి నిరసన వ్యక్తం చేశాయి. ఈ వ్యవహారానికి వ్యతిరేకంగా కేరళకు చెందిన లెఫ్ట్ ఫ్రంట్, తమిళనాడు డీఎంకే గురువారం ఢిల్లీలో నిరసనలు చేపట్టనున్నాయి. కేరళ లెఫ్ట్ ఫ్రంట్ ఆందోళనకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ నాయకత్వం వహించనున్నారు. డీఎంకె అధినేత ఎంకె స్టాలిన్ మద్దతు ఇవ్వనున్నారు. దేశ రాజధానిలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే నిరసనలో లెఫ్ట్ ఫ్రంట్ మంత్రులు, పార్లమెంటేరియన్లు, శాసనసభ్యులు కూడా పాల్గొంటారు.పన్నుల పంపిణీలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ బుధవారం కర్ణాటక కాంగ్రెస్ కురువృద్ధుడు, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన డిప్యూటీ డీకే శివకుమార్, ఇతర రాష్ట్ర మంత్రులతో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్రానికి కేటాయించిన నిధులను విడుదల చేశారని ఆరోపిస్తూ కేంద్ర ప్రభుత్వంపై కేరళ ప్రభుత్వం చట్టపరమైన చర్యలకు పూర్తి మద్దతును అందజేస్తామని ఎంకే స్టాలిన్ మంగళవారం (ఫిబ్రవరి 6) పినరయి విజయన్‌కు లేఖ రాశారు. డీఎంకే ఆందోళనలో పాల్గొంటుందని, ఆ పార్టీ నేతలు నల్ల బట్టలు ధరించి ఉంటారని లేఖలో పేర్కొన్నారు. కోఆపరేటివ్ ఫెడరలిజాన్ని స్థాపించి, రాష్ట్ర స్వయంప్రతిపత్తిని తిరిగి పొందే వరకు మా గొంతు విశ్రమించదని తమిళనాడు ముఖ్యమంత్రి అన్నారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని గాంధీ విగ్రహం దగ్గర సీనియర్ నేత టీఆర్ బాలు నేతృత్వంలో డీఎంకే 'నల్ల చొక్కా' ప్రదర్శన జరగనుంది. కేంద్ర ప్రభుత్వం ''2024-25 మధ్యంతర బడ్జెట్‌లో తమిళనాడుకు అవసరమైన నిధులు కేటాయించకపోవడానికి'' వ్యతిరేకంగా నిరసన జరగనుంది. డిసెంబరు 2023లో అపూర్వమైన వర్షాల కారణంగా వరదలు సంభవించిన తరువాత, దాదాపు రూ. 37,000 కోట్ల మేరకు సహాయం కోరుతూ తమిళనాడు ప్రాతినిధ్యంపై ఎటువంటి ప్రకటన చేయలేదని ఎంకే స్టాలిన్ పార్టీ పేర్కొంది. ''అలాగే, తమిళనాడుకు నిధుల కేటాయింపుపై మధ్యంతర బడ్జెట్‌లో ఎటువంటి ప్రకటన లేదు. మదురైలో ఎయిమ్స్ ఏర్పాటుతో సహా అభివృద్ధి ప్రాజెక్టులు ప్రకటించలేదు'' అని డీఎంకె పేర్కొంది. డీఎంకె ఎంపీ టీఆర్‌బాలు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో సహా కూటమి పార్టీలకు చెందిన పార్టీ ఎంపీలు ఈరోజు ఢిల్లీలో ఆందోళనలో పాల్గొనాలని అభ్యర్థించారు.

### ఢిల్లీలో ఆందోళన చేపట్టిన కేరళ ప్రభుత్వం

కేంద్రం తీరుకు నిరసనగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఢిల్లీ వేదికగాఆందోళనకు దిగుతున్నాయి. జంతర్‌మంతర్ దగ్గర బుధవారం కాంగ్రెస్ ఆందోళన చేపట్టగా.. గురువారం కేరళ ప్రభుత్వం నిరసనకు దిగింది. నిధుల కేటాయింపు విషయంలో కేంద్రం అన్యాయం చేస్తోందంటూ కేరళ ఆరోపించింది. కేంద్రం తీరును నిరసిస్తూ కేరళ సర్కార్ ఢిల్లీలో ఆందోళన చేపట్టింది. దీనికి ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను ఒక కొత్త ఆయుధంగా మార్చుకుందని ఆరోపించారు. కోట్లాది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిపక్ష ప్రభుత్వాలపై కేంద్రం అస్త్రంగా ప్రయోగిస్తోందని మండిపడ్డారు. గతంలో నేరం రుజువైతే జైలుకు పంపేవారు. కానీ.. ప్రస్తుతం జైలుకు పంపాక వారిపై ఏ కేసు పెట్టాలా అని ఆలోచిస్తున్నారన్నారు. ఒకవేళ భవిష్యత్తులో ఆప్‌కి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం ఇదే సీన్ రిపీట్ అవుతుందని హెచ్చరించారు. ఇప్పుడు బీజేపీ చేసినట్లుగానే మేముచేస్తామని పేర్కొన్నారు. జార?ంండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌పై కేసు నమోదు చేయకముందే ఆయన్ను జైల్లో పెట్టారని ఆరోపించారు. కొద్ది కాలంలోనే తనతో సహా కేరళ సీఎం పినరయి విజయన్, తమిళనాడు సీఎం స్టాలిన్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కూడా జైల్లో పెట్టి ఆయా ప్రభుత్వాలను పడగొట్టే



అవకాశం లేకపోలేదని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు కేంద్ర నిధుల విషయంలో కేరళకు అన్యాయం జరుగుతోందని సీఎం పినరయి విజయన్ దేశ రాజధానిలో ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సహా పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

**ఎన్నికల ముందు గంటన్నరపాటు సుదీర్ఘ చర్చ**
**పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం**
**పోలవరం, నిధులు తదితర అంశాలపై చర్చించినట్లు సిఎంవో వెల్లడి**

న్యూఢిల్లీ:
పోలవరం సహా నిధుల విడుదలకు సంబంధించి ఎపి సిఎం జగన్ ప్రధానిని కోరారు. ప్రధాని మోడీతో గంటన్నరపాటు భేటీ అయిన సిఎం సమస్యలతో పాటు తాజా రాజకీయాలపైనా చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆయన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిశారు. ఈ క్రమంలోనే పోలవరం నిధులు విడుదల చేయాలని సీఎం జగన్ ప్రధాని మోడీని కోరారు. పోలవరం ప్రాజెక్టులో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలివిడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈరెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదురు చూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండిరగ్‌లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని కోరినట్లుగా సీఎంవో తెలిపింది. పార్లమెంట్‌లో ప్రధాని మోదీతో పాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ప్రధానమంత్రితో జరిగిన సమావేశాలు రాష్ట్రానికి చెందిన కీలక అంశాలపై చర్చ జరిగినట్లుగా సీఎంవో వర్గాలు తెలిపాయి. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండిరగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని సీఎం కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరిన సీఎం. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం... కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం`కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలన్నారు. కడప`పులివెందుల`ముదిగుబ్బ`సత్యసాయి ప్రశాంతి నిలయం` హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు. అలాగే విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. ప్రధానితో భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనే సీఎం జగన్ పార్లమెంట్ లో సమావేశం అయ్యారు. ఏపీకి రావాల్సిన నిధులపై చర్చించారు. పార్లమెంట్ లోకి వెళ్లేటప్పుడు.. వచ్చేటప్పుడు మీడియా ప్రతినిధులు మాట్లాడమని కోరినా సీఎం జగన్ స్పందించలేదు. పార్లమెంట్ నుంచి బయటకు వచ్చేటప్పుడు అప్పటికే పీవీకి భారతరత్న ప్రకటించారు. దీనిపై స్పందించాలని కోరినా సీఎం పట్టించుకోలేదు. విజయసాయిరెడ్డి స్పందిస్తారని చెప్పి వెళ్లిపోయారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఇవాళ తన పార్టీ ఎంపీలతో కలిసి పార్లమెంట్‌కు వెళ్లారు ముఖ్యమంత్రి జగన్. ముందుగా పార్లమెంట్ భవనంలో ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. ఎన్నికల ముందు వీరిద్దరి భేటీ కీలకంగా మారింది. పెండిరగ్ బిల్లులు, విభజన హామీలతోపాటు.. తాజా రాజకీయ అంశాలపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ ఏపీ అంశాల్ని ప్రస్తావిస్తూనే వచ్చారు సీఎం జగన్. ప్రధానికి కొన్ని వినతిపత్రాలు కూడా ఇస్తూ వచ్చారు. ఐతే.. ఈసారి మీటింగ్ చాలా సుదీర్ఘంగా జరగడం బట్టి చూస్తే.. రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఉదయం 11 గంటల 10 నిమిషాలకు సీఎం జగన్ ప్రధాని ఛాంబర్‌కి వెళ్లారు. ఆ సమయంలో ఏపీ బీజేపీ ఇన్‌ఛార్జ్ మురళీధరన్ కూడా అక్కడే ఉన్నారు. జగన్ వెళ్లిన కాసేపటికి మురళీధరన్ బయటకు వచ్చేశారు. హోంమంత్రి అమిత్‌షా కూడా ఆ సమయంలో ప్రధాని ఛాంబర్‌లోనే ఉన్నారు. ప్రధాని మోదీ తర్వాత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో జగన్ భేటీ అయ్యారు.

## జైలులో మహిళా ఖైదీలకు గర్భం

**తీవ్రమైన సమస్యన్న కలకత్తా హైకోర్టు**

కలకత్తా :
జైలులో ఉన్న మహిళా ఖైదీలు జైలులోనే గర్భం దాలుస్తున్నారని కలకత్తా హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలైంది. కస్టడీలో ఉన్న సమయంలోనే మహిళా ఖైదీలు గర్భం దాల్చినట్లు కోర్టుకు సమాచారం అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సమస్య తీవ్రమైనదిగా పరిగణిస్తున్నట్లు కోర్టు వ్యాఖ్యానించింది. ఇప్పటి వరకు జైళ్లలో కనీసం 196 మంది శిశువులు జన్మించారని పిల్ దాఖలు చేసిన వ్యక్తి హైకోర్టుకు తెలియజేశారు. జైలు లోపల భద్రతను పర్యవేక్షించాలని కోర్టును కోరారు. మహిళా ఖైదీలు ఉండే ఎన్‌క్లోజర్లలో, కరెక్షన్ హోమ్స్‌లో పురుష ఉద్యోగులను పూర్తిగా నిషేధించాలని కోరారు. చీఫ్ జస్టిస్ టిఎస్ శివజ్ఞానం మరియు జస్టిస్ సుప్రతీమ్ భట్టాచార్యలతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని 'తీవ్రమైన సమస్య'గా పేర్కొంది. ఈ విషయాన్నింటినీ క్రిమినల్ కేసులు విచారించే బెంచ్‌కి బదిలీ చేయడం సరైందని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. జైలులో ఉన్న మహిళా ఖైదీలు గర్భం దాల్చడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్లోని వివిధ జైళ్లలో 196 మంది చిన్నారులు ఉన్నారని అమికస్ క్యూరీ హైకోర్టుకు తెలిపారు.

# కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి**

అవమానాలపై సిఎం రేవంత్ రెడ్డి బిఆర్‌ఎస్‌ను ఏకి పారేశారు. ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. కృష్ణా నదీ జలాలు, ఆ నదిపై ఉన్న ప్రాజెక్టులు క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్‌ఎంబీ)కి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందన్న వాదనను రేవంత్ రెడ్డి ఖండిరచారు. 2014 నుంచి 23 వరకూ కేఆర్‌ఎంబీ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ వెళ్లారని.. తాము ఇంత వరకూ ఏ సమావేశాలకు వెళ్లలేదని అన్నారు. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి తీసుకుంటున్న మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీకి వెళ్లి ఆమరణ నిరాహార దీక్ష చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. అలా కాకుండా నల్లగొండలో ధర్నా చేస్తామనడం దారుణమని అన్నారు. అలాగే తాము చేస్తున్న పోరాటాలకు కలసి రావాలన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో చేసిందంతా చేసి ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు దావత్ ఇచ్చి డైనింగ్ టేబుల్ మీద పునాదిరాయి వేశారని అన్నారు. రోజా ఇంట్లో విందు చేసి రాయలసీమ అభివృద్ధికి పాటుపడతానని సిఎం కెసిఆర్ అనలేదా అని అన్నారు. ఈ హామీతోనే ఎపి సిఎం జగన్ కృష్ణా ప్రాజెక్టుకు పొక్క పెట్టారని అన్నారు. దీంతో ఇప్పుడు తెలంగాణ ప్రయోజనాలను కెసిఆర్ పూర్తిగా పణంగా పెట్టారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమ సమయంలో వాహనాలు, బోర్డులపై అందరూ టీజీ అని రాసుకున్నారు. కొందరు యువకులు తమ గుండెలపై టీజీ అని పచ్చబొట్టు వేయించుకున్నారు. కేంద్రం తమ నోటిఫికేషన్‌లో టీజీ అని పేర్కొంది. అందరి ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తమ పార్టీ పేరు గుర్తొచ్చేలా టీఎస్ అని పెట్టింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేం రాష్ట్ర అక్షరాలను టీజీగా మార్చాలని నిర్ణయించామని అన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరిక ఆనవాళ్లు ఉన్నాయి. తెలంగాణ తల్లి అంటే.. మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. మన ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి అంటే గడీలో ఉండే మహిళ కాదు.. శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి. అందెశ్రీ అనే కవి తెలంగాణకు గొప్ప గీతాన్ని అందించారు. జయజయహే గీతం తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చింది. రాష్ట్రం వచ్చాక జయజయహే రాష్ట్ర గీతం అవుతుందని అందరూ ఆశించారు. కానీ, ఆ పాటను నిషేధించినంత పని చేశారు. అందుకే అందెశ్రీ గీతాన్ని రాష్ట్రగీతంగా చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాగుందని విపక్షం కోరుకుంటోంది. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదు. ప్రధాన విపక్షనేత సీటు ఖాళీగా ఉండటం సభకు శోభనీయం కాదు. ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. పరిస్థితిని చక్కదిద్దుతూ ఈ ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చింది. మంచి పనులను అభినందించే సద్బుద్ధి విపక్ష నేతలకు లేదని సీఎం విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం అన్నారు. సభకు రాకపోవడం అసెంబ్లీ మర్యాదను అవమానించినట్లే అన్నారు. ప్రతి పక్ష నేతలు ఇప్పటికైనా సరైన పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రాచరిక పోకడలు పోవాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే రాష్ట్ర అధికారిక చిహ్నం మారుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని తీసుకొచ్చింది. మా సర్కార్ సంక్షేమ పథకాలు అమలు చేసి సరిగ్గా రెండు నెలలు.. ప్రతిపక్ష నేతలు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంటే కేవలం భౌగోళిక ప్రాంతమే కాదు.. ఒక ఎమోషన్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఎంతో అమరుల త్యాగాలతో తెలంగాణ వచ్చిందన్నారు. పోరాటంలో అడుగడుగునా ఉద్వేగ పూరితమైన సంఘటనలే కనిపిస్తాయన్నారు. అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు సొంత రాష్ట్రం తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 60 యేళ్ల సుదీర్ఘ పోరాటంలో కన్న కలలు నిజం చేసుకోవాలన్న ఆశతో తమ జీవితంలో వెలుగు వస్తుంది ప్రజలు ఆకాంక్షించారన్నారు. అయితే తొమ్మిదిన్నరేళ్లలో అవి నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో జూనియర్ ఆర్టిస్ట్ ఉన్నారని, ఈ మధ్య ఆయన ఆటోలు ఎక్కడి డ్రామాలు మొదలుపెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పరోక్షంగా మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు పథకం ఉండగా.. ఆటో వారిని బీఆర్‌ఎస్ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫ్రీ బస్సు పథకం వల్ల నష్టపోతున్నా మని ఎవరైనా ఆటోను తగలబెట్టుకుంటారా అని రేవంత్ రెడ్డి నిలదీశారు. రైతులకు రైతు బంధు పడలేదంటూ ఆరోపణలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 2018`19 యాసంగి రైతుబంధు వేయడానికి 5 నెలల సమయం తీసుకున్నారని గుర్తుచేశారు. 2019`20లో రైతు బంధు వేయడానికి 9 నెలలు పట్టిందని పేర్కొన్నారు. 2020`21లో రైతు బంధు వేయడానికి 4 నెలలు పట్టిందని, 2021`22లో 4 నెలలు తీసుకున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చి 2 నెలలు కాకుండానే రైతుబంధు ఇవ్వలేదని రెచ్చగొడుతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 రోజుల్లో రైతు బంధు వేస్తామని చెప్పినం.. అయినాసరే రైతుబంధు వేయలేదని రైతులను రెచ్చగొడుతున్నారు సీఎం తెలిపారు.జయజయహే గీతం తెలంగాణ ఉద్యమ సమయంలో అందరికీ స్ఫూర్తి ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక ఆ పాట రాష్ట్ర గీతం అవుతుందని అంతా భావించినా.. ఆ పాటను నిషేధించినంత పని చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించాం. తెలంగాణ తల్లి అంటే మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. తెలంగాణ



ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి.' అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో గ్రూప్ 1 అభ్యర్థులకు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ గుడ్ న్యూస్ చెప్పారు. వయో పరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. కొన్ని నిబంధనల వల్ల ప్రక్షాళన ఆలస్యమైందని.. నలుగురి ఉద్యోగాలు పోయిన దుఃఖంలో విపక్ష నేతలు 2 లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నపత్రాలు విక్రయించి ఉద్యోగాలు భర్తీ చేసే వాళ్లం కాదని, ప్రభుత్వ శాఖల్లో బంధువులను పెట్టుకుని ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లం కాదని అన్నారు.

## తాగునీటి నివారణకు ఎమ్మెల్యే అభయహస్తం

- ఇచ్చిన హామీ అమలు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- కారేపల్లి పీహెచ్సీలో బోరు ఏర్పాటు



**కారేపల్లి, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** కారేపల్లి పీహెచ్సీలో నీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ గత నెలలో జరిగిన రివ్యూ మీటింగ్ లో వైద్యులు సురేష్ కుమార్, శ్రేష్ట లు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను విన్నవించారు. సమస్య పరిష్కారంపై మండలాధికారులను ఎమ్మెల్యే అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ) దగ్గరుండి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో బోరును వేయించారు..

## కారేపల్లిలో దివ్యాంగుల ఆందోళన



**కారేపల్లి, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** కారేపల్లి బస్టాండ్ సెంటర్లో దివ్యాంగులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సదరం సర్టిఫికెట్ కోసం ముందస్తు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు వెబ్సైట్ ఓపెన్ అవుతుందని తెలియడంతో ఉదయాన్నే మీసేవా కేంద్రాలకు తరలివచ్చారు. కొద్ది నిమిషాల్లోనే స్లాట్ బుకింగ్ క్లోజ్ అయ్యింది. దీంతో దివ్యాంగులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ఆన్ లైన్ స్లాట్ ఓపెన్ చేయడంతో పాటు సదరం క్యాంపు కారేపల్లిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు మద్దతుగా సీపీఎం, న్యూడెమోక్రసీ నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కె.నరేంద్ర, వై పకాష్, మద్దతు తెలిపారు.

## వీడలేక... వీడ్కోలు



**ఇల్లందు,ఫిబ్రవరి9(నినాదం న్యూస్):** వీడలేక..వీడ్కోలంటూ..సాహితీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఫేర్‌వెల్ డే సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.వేడుకలకు కళాశాల డైరెక్టర్ ఎంసి నాగిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తుకు విద్యతోపాటు క్రమశిక్షణ వారి ఉన్నతికి అత్యంత అవసరమన్నారు.ఏ స్థాయికి ఎదిగిన తల్లిదండ్రుల రుణాన్ని మర్చిపోకూడదని సూచించారు.మంచి మార్కులతో ఉత్తీర్ణులై మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.సాహితీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు,విశ్వశాంతి హై స్కూల్ ప్రిన్సిపల్ తుమ్మలపల్లి ప్రసాద్,మార్గదర్శిని హై స్కూల్ ప్రిన్సిపల్ అర్వపల్లి రాధాకృష్ణ,అధ్యాపక అధ్యాపకేతర పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం

- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుర్ర కమల



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 9 నినాదం న్యూస్:** పినపాక నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పది కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంట్ నిధులు మంజూరు పట్ల మర్కోడు ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుర్ర కమల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండల అభివృద్ధికి అహర్నిశలుగా కృషి చేస్తున్నారని వారన్నారు పినపాక నియోజకవర్గం లో సిసి రోడ్ల నిర్మాణానికి పది కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంట్ నిధులు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధి కొరకు స్వయంగా కలిసి వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించి పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ కట్టడాలపై అడ్డగోలు తగాదాలు

- హద్దులు మీరుతున్న ఆక్రమణదారుల గొడవలు
- పరిష్కారం చూపే వారెవరు.?





**కారేపల్లి, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** కారేపల్లి ప్రధాన రహదారుల వెంట ఉన్న లక్షల విలువచేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన అక్రమనదారుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మా స్థలాలు ఇంతవరకు అంటే.. మా స్థలం ఇంతవరకు ఉందంటూ పెట్టుకుంటున్న గొడవలు హద్దులు మీరుతున్నాయి.

**అధికారులు మీకు పట్టదా...?**

స్థలాలు ఆక్రమించిన ఆక్రమణదారులు ఆగడాలు ప్రతిరోజు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. గొడవలు పెద్దగా మారి పరిస్థితి చేయి దాటిన తర్వాత ఎంట్రీ ఇస్తారా అని భావిస్తున్నారు. నిత్యం ఏదో ఒక ప్రదేశంలో ఒకరికి మించి మరొకరు గొడవలతో గగ్గోలు పెడుతున్నారు.

**స్థలాలు కష్టార్థం అయినట్టు**

ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన సంగతి మరిచిపోయి తాము కష్టపడి సంపాదించుకున్న ఆస్తులుగా భావిస్తున్నారు. నచ్చిన విధంగా కట్టడాలు జరిపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కట్టడాల పరిస్థితిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉన్నట్లు చర్చలు జరగడం విశేషం.

## సైబర్ కేటుగాళ్ల వలలో చిక్కిన యువతి

- వర్క్ ఫ్రం హోమ్ పేరిట సైబర్ మోసం..
- యువతి ఖాతా నుంచి రూ.91 వేలు మాయం..
- అనుమానంతో 1930 నెంబర్‌కు ఫిర్యాదు..



**ఇల్లందు,ఫిబ్రవరి9(నినాదం న్యూస్):** ఈ కాలంలో ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్ లేక తప్పదు..అవి వచ్చాక..అన్ని రంగాల్లో వీటి సేవలను వినియోగించుకుంటున్నారు.అయితే ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసాలు కూడా విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి ఎంతోమంది యువతీ, యువకుల్ని మోసం చేస్తున్నారు.ఇప్పుడు తాజాగా ఓ యువతి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కింది.వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని నిజాంపేట గ్రామానికి చెందిన ఓ యువతిని మోసం చేసి రూ.91వేలను సైబర్ నేరగాళ్లు కాజేశారు.ఈ నెల 2న ఇన్ స్టాకు వర్క్ ఫ్రం హెూం పేరిట సైబర్ నేరగాళ్లు లింక్ పంపారు.వాట్సాప్ ద్వారా లింక్‌ను యువతి షేర్ చేసింది.టాస్క్ ల పూర్తి పేరుతో యువతి ఖాతా నుంచి రూ.91 వేలను కేటుగాళ్లు మాయం చేశారు.అదనంగా మరో రూ.80 వేల పన్ను చెల్లించాలని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేశారు.మోసపోయానని గుర్తించి 1930 నెంబర్ కు యువతి ఫిర్యాదు చేసింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా ఎస్పీని కలిసిన జీఎం



**ఇల్లందు,ఫిబ్రవరి9(నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజును శుక్రవారం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జియం ఇల్లందు ఏరియాలోని గనుల వివరాలు,రోజువారీ బొగ్గు ఉత్పత్తి వివరాలను తెలిపారు.అదేవిధంగా ఈ నెల 15 న ప్రాజెక్ట్ ఆఫీస్,కోయగూడెం వద్ద వార్షిక ఉత్పత్తి 2.0 మిలియన్ టన్నుల నుండి 3.0 మిలియన్ టన్నులకు పెంచినందున పర్యావరణ,అడవి,వాతావరణ మార్పు మంత్రి శాఖ(ఈసి) నుండి అనుమతి కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం మల్లారపుమల్లయ్య,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి,కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ కిశోర్,సెక్యూరిటీ గార్డ్ రతన్ కుమార్ పాల్గొన్నారు.

## విప్లవకారులందరూ ఏకమవ్వాలి

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 9 నినాదం న్యూస్:** భారతదేశంలో ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విప్లవ ఉద్యమకారులందరూ ఐక్యమవ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు శుక్రవారం మండల పరిధిలోని సంది బంధం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాసు లైన్ ప్రజాపంథ పార్టీ ఆధ్వర్యంలో విప్లవ పార్టీ మహాసభల పోస్టర్లను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తూ అప్రాజస్వామికంగా వ్యవహరిస్తుందని ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తూ పాసి జనాన్ని ముందుకు తీసుకొస్తుందని వీటికి వ్యతిరేకంగా భారత విప్లవకారులు పోరాడాలని అన్నారు గత ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా సిపిఐ ఎంఎల్ ఆర్ఐపిసిసి సిపిఐ ఎంఎల్ పార్టీలు ఐక్యమవ్వాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరపనున్నామని వారు పేర్కొన్నారు పార్టీ కార్యకర్తలు రెండు నెలలపాటు ప్రచారం నిర్మాణం ఫండ్ సేకరణలో కృషిని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు దేశంలో ధనవంతులు పెరుగుతున్నారని వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని మారిన పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన విప్లవకార్లు కాలం చెల్లిన పాత విధానాలని అనుసరించడం వల్ల ప్రజలకు దూరమవుతున్నారని మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితులకు అనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూసుకుంటామని అందుకోసమే మార్చి 3, 4, 5 తేదీలలో దేశ నిర్దిష్ట పరిస్థితులను చర్చించుకొని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు మాచర్ల సత్యం, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, అనంతోగు మాజీ సర్పంచ్ ఈసం చంద్రయ్య, ఆర్గనైజర్ బొర్ర వెంకన్న, పార్టీ డివిజన్ నాయకులు పాయం వెంకన్న, గొగ్గెల వెంకటేశ్వర్లు, గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, ఈసం, సమ్మయ్య, పూనెం మంగయ్య, భరత్, సారయ్య, కృష్ణకుమారి, శోభన్ బాబు, బొమ్మల లక్ష్మయ్య, చిన్న గౌరయ్య, శ్రీను, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి దేవస్థానం చైర్మన్‌గా చీకటి నరసింహారావు



**పెనుబల్లి, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** నీలాద్రిశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా చీకటి చిన్న నరసింహారావు ఎన్నికయ్యారు. శుక్రవారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలాద్రిశ్వర ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా చీకటి చిన్న నరసింహారావు పేరు ప్రతిపాదించి ఆమోదించిన అనంతరం చీకటి చిన్న నరసింహారావు ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నీలాద్రిశ్వరాలయ చైర్మన్ గా ఆయనను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నూతన చైర్మన్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, సూర్యదేవర రవికుమార్, షేక్ కరిముల్లా, ఈడ కమలాకర్, వంగ నిరంజన్, మెట్టపల్లి కిరణ్ కుమార్, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, మామిళ్ళ సత్యనారాయణ, పిల్లి నవజీన్, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష




**పెనుబల్లి, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పెనుబల్లి మండల పరిధిలోని నీలాద్రిశ్వర దేవస్థానములో ఈవో రమణ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. మట్ట దయానంద్ ను ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికి పరమశివుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలాద్రి లో జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళ ఉత్సవాల సందర్భంగా దర్శనార్థం వచ్చే వేలాది భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహా శివరాత్రి రోజున అన్ని రకాలుగా సహకరిస్తుందని చరవాణి ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా మహిళా భక్తులకు స్నానాల ఏర్పాటు, వాహనాల పార్కింగ్, త్రాగునీరు, సౌకర్యం, కరెంటు, ఏర్పాట్లపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. పరమశివుని దర్శనార్థం వచ్చే భక్తులకు ప్రత్యేక దృష్ట్యా పోలీసు భద్రత, పటిష్ట నిఘా వ్యవస్థతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు మట్టా దయానంద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కుల మోహన్రావు, ఏసీపీ రామానుజం, ఈవో రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, సూర్యదేవర రవికుమార్, చీకటి చిన్న నరసింహారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, షేక్ కరీముల్లా, పంది వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, మేకతోటి కాంతయ్య, బొర్రా కోటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మాలోవత్ రాధాకృష్ణ, వంగ నిరంజన్ గౌడ్, పిల్లి నవజీవన్, వంగ దామోదర్ రావు, గోదా చెన్నారావు, మల్లెల రాజా, పసుమర్తి విశ్వనాథ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఛలో నల్గొండ సభను విజయవంతం చేయండి



**పెనుబల్లి ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** పెనుబల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సండ్ర మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ కృష్ణానది పరివాహక ప్రాంతానికి జరుగుతున్న నష్టం పై ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలన్నారు. చలో నల్గొండ పోస్టర్ ను ఆవిష్కరించినారు. కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పెనుబల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్కినేని అలేఖ్య వినీల్ , చెక్కిలాల మోహన్ రావు, కంగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్ బాబు, లక్కినేని వినీల్, మందడపు అశోక్ కుమార్, కనగాల సురేష్ బాబు, గౌస్,తావు నాయక్,భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహా సభలను విజయవంతం చేయండి

**పాలేరు, జనవరి 09(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలంలో టి పి టి ఎఫ్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11,12 వ తేదీలలో ఖమ్మం పట్టణంలోని నయాబజార్ స్కూల్ గ్రౌండ్లో రాష్ట్ర ద్వితీయ విద్యా,వైజ్ఞానిక మహాసభలు జరగనున్నట్లు ఆయన తెలిపారు.మహాసభకు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారన్నారు.అసమాన సమాజంలో సమానత్వ విద్య-సాధ్యాసాధ్యాలు,పాసిజం బుద్ధిజీవుల పాత్ర,ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం లాంటి పలు అంశాలపై వక్తలు ప్రసంగిస్తారని ఆయన అన్నారు.యూనియన్ లకు అతీతంగా ప్రతి ఒక్కరూ మహాసభ లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి వెంగళరావు పి టి ఎఫ్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్, ఎం రవి కిషోర్ టి పి టి ఎఫ్ మండల జరల్ సెక్రటరీ, ఎం హనుమంతరావు డిస్టిక్ కౌన్సిలర్, టి గోవిందా రావు, టి పి టి ఎఫ్ మండల ప్రెసిడెంట్,బి రామారావు మండల వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.



# మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 9 (నినాదం న్యూస్):** మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తూ, జాతరను పరిశుభ్రంగా స్వచ్ఛంగా జరుపు కోవాలని, కోరుతూ శుక్రవారం అసెంబ్లీ కమిటి హాలులో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ళపూసపల్లిలో వ్యక్తిగత పరిశుభ్రతపై ర్యాలీ

### పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్య.



**కేసముద్రం ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల పరిధిలోని తాళ్ళపూసపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్య విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించారు. గ్రామస్తులకు సాంఘిక దురాచ్ఛారాలు మద్యం,మత్తు పదార్థాలు,గుట్కా,మొదలైన వాటికి దూరంగా ఉండాలని కల్లు మానాలని కళ్ళు తెరవాలి అని , యువత మద్యం మత్తులో జీవితం నాశనం చేసుకోవద్దని స్పెషల్ ఆఫీసర్ కనకయ్య గ్రామస్తులను,యువతను ఉద్దేశించి మాట్లాడారు, మరియు విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో హైస్కూల్ స్టాఫ్, గ్రామ పంచాయతీ స్టాఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో అనధికార కట్టడాల తొలగింపు



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 09 (నినాదం న్యూస్)** జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 40వ డివిజన్ ఉర్సు కరిమాబాద్ ప్రాంతం లో అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన భవనాన్ని, అనధికారికంగా నిర్మించిన పెంట్ హౌస్ కట్టడాలను, బల్దియా పట్టణ ప్రణాళిక అధికారులచే శుక్రవారం తొలగించడం జరిగినది.టీఎస్బిపాస్ లో అనుమతి పొంది నిర్మాణాలను ఎలాంటి డివియేషన్ లేకుండా మంజూరైన ప్లాన్ ప్రకారం నిర్మించుకోవాలని, అనుమతి లేకుండా అనధికారికంగా కట్టడాలు, స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే వాటిని కూల్చడంతో పాటు మునిసిపల్ ఆక్ట్ ననుసరించి కఠిన చర్యలు తీసుకోని, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. బల్దియా ఏసీపి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరిగినది. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక, పోలీసుఅధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బందిపాల్గొన్నారు.

## 'మహాలక్ష్మి' సర్వేలో పాల్గొన్న తహసీల్దార్



**కేసముద్రం ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కేసముద్రం స్టేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలోని 500 రూపాయలకు గ్యాస్ పథకం కొరకు కేసముద్రం టౌన్‌లో సర్వే ను వేగవంతం చేశారు. ఈసర్వేలో ప్రత్యేక అధికారి, ఎం ఆర్ ఓ దామోదర్, ఎండీవో, కార్యదర్శి, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## సద్గురు సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

### సీఎంతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 09 (నినాదం న్యూస్):** హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో ఈ నెల 18న మధ్యాహ్నం 2గం.లకు ఎల్బీ స్టేడియంలో సద్గురు సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ తో కలిసి శుక్రవారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.



## బాధిత కుటుంబానికి బుర్ర దేవేందర్ గౌడ్ పరామర్శ



**పరకాల ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్)** :నడికూడ మండలం ముస్తాలపల్లి గ్రామం వాస్తవ్యులు బందెల రామస్వామి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నడి కూడా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మృతుడి పార్థివదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డా" కుడ్ల మనహర్రావ్ మండల ఉపాధ్యక్షుడు బొట్ల రవి ముస్థాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెల దామోదర్ మాజీ ఉప సర్పంచ్ బందెల సారయ్య వార్డు మెంబరు బందెల స్వామి సీనియర్ నాయకులు యమ్ డి రంజాన్ యస్ సి సెల్ అధ్యక్షులు బొట్ల అనిల్, సురేందర్, సంఘాల విజేందర్, అరవింద్,ముంజ విజేందర్, వెంకటేష్,సాగర్,కన్నయ్య, సాంబయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ నేత పీవీ నరసింహారావు: కర్నాటి కిషన్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్) ఫ** దేశం గర్వించదగ్గ నేత గా మాజీ ప్రధాని పివి నరసింహారావు నిలిచారని సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ తెలిపారు. శుక్ర వారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....... రాజ నీతిజ్ఞుడిగా పీవీ నరసింహారావు చేసిన సేవలు అపారమని కొనియాడారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయుటలో పి వి నాయక త్వం బలమైన పునాది వేసిందని తెలిపారు. దక్షిణాది ఏకైక తెలుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా భారత ప్రధాని పదవి చేపట్టడం మన రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశాన్ని మేధో పరంగా సుసంపన్నం చేయుటలో ఆయన చూపిన దార్శనికత పలువురికి ఆదర్శమని కొనియాడారు.అదేవిధంగా హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్, చరణ్ సింగ్ లకు భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోది కి కృతజ్ఞతలు తెలిపారు.

## అవగాహనతోనే రోడ్డు ప్రమాదాల నివారణ....

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** రోడ్డు నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని కోదాడ డిఎస్పి ప్రకాష్ ,మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ బాబులు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ 35వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో వారు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. 80 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతో ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై లారీ యజమానులకు, డ్రైవర్లకు వివరిస్తూ అవగాహన కల్పించారు.అనంతరం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, ఎస్సై. యాదవేందర్ రెడ్డి, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగలనాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు,తూనం.కృష్ణ, యలమందల నరసయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, గుండపునేని నాగేశ్వరరావు విలాస కవి నరసరాజు, అలేటి రాంబాబు, పెద్ది అంజయ్య రఫీతదితరులు పాల్గొన్నారు.



### గృహ జ్యోతి పథకానికి అనుసంధాన ప్రక్రియను

## వేగవంతంగా పూర్తి చేయాలి: ఏడిఈ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే గృహ వినియోగదారులందరూ విధిగా తమ సర్వీస్ నెంబర్ కు మొబైల్ నెంబర్ ఆధార్ లింక్ చేసుకోవాలని మిర్యాలగూడ ఏ డి .ఈ( ఆపరేషన్స్) కోడి రెక్క రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మీటర్ రీడింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మిర్యాలగూడ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో 73000 గృహవిద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిని ఈనెల 12లోగా అనుసంధానం చేసే ప్రక్రియలో 54 మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. మీటర్ రీడింగ్ కు వచ్చే సిబ్బందికి తమ ఆధార్, కార్డు రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ యిచ్చి, సహకరించి ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 35% అనుసంధాన ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన వాటిని సి బ్బంది , పారదర్శకంగా యుద్ధ ప్రాతిపదికన నిర్ణీత సమయంలోగా పూర్తి చేసినం దుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు, నల్గొండ సర్కిల్ టెక్నికల్ శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మారం శ్రీనివాస్ లైన్ ఇన్స్పెక్టర్, పరంధాములు లైన్ మెన్ లు, ముత్యాలు సహాయ లైన్ మెన్ లు, సిబ్బంది తదితరులున్నారు.



## కాంగ్రెస్‌తో ఎక్కడ మిలాకత్ కాలేదు

### పార్టీలోనే ఉంటా పార్టీ కోసమే కష్టపడతా...
### అనంతగిరి మండల కార్యకర్తలకు నిత్యం అందుబాటులోనే ఉంటా
### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్..

**కోదాడ, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని , కెసిఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సారధ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అనంతగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఖానాపురం గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కోదాడ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అనంతగిరి మండలం నాయకులను కార్యకర్తలను పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాలు దాటి ఎక్కడ మేము వ్యతిరేకంగా పనిచేయలేదు అన్నారు. ఇప్పటికీ పార్టీ విధి విధానాలకే కట్టుబడి ఉన్నామని, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు మేము స్పందిస్తూనే ఉన్నామన్నారు. ఎక్కడ ఎవరో చెప్పిన మాటలు నమ్మకుండా పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని కార్యకర్తని గుర్తించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీతి నిజాయితీగా మా అమ్మానాన్న నన్ను పెంచారని, వారి నిజాయితీ నిలబెట్టేలా ఒకే పార్టీలో టిఆర్ఎస్ లోనే కొనసాగుతానని, ఎక్కడ వారికి మచ్చ తెచ్చేలా వ్యవహరించ నని ఆయన భావోద్వేగం చెందారు. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటామన్నారు. మండల వ్యాప్తంగా ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన అధికార పార్టీ వారు ఇబ్బందులకు గురి చేసిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఈనెల 13వ తారీకు నల్లగొండలో కెసిఆర్ సభను విజయవంతం చేసేందుకు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు విశ్వేశ్వరరావు,ఐతబోయిన వెంకటేశ్వర్లు,నల్లా భూపాల్ రెడ్డి, ఎండిఅఫ్జల్,పి.వీరయ్య, రాజమోహన్ రెడ్డి,గరిడేపల్లి సైదులు, ఆయా గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరత్నం, రామా నాయక్,పూర్ణచంద్రరావు, ధన్వంతరెడ్డి,రామకృష్ణ,రేవల్లె కృష్ణ,కొల్లు సుబ్బారావు,నరేందర్ రెడ్డి,శంకర్,శ్రీనుబాబు, హనుమంతు వెంకటేశ్వర్లు,వీరారెడ్డి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలి: ఎస్పీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):** వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. శుక్రవారం సూర్యాపేట పట్టణం పబ్లిక్ క్లబ్ లో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారకులైతే పది సంవత్సరముల జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. జీవితం ఎంతో విలువైనదని నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో జీవితాలను ఆగం చేసుకోకూడదని సూచించారు. ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా ,డిఎస్పి నాగభూషణం, పట్టణ సీఐ రాజశేఖర్ ,ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09( నినాదం న్యూస్):** మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆదేశించారు. శుక్రవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలను పరిశీలించారు. జిల్లాలో అన్ని మండల పరిధిలలో గల జిపి లలో గ్యాస్ సబ్సిడీ నమోదు వివరాలు సరైన రీతిలో నమోదు కాకపోవడంతో మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో తహ సిల్దార్లు ఎంపీడీవోలు ,జిపి ల సమక్షంలో తప్పులను సరి చేసేందుకు చేపట్టిన ప్రత్యేక యాప్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.మున్సిపాలిటీలలో నమోదు కార్యక్రమాన్ని రెండు రోజులలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గరిడేపల్లి తహసిల్దార్ కవిత ,ఎంపీడీవో వనజ, నేరేడుచర్ల తహసిల్దార్ సైదులు ,ఎంపీడీవో శంకరయ్య, ప్రత్యేక అధికారి రాజేశ్వరి ఇతరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతాబాబు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్):** తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోదాడ పట్టణానికి చెందిన చింతాబాబు మాదిగ నియమిం పబడినారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపయ్య ఆధ్వర్యంలో చింతాబాబును తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.చింతాబాబు మాదిగ మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధనకై, మాదిగలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తాను చేసిన పోరాటాలను గుర్తిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యకు కోర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కమిటీలు వేస్తూ తెలంగాణ ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేసే దిశగా తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 ( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వలన పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు చెల్లించలేక విద్యకు దూరమవుతున్నారని అన్నారు జిల్లాలో రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఉన్నాయని జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో శ్యామ్, మధుకర్, మల్లేష్, రవి, మధు ,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక బస్సులను మేడారం వెళ్లే భక్తులు

## సద్వినియోగం చేసుకోవాలి..

### డిపో మేనేజర్ రవి చందర్..

**పరకాల ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్)** : పరకాల డిపో నుండి మేడారం జాతరకు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగినది ప్రయాణికులు ప్రత్యేక బస్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం రవి చందర్ చందర్ అన్నారు. ఈనెల తేదీ 19. నుండి 24 . వరకు 262 ప్రత్యేక ఆర్టిసి బస్సులను పరకాల డిపో నుండి ఏర్పాటు చేశారు. మన డిపోలో 42 బస్సులు మిగతా డిపో నుండి 220 బస్సులను తీసుకుం టున్నామని పరకాల డిపో పరిధిలో మూడు మేడారం క్యాంపులు నుండి బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందని ఒకటి పరకాల పశువుల సంత నుండి 192 బస్సులు రెండవ క్యాంపు చిట్యాల నుండి 40 బస్సులు మరియు ములుగు గణపురం నుండి 30 బస్సులను ప్రయా ణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. పరకాల నుండి పెద్దలకు 250/బి రూపాయలు పిల్లలకు 150/బి రూపాయలు చిట్యాల నుండి పెద్దలకు 250 రూపాయలు మరియు పిల్లలకు 150 రూపాయలు మరియు ములుగు గణపురం నుండి పెద్దలకు 200 రూపాయలు పిల్లలకు 110 రూపాయలు కేటాయించడం జరిగినదని అన్నార రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు అందజేసే ఉచిత బస్సు ప్రయాణం అలాగే కొనసాగుతుందని అన్నారు ప్రతి మహిళ తప్పనిసరి ఒరిజినల్ ఆధార్ కార్డ్ వెంట తీసుకొని రాగలరు కండక్టర్ కు ఒరిజినల్ ఆధార్ కార్డును చూపించి ఉచిత బస్సు ప్రయాణం వినియోగించుకోగలరు ఆర్టీసీ వారికి మహిళలందరూ సహకరించగలరని కోరడం జరిగినది ఈనెల 11. ఆదివారం రోజు నుండి పరకాల బస్ స్టేషన్ నుండి మేడారం జాతరకు బస్సులను నడపబడును ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని డిపో మేనేజర్ ఎం రవి చందర్ తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు



**చింతపల్లి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థు లకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం ,వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రైస్ ఉన్నీసా బేగం, ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి.గౌసొద్దీన్, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

**ఆస్తి పన్ను వసూలు 100% పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్) వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో తక్షణమే తాగునీటి సమస్య లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్సు నందులాల్ పవర్ అధికారులను ఆదేశించారు ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని ప్రతి ఇంటికి తిరిగి తాగు నీటి సమస్యను తెలుసుకోవాలి.పారిశుధ్యం, చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి 100 కమర్షియల్ ప్రాపర్టీ ట్యాక్స్ భవనాలను గుర్తించి పునఃపరిశీలన చేసి నివేదికఇవ్వాలన్నారువనపర్తిమున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, వాణిజ్య, నివాస వసూళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్అధికారులతో సమీక్షనిర్వహించారు .పట్టణంలో ఇప్పటివరకు కేవలం 27 శాతం మాత్రమే పన్ను వసూళ్లు జరిగాయని మార్చి గడువు లోగా వంద శాతం పన్ను వసూలు కు బృందాలను ఏర్పాటు చేసి వేగంగా పన్ను వసూళ్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.



కమర్షియల్ ప్రాపర్టీ లకు సంబంధించి బిల్లులు వసూలు చేయడానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.100 శాతం కమర్షియల్ ప్రాపర్టీ లను గుర్తించి వాటిని పునఃపరిశీలన చేయాలని ప్రతి ప్రాపర్టీ కి సంబంధించి పరిశీలిస్తున్న ఫోటోలు, వీడియోలు గ్రూపులో పెట్టాలని వాటికి సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇందుకు మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తాగు నీటి సమస్య ఏమైనా ఉందా అని తెలుసుకొని వాటిని పరిష్కరించటంతో పాటు అట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. తాగునీటి సరఫరా పై తాను, అదనపు కలెక్టర్ నివాస ప్రాంతాల్లో అక్కడక్కడ పర్యటించి పరిశీలిస్తామని సమస్యలు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.తాగునీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కారం చేయాలనీ తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా అధికారులు వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. రోడ్ విస్తరణ పనులు కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు పునఃప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అగ్రిగోల్డ్ లే-అవుట్ సంస్థకి నోటీసులు.వనపర్తి పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా లే-అవుట్ వేసి ప్లాట్లు విక్రయించిన అగ్రిగోల్డ్ సంస్థకు లీగల్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.7 రోజుల్లో వివరణ ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి లో ఏర్పాటు చేసిన అన్ని లే-అవుట్ లను పరిశీలించాలని గ్రామ పంచాయతీ లేఅవుట్ అయిన లేదా మున్సిపల్ లేఅవుట్ అయిన నిబంధనల మేరకు వెంచర్ లో 10 శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ గ్రామ పంచాయితీ లేదా మున్సిపాలిటీ పేరున చేసారా లేదా పరిశీలించాలని లేని పక్షంలో చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఏఈలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సామాజిక సేవలో ముందుండడం అభినందనీయం: అడిషన్ కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** ఉపాధ్యాయు లు విధులు, హక్కులే కాకుండా సామాజిక సేవలో ముందుండడం అభినందనీయ మని జిల్లా అడిషన్ కలెక్టర్ యాదిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పీఆర్‌టీయూ భవన్ సంఘం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో జిల్లా అడిషన్ కలెక్టర్ యాదిరెడ్డి ముఖ్య అధితిగా పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో 80 మంది ఉపాధ్యాయులు రక్త దానం చేశారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన రెడ్ క్రాస్ సొసైటి వారికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మోహన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ ఆవిర్భావ దినోత్సవం లో సంఘ సీనియర్ కార్యకర్తలు సచ్చిదానందం, రామారావ్, చలం లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు నాయకులు పెంట జలంధర్, రచ్చ మురళి, రవీంధర్ రెడ్డి, అంబెల్లి శంకర్,మహిళా నాయకులు రాద, ఆశ జిల్లాలోని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని నిజామాబాద్ డీసీఈబీ కార్యదర్శి సీతయ్య అన్నారు. శుక్రవారం నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ పాఠశాలలో దివ్యాంగులు, మానసిక, అంగవైకల్య విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరి సిద్దయ్య, విద్యార్థులు ఉన్నారు.

### పీవీకి భారత రత్న ప్రకటించడం పట్ల

# అర్బన్ ఎమ్మెల్యే హర్షం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** దేశ ప్రధానిగా, ఉమ్మడి ముఖ్యమంత్రిగా సేవలందించి తెలుగోడి గొప్పతనాన్ని వెలుగెత్తి చాటిన వ్యక్తి పి.వి.నర్సింహారావు అని ఆయకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటిం చడం పట్ల అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓరుగల్లు జిల్లా నర్సంపేట, లక్నెపల్లి గ్రామంలో లొ రుక్మబాయ్, సీతారామరావు దంపతులకు మారుమూల గ్రామం లో జన్మించి రాజకీయంగా అంచెలాంచెలుగా ఎదిగి రాష్ట్ర శాఖలో వివిధ మంత్రిపదవులు చేసి ఉమ్మడి దారి తప్పిన ఆర్థిక వ్యవస్థను పునరుద్ధించిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని,రాజకీయంగానే కాకుండా కళ, సాహిత్యంలో కూడా మంచి పట్టు ఉన్న వ్యక్తి వేయి పడగాలు అనే నవలను హిందీలో అనువాదించినందుకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటించారన్నారు. పీవీకి భారతరత్న రావడం చాలా సంతోషం అని పీవీ చేసిన సేవలు గుర్తించి భారత రత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం కి ధన్యవాదములు తెలిపారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో మొబైల్‌షాప్ దగ్ధం

**రూ.8 లక్షల ఆస్తి నష్టం**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** నగరంలోని తిలక్ గార్డెన్ కాంప్లెక్స్‌లో గల హైటెక్ మొబైల్ షాప్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్ర వారం తెల్లవారుజామున హైటెక్ మొబైల్ షాప్‌లో పొగలు బయట కు రావడంతో చుట్టు ప్రక్కల వారు గమనించి షాక్ యజమా నికి సమాచారం అందించారు. వెంటనే షాప్ కు వచ్చి చూసే సరికి సామాగ్రి మొత్తం బుగ్గి అయింది. ఎప్పటిలాగే రాత్రి షాపు మూసివేసి వెళ్లాననీశుక్రవారం ఉదయం దుకాణం పక్కన ఉన్న స్థానికులు మొబైల్ షాప్ నుండి పొగ వస్తుందని సమాచా రం ఇవ్వడంతో హుటాహుటిన దుకాణానికి వచ్చానని బాధితు డు మోయిజ్ తెలిపారు. షార్ట్ సర్క్యూర్ తోనే అగ్ని ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ఈప్రమాదంలో మొబైల్స్, కంప్యూ టర్స్, సీసీ కెమెరాలు కాలిపోయాయని సుమారు రూ.8 లక్షల నష్టపోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వో విజయబాబు అగ్నిప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు.

# 'ఎర్రజొన్న'కు పూర్తి స్థాయి ధర

**క్వింటాకు రూ. 3500 లకు తగ్గకుండా ధర చెల్లిస్తామని ట్రేడర్ల హామీ.. సీడ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశంలో కలెక్టర్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** ఎర్రజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ రేటుకు అనుగుణంగా ధరను చెల్లిస్తూ పంటను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీడ్ కంపెనీల ప్రతినిధులకు సూచించారు. ఎర్రజొన్న దిగుబడులు చేతికందు తున్న నేపథ్యంలో, శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ వ్యవసాయ అధికారులు, విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. రైతులతో కుదుర్చుకున్న బైబ్యాక్ ఒప్పందానికి కట్టుబడి కొనుగోళ్లు జరగాలని, ఒకవేళ రైతులు బయట మార్కెట్లో ఎక్కువ ధరకు ఇతర ట్రేడర్లకు పంట అమ్ముకోవాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఎర్రజొన్న సాగు చేసిన విస్తీర్ణం, పంట దిగుబడులు, రైతులతో ఆయా కంపెనీల వ్యాపారులు కుదుర్చుకున్న ఒప్పందం, స్వేచ్ఛ విఫణిలో ఎర్రజొన్న పంటకు లభిస్తున్న ధర, మార్కెట్ డిమాండ్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి సేకరించిన ఎర్రజొన్న పంటను ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామని, అక్కడ ఎర్రజొన్నను పశువులకు దాణాగా వినియోగిస్తారని సీడ్ కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈసారి పంటకు మార్కెట్లో ఆశించిన రీతిలోనే ధర పలుకుతోందని తెలిపారు. పంట వెరైటీలను బట్టి క్వింటాకు రూ. 3500 నుండి 4300 వరకు ధర లభిస్తుండగా, తాము కూడా రైతులతో అదేరీతిలో బైబ్యాక్ ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడిప్పుడే పంట కోతలు ప్రారంభం అయ్యా యని, మరో పక్షం రోజుల తరువాత పెద్ద ఎత్తున దిగుబడులు చేతికందుతాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుం డా గతేడాది తరహాలోనే ఈసారి కూడా రైతుల నుండి మద్దతు ధరకే ఎర్ర జొన్న పంటను సేకరిస్తామని, సీజన్ చివరి దశ వరకు కూడా క్వింటాకు కనీస మద్దతు ధరగా రూ. 3500 వరకు చెల్లిస్తామని ట్రేడర్లు స్పష్టమైన హామీ ఇచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పర్య వేక్షణ జరపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఏ.ఓలు, ఏ.ఈ.ఓలను అప్రమత్తం చేసి ఎర్రజొన్న క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలన జరిపించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఎక్కడ కూడా వ్యాపారులు కూడబలుక్కుని ధర తగ్గించారనే ఫిర్యాదులు రాకూడదని, మార్కెట్ డిమాండ్ ను అనుసరిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో ట్రేడర్లు ధర చెల్లింస్తున్నారా లేదా అన్నది పరిశీలిం చాలని అధికారులకు హితవు పలికారు. ఎవరైనా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసగించే చర్యలకు పాల్పడితే జిల్లా యంత్రాంగం ఉపేక్షించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలకు తావులేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఏ.డీ.ఏలు, ఏ.ఓలు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 10, 11న ఉచిత వైద్య శిబిరం : డాక్టర్ సమీఉద్దీన్




**మిర్యాలగూడ ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ పట్టణంలోని అమ్మ టిఫిన్ సెంటర్ సమీపం రెడ్డికాలనీలో గల మేడిక్యూర్ హాస్పిటల్ అండ్ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో ఈనెల 10, 11 (శని ఆదివారాల)లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాస్పటల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని డాక్టర్ ఎండి సమీఉద్దీన్ తెలిపారు. డాక్టర్ ఫీజు ఉచితమని, బీపీ, షుగర్, హెచ్.బి.ఏ.1.సి. టెస్ట్, థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్, పరీక్షలు ఉచితంగా చూస్తామని డాక్టర్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు రెండు రోజులపాటు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు. అదేవిధంగా హాస్పటల్లో రూ.100/లకే (ఈసీజీ) తీయబడుతుందని ఆయన తెలిపారు. వివరాలకు 9492379494, 9492389494 నెంబర్లలో సంప్రదించాలని డాక్టర్ సమీఉద్దీన్ కోరారు.

## ఎక్సైజ్ కస్టడీ నుండి తప్పించుకుంది విక్రయిత కాదు..

**- ఎక్సైజ్ సీఐ స్టీవెన్సన్**

**ఆర్మూర్, పీబ్రవరి 9(నినాదం న్యూస్)** ఆర్మూర్, గోవింద్ పెట్. వెళ్లే దారిలో గాంధీ నగర్, ప్రాంతంలో చెట్ల పొదల్లో ఒక వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడఅన్న అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా అక్కడ ఆ వ్యక్తి గంజాయి విక్రయించడం లేదని తను సిగరెట్ లో తంబాకు తీసి అతని వద్దనున్న గంజాయి ఆ సిగరెట్ లో నింపుకొని త్రాగుతుండగా విచారణ నిమిత్తం పోలీసులు అతనిని పట్టుకొని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి అతనికి గంజాయి అమ్మిన వారి వివరాలు తెలుసుకోవడానికి విచారణ చేస్తున్న సమయంలో వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.సదురుఆ వ్యక్తికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించే సమయంలో బాత్రూం కు వెళ్తానని చెప్పడంతో ఆ వ్యక్తి వెంబడి సెంట్రీ ని ఇచ్చి పంపడం జరిగింది, అతను బాత్రూం నుండి బయటకు రాగానే ఒక్కసారిగా పరిగెత్తి గోడదూకి పారిపోయాడు.అక్కడే ఉన్న సెంట్రీ కేకలు వేయడంతో పట్టుకోడానికి ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది.వారి కుటుంబ సభ్యులకు చెప్పి పంపించడం జరిగినది ఆ వ్యక్తి గంజాయి త్రాగాడు తప్ప అమ్మాలేదుఅని ఎక్సైజ్ సీఐ స్టీవెన్సన్,పాత్రికేయుల సమక్షంలోవివరణ ఇచ్చారు. ఆ వ్యక్తి నీ పట్టుకోవడానికి నిఘా పెట్టమని త్వరలో పట్టుకుంటామని అన్నారు.

## మునగాల ఆదర్శకు కేతిరెడ్డి ఫౌండేషన్ ఆపన్న హస్తం



**మునగాల, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం మునగాల మండలం గణపవరం కి చెందిన కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కేతిరెడ్డి ఫౌండేషన్ ద్వారా పెద్ద మనసుతో సుమారుగా రెండు లక్షల రూపాయల (2,00,000/-) విలువ చేసే విద్యార్థిని విద్యార్థులకు కూర్చోవడానికి అవసరమైనటువంటి డ్యూయల్ డెస్క్ బెంచీలు (50) ను పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి కి శుక్రవారం అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థిని విద్యార్థులు కేతిరెడ్డి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షనీయం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి**



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 9( నినాదం న్యూస్ )** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2023 - 24 సంవత్సరములో దేశంలో ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించడం హర్షనీయ మని బిజెపి కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో భారతరత్న అవార్డు 1954లో ప్రారంభించారని దేశంలో 53 మందికి ఇచ్చి చివరగా 2019లో ముగ్గురికి ఇచ్చారని, 2020 నుండి 23 వరకు ఎవరికీ అవార్డులు ప్రకటించలేదని ఈ సందర్భంగా తెలిపారు. దేశ చరిత్రలో ఈ సంవత్సరం ఐదుగురికి భారతరత్న అవార్డు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన ఎల్కే అద్వానీ బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్, ఎమ్మెస్ స్వామినాథన్, చౌదరి చరణ్ సింగ్, తెలుగు బిడ్డ దేశ ప్రజల కొరకు ఎనలేని సేవలు అందించిన మహనీయుడు పీవీ నరసింహా రావుకి అవార్డు ప్రకటించి వారి కుటుంబ సభ్యు లకు నేడు ప్రధానమంత్రి చేతుల మీదుగా భా౦తరత్న అవార్డును అందజేసి కుటుంబ సభ్యులను అభినందించడం జరుగుతుందని తెలిపారు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, మన తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ దేశ%శీ%లో గల అత్యున్నత కలిగిన భారతరత్న ను అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మా తెలుగువారందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి పోతపాక సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముని కుమార్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం నాయకులు మేకల అనిల్ కుమార్, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు మీటర్ బిల్లును తెలుగులో ముద్రించాలి

**తెలంగాణ యువజన సేవా సంఘం అధ్యక్షులు సుంకు శ్రీనివాస్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో కరెంటు మీటర్ వినియోగదారులందరికీ కరెంటు బిల్లును తెలుగులో ముద్రించి ఇవ్వాలని తెలంగాణ యువజన సేవా సంఘం అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయ అధికారి ఏఈ నిఖితకు తెలంగాణ యువజన సేవా సంఘం అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. సుంకు శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని కరెంటు వినియోగదారులకు తెలుగులో బిల్లు ఇచ్చినట్లయితే కరెంటు వాడకం, ఎన్ని యూనిట్ల విద్యుత్ వియోగించామని సమా చారాన్ని తెలుసుకోవచ్చు అన్నారు. దేనికి ఎంత అవుతుంది అనే అన్ని విషయాలను చూసుకోగలు గుతారన్నారు. అదేవిధంగా యూనిట్ల వారిగా ఎంత కరెంటు వినియోగించుకుంటే ఎంత అమౌంట్ అవుతుంది అని యూనిట్ ల వారిగా ఇచ్చినట్లయితే ప్రతి వినియోగదారుడు వాటిని చూసుకోగలు గుతాడన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్నటువంటి లైన్మెన్,హెల్పర్లు ఏఈలు నెంబర్లను వార్డులలో ప్రధాన కూడలి వద్ద గోడలపై వ్రాసి ఉంచినట్లయితే ప్రతి వినియోగదారునికి ఉపయోగకరంగా ఉంటుందని, వినియోగదారునికి ఎలాంటి సమస్యలు ఉన్న వారికి ఫోన్ చేసి కనుక్కోగలుగుతారాని, కరెంటు మీటర్ కి దరఖాస్తు సంబంధించినటువంటి పత్రాలను కూడా ఆఫీసులలో ఏర్పాటు చేయా లన్నారు. డిజిటల్ మీటర్ ఉండటం వల్ల విద్యుత్ వినియోగదారులకు అధిక బిల్లులు వస్తున్నాయని, విద్యుత్ డిజిటల్ మీటర్లను తీసివేసి పాత పద్ధతి ద్వారానే మీటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సేవా సంఘం ఉపాధ్యక్షులు చేగొండి మురళి యాదవ్,దాసరాజు జయరాజు, వెంకటేశ్వర్లు,లతీఫ్,బాసిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ



**పరకాల ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) :** నడికూడ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఎస్ఎస్సి విద్యార్థుల అందరికీ పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు.కార్యక్రమానికి హనుమకొండ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ముఖ్య అతిథులుగా మండల తిరుపతిరెడ్డి విచ్చేసి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ స్కేల్, పెన్సిల్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి మంచి జిపిఏ తెచ్చుకొని జిల్లాలోనే ప్రథమ స్థానంగా నిలవాలని విద్యార్థులతో అన్నారు. ప్రభుత్వ పాఠశాల లోనే మంచి నాణ్యమైన గుణాత్మక విద్యా దొరుకుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన వారు ఎందరో ఐఏఎస్, ఐపీయస్ ఆఫీసర్లుగా ఉన్నత స్థాయిలో నిలిచారని కూడా అన్నారు. వరంగల్ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు సాధించడంలో పిఆర్టియు సంఘం ముందు ఉంటుందని అన్నారు. హనుమకొండ జిల్లా పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు, విద్యార్థుల విద్యాభివృద్ధికి కూడా తోడ్పడుతుందని అన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలైన ఉమా, కవిత, పుష్ప, సునీత, రజిత, శ్రీదేవి, కృపమ్మ,మహిళ ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ప్రధాన కార్యదర్శి కట్టుకోజ్వల సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ప్రకాష్ రావు, నూతి వేణుగోపాలస్వామి, జిల్లా బాధ్యులు జగన్నాథం, బాలాజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాఘ అమావాస్య జాతర

### -మామిడిపల్లిలో భక్తులతో కిక్కిరిసిపోయిన జాతర మహోత్సవం



కోనరావుపేట ఫిబ్రవరి 09( నినాదం న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామం శ్రీ సీతారాములవారి ఆలయంలో మాఘ అమావాస్య జాతర సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులతో ఆలయ పరిసరాలు, దుకాణ సముదాయాలు మొత్తం కిక్కిరిసిపోయాయి. చిన్న పెద్ద పిల్లల తో సహా స్వామి వారిని దర్శించుకొని సహా పంక్తి బోజనాలు చేశారు. భక్తులకు మంచి నీటి తో పాటు అన్నదాన బోజన సౌకర్యం కల్పించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో చందుర్తి సి.ఐ కిరణ్ కుమార్, కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు తో పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర మహోత్సవం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల తో పాటు బి.ఆర్ ఎస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

### - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెల్లడి



**జగిత్యాల, ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):**
సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా. బి.ఎం వినోద్ కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, వలస కార్మికుల నాయకురాలు సిస్టర్ లిజీ జోసెఫ్ శుక్రవారం జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఈ బడ్జెట్ లో గల్ఫ్ సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు.అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను కలిసి గల్ఫ్ సంక్షేమం అంశాన్ని వారి దృష్టికి తీసికెళతానని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారని భీం రెడ్డి తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు విషయం ఇది వరకే సీఎం దృష్టికి తీసికెళ్లానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.


## ముస్తాబాద్‌లో ఘనంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రములో స్వయంభూ వెంకటేశ్వర స్వామి మాఘమాస జాతర సందర్భంగా గ్రామంలోని ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు భక్తి పాటలతో కళా నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మండల కేంద్రములో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి మొక్కుబడులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఒగ్గు కళాకారులచే ఒగ్గు కథ కళ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ డైరెక్టర్ మరియు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిక

**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):**



విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి అందులో పాల్గొనేలా ఉత్సాహాన్ని నింపాలని వసతులు కల్పించాలని తద్వారా వారు అద్భుత విజయాలను నమోదు చేయడమే కాకుండ ఎ ో ట ీ త ‌ త ా వ ని అలవర్చుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ క్రీడల పోటీలలో పాల్గొని అద్భుతమైన విజయాలను సాధించి సమాజంలో ముందంజలో నిలవాలని వారు కోరారు. అందుకు అనుగుణంగా విద్యార్థులకు కళాశాలలో వివిధ క్రీడలలో నిష్ణాతులైన వ్యాయామ అధ్యాపకులచే శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు తగిన ప్రోత్సాహకాలను అందజేస్తు వారిలో పోటీతత్వాన్ని వెలికి తీస్తూ వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు.ఇందులో భాగంగానే ఈ నెల 10వ తేదీన హన్మకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు కళాశాలకు చెందినటువంటి నిఖిల్ సింగ్ సౌహాన్, జి. మనిచందు, సిహెచ్. శ్రీధర్ రెడ్డి, పి. మణికంఠ యస్. ముఖేష్ లు అండర్ 19 బాలుర విభాగంలో ఎంపికైనారని హర్షం వ్యక్తం చేస్తూ,విజేతలందరికి పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి జాతీయ స్థాయికి అర్హత సాధించి సంచలనాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వాలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి మానుకోవాలి

### -సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):**




కేరళ రాష్ట్రంలోని సిపిఎం ప్రభుత్వంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిర్లక్ష్య వైఖరి కి నిరసనగా సిపిఎం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి,కార్యదర్శివర్గ సభ్యులు గీట్లముకుంద రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని రాష్ట్రాలకు రావలసిన నిధుల కేటాయింపులో పక్షపాత ధోరణి వ్యవహరిస్తుందని అన్నారు.కేరళ రాష్ట్రంలోని సిపిఎం ప్రభుత్వం పై గవర్నర్ ను అడ్డుపెట్టుకొని పెత్తనం చెలాయించాలని చూస్తుందని అన్నారు. రాష్ట్ర హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాలను కూల్చాలని కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.

# ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తున్న కరీంనగర్ సిపి

- భూ కబ్జాదారులపై కేసులు నమోదు చేయడం న్యాయమే
- సిపి మీద నమ్మకంతో స్టేషన్ మెట్లు ఎక్కుతున్న బాధితులు
- జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ప్రభుత్వ భూమిని కాపాడండి సర్వేనెంబర్ 629, 887లో అనర్హులకు ఇళ్ల స్థలాలు
- భూ కబ్జాదారులకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మో హంతి బాధితుల ఫిర్యాదు మేరకు భూకబ్జాదారులపై పెడుతున్న కేసులు అభినందనీయమని ఇలాంటి ఆఫీసర్లు ఎప్పుడో ఒకసారి వస్తారని వారు చేస్తున్న పనితో ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం కలిగిందని జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమె మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, కరీంనగర్ కమిషనర్ అభిషేక్ మోహంతి తాను సిపిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత కరీంనగర్ జిల్లాలో భూ కబ్జాదారులు చేస్తున్న కబ్జా దందాలపై ఉక్కు పాదం మోపడమే కాకుండా అమాయకులైన ఎంతోమంది బాధిత కుటుంబాలకు అండగా మేము ఉన్నామంటూ భరోసా కల్పించడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. సిపి కరీంనగర్ లో చేస్తున్న విధంగానే జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న భూ కబ్జాలపై విచారణ చేపట్టి ఎంతోమంది బాధితులు తమ భూమిని కబ్జాదారులు ఆక్రమించుకొని బెదిరింపులకు భయపెట్టి వారి భూములను లాక్కున్నారని అలా నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని వారు కోరారు. అప్పటి ప్రభుత్వంలో నాయకులుగా ఉన్నటువంటి కొంతమంది బడా నేతలు వారికి అనుకూలంగా పనిచేసిన అధికారుల అండదండలతో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 629, 887లో కొన్ని ఎకరాల ప్రభుత్వ భూమిని అనర్హులు ఆక్రమించుకొని తమ ఇష్టారాజ్యంగా అమ్ముకోవడమే కాకుండా దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న సందర్భాలు ఉన్నాయని ఎవరైనా దళితులు బీదవారు ఆ స్థలం మాది అని అడిగితే వారిపై దౌర్జన్యాలకు దిగడం వీలైతే కేసులు పెట్టడం ఎదురు తిరిగితే బెదిరించడం లాంటి సంఘటనలు ఉన్నాయని సిపి ఈ విషయాలపై దృష్టి సారించి పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని కోట్లకు పరిగెత్తిన వారు కొందరైతే అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయల భూమిని కబ్జాలు చేసుకొని బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసి కోట్లకు పడగలెత్తిన ఉద్యోగులు కూడా ఉన్నారని ఆమె అన్నారు. అప్పటి నాయకులు అండదండతో కొంతమంది అధికారులు లంచాలు తీసుకొని ఎంతో మంది పేదవారికి కనీసం 60 గజాల భూమి లేకుండా చేశారని నిజమైన అర్హులు రోడ్లపై ఉంటే అనరులు బంగ్లాలలో ఉంటున్నారని ఈ సర్వే నెంబర్ లపై అధికారులు సర్వేజరిపి నిజాలా నిగ్గ తెలిస్తే సంచలన నిర్ణయాలు బయటకు వస్తాయని ఇంకా కొంతమంది నాయకుల బెదిరింపులతో బాధితులు పోలీస్ స్టేషన్ రావడానికి ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా ఆర్టిఐ ద్వారా దరఖాస్తు చేసుకున్న సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని ఎవరైనా ఆర్టిఐ పెడితే వారిని బెదిరించడం లేక డబ్బులతో లొంగదీసుకోవడం జరుగుతుందని వెంటనే సి పి ఈ విషయంపై దృష్టి సారించి జమ్మికుంట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న భూ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# అసత్య ప్రచారాలు నమ్మవద్దు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09( నినాదం న్యూస్):** వేరే రాష్ట్రాలకు చెందిన వారు జిల్లాలో తిరుగుతు పిల్లలను తీసుకెళుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం నిజం కాదు.తమ ప్రాంతంలో వీటికి సంబందించి ఏద్దైనా సమచారం ఉంటె సంబంధిత పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు సమచారం అందించండి.తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసే వారి పై కఠిన చర్యలుతీసుకుంటాము. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.జిల్లాలో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశం వేరే రాష్ట్రాలకు చెందిన వారు మన జిల్లాలో గ్రామాలలో, పట్టణాల్లో తిరుగుతూ చిన్న పిల్లలను ఎత్తుకెల్లుతున్నారన్న పోటోలు, వీడియోస్ పోస్టు చేస్తున్న ప్రచారం నిజం కాదని ఇలాంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని,వేరే ప్రాంతాల్లో జరిగిన సంఘటనలకు సంబంధించిన విడియోలు, పోటోలు జిల్లాలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేయవద్దు.సోషల్ మీడియాలో గత రెండు రోజులుగా వస్తున్న చిన్న పిల్లల కిడ్నప్ లకు సంబంధించిన సమాచారం కానీ,ఫిర్యాదులు ,ఆధారాలు కానీ పోలీస్ వ్వారికి అందలేదని,రోజు వారిగా జిల్లా అంతటా నిరంతరం నిఘా ఉంచి గస్తీ నిర్వహిస్తున్నామని,పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్ వాహనాలు 24/7 పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయని, జిల్లాలోకి ప్రవేశించే అన్ని రహదారులలో, పట్టణాలలో సి సి కెమెరాల నిఘా ఉందన్నారు.సోషల్ మీడియా లో వస్తున్న పుకార్లు నిజం కాదు వాటిని ఎవ్వరు నమ్మొద్దు, ఇలాంటి సంఘటనలు జరిగిన సమాచారం ఉన్న సంబంధిత పోలీస్ అధికారులకు అంద లేదన్నరు.ఎక్కడో జరిగిన సంఘటనలు మన జిలాల్లో జరిగినట్టు సోషల్ మీడియాలో తప్పుడు పుకార్లను పోస్ట్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై కూడా పోలీస్ నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు.

## వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి నుండి యాత్ర ప్రారంభం

### -బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ ):**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర పేరిట పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగుతుందని , తొలివిడతగా వేములవాడ ,సిరిసిల్ల నియోజకవర్గాల్లో 119 కిలోమీటర్ల మేరా యాత్ర జరగనుందని ,శనివారం ఉదయం వేములవాడ నియోజకవర్గం మేడిపల్లిలో జరిగే ప్రారంభ సభ అనంతరం ఎంపీ బండి సంజయ్ కుమార్ యాత్ర కొనసాగుతుందని, బిజెపి శ్రేణులు, ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి యాత్రను విజయవంతం చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కోరారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ పరిధిలో చేపడుతున్న ప్రజాహిత యాత్ర నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను చుట్టే విధంగా ప్రణాళికతో ముందుకు కొనసాగుతున్నా మన్నారు. తొలివిడతలో పార్లమెంట్ పరిధిలోని వేములవాడ ,సిరిసిల్ల నియోజకవర్గాలను పూర్తి చేసే విధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం తంగళ్ళపల్లిలో ముగింపు సభను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ యాత్రతో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించనుందన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి విషయంలో, మోడీ ప్రభుత్వం పార్లమెంటు పరిధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల విషయంలో నిరంతరం పసలేని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు . అందుకే ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ పనులు, ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన నిధుల వివరాలు ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గాల వారీగా డిజిటల్ పోస్టర్ ల రూపంలో విస్తృత ప్రచారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. యాత్ర సందర్భంగా ప్రజలందరికీ కూడా కరీంనగర్ పార్లమెంటు పరిధిలో జరిగిన అభివృద్ధి, బిజెపి మోడీ ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలందరికీ ఎంపీ బండి సంజయ్ వివరిస్తారనిఆయన ఈ సందర్భంగా తెలిపారు. సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల్లో జరిగే తొలివిడత యాత్రను విజయవంతం చేయాలని కోరారు.


# పదేళ్ళలో వ్యవసాయ రంగంతో పాటు పట్టణీకరణ అభివృద్ధి

- తెలంగాణ రాష్ట్రం వచ్చాక పదేళ్లలో తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ వ్యవసాయ రంగంతో పాటు పట్టణీకరణ అభివృద్ధికి కృషి చేశారు
- కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత అభివృద్ధి పరుగులు తీస్తోంది
- కరీంనగర్ ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చి వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరిగింది
- కరీంనగర్ రెవెన్యూ గార్డెన్ లో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ప్రాపర్టీ షో కార్యక్రమానికి హాజరు
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**
రానున్న రోజుల్లో ప్రజల అవసరాలు ఏవిధంగా ఉంటాయి అని ఆలోచన చేసి, ఇప్పుడు నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్ రంగం ముందుకు పోతుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ లోని రెవెన్యూ గార్డెన్ లో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రిక ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో కార్యక్రమానికి నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, మేయర్ సునీల్ రావు, కేడీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ తో కలిసి పాల్గొన్నారు.ప్రస్తుతం భారత దేశంలో 140 కోట్లు జనాభా ఉంది. 75 కోట్ల జనాభా 25 ఎల్లా కంటే చిన్న వయస్సున్నా వారేనన్నారు.రాబోయే భవిష్యత్ లో 20 ఏళ్ల తర్వాత దేశ జనాభా 200ల కోట్ల అవుతుందని.ఎంత జనాభా పెరిగిన భారతదేశం అన్నం పెట్టే దేశంగా ఉందని బాక్రా నంగల్, హీరాకుడ్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు , పారిశ్రామిక రంగాల అభివృద్ధికి గట్టి పునాది పడిందని అన్నారు.భారత దేశం గొప్పగా అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు.దేశంలో మతాలు, కులాలు వంటి ఉద్యమాలు రాకుంటే ప్రపంచంలో నే భారతదేశం అభివృద్ధి లో అగ్రగామిగా నిలుస్తుందని పేర్కొన్నారు.పట్టణీకరణ అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధిస్తుందని కేసీఆర్ సీఎం అయ్యాక వ్యవసాయ రంగంతో పాటు, పట్టణాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.తెలంగాణ లో కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత అభివృద్ధి పరుగులు తీస్తుందని,కరీంనగర్ రాబోయే రోజుల్లో బాగా అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.స్మార్ట్ సిటీ కోసం కరీంనగర్ కు అర్హత లేకున్నా సీఎం కేసిఆర్ ప్రోత్సాహంతో కేంద్రం పెద్దలను ఒప్పించి స్మార్ట్ సిటీ మంజూరు చేయించి వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.కరీంనగర్ లో జాతీయ రహదారుల కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని,రాజీవ్ రహదారిని జాతీయ రహదారి గా మార్చాలని పార్లమెంట్ లో గలమెత్తడం జరిగిందన్నారు.కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ కోసం అడగటం జరిగిందని, కేంద్రం కర్ణాటకకు ఇచ్చిందన్నారు.

## పీవీకి భారత రత్న ప్రకటంచడం పట్ల ఎమ్మెల్యే గంగుల హర్షం



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**
తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న దక్కడం పట్ల మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. పీవీ కి భారత రత్న ప్రకటించాలని గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసిందని గుర్తు చేసారు.

# దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయాలి

- దళిత బంధు నిధుల బాధ్యత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దే
- జిల్లా మంత్రి స్పందించి నిధులు మంజూరు చేయాలి
- దళితులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ
- బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు వాసాల రామస్వామి




**జమ్మికుంట, ఫిబ్రవరి09( నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టు గా ప్రవేశపెట్టిన దళిత బంధు రెండో విడత నిధులు లబ్ధిదారులకు వచ్చేవరకు బిఎస్పి దళితులకు అండగా ఉంటుందని హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు వాసాల రామస్వామి అన్నారు..శుక్రవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసాల రామస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో దళితులకు రెండో విడత నిధులు రాకపోవడానికి బాధ్యులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని అన్నారు.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికలు పూర్తికాగానే ప్రతి దళితునికి దళిత బంధు నిధులు అందే విధంగా తను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు..ప్రజలను ఎమోషనల్ బ్లాక్ మేల్ చేస్తూ ఓట్లు దండుకొని ఓట్లు అయిపోయిన తరువాత వివిధ కారణాలు చెబుతూ రోజులు గడుపుతున్నారని మండిపడ్డారు.. దళిత బంధు రెండో విడత రానివారు 4వేల పై బడి కుటుంబాలకు రాకుండా చేసి మళ్లీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆపుతోందని మాట్లాడుతూ సంపినోడే సానుభూతి తెలుపుతున్నట్టుగా దొంగే దొంగ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు..దళితులకు హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.. ప్రజా ప్రభుత్వం అని చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దళితల నోటికడి బుక్క తీసినట్టుగా దళిత బంధు ఖాతాలను ఫ్రీజ్ చేసి అన్యాయం చేస్తుంది అన్నారు..దళిత సమాజాన్ని మానసికంగా ఆందోళనకు గురి చేస్తూ ఆత్మ హత్యలకు ప్రేరేపిస్తు ప్రజలకు వెన్నుపోటు పొడుస్తుందని అన్నారు...సకాలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు తీసుకొని అధికారులను అదేశించవలసిందిగా డిమాండ్ చేస్తూన్నామని, లేని పక్షంలో కలెక్టర్ట్ కార్యాలయం, మంత్రి ఇంటిని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని అన్నారు..దళిత సమాజం ఆందోళనకు గురై ఎలాంటి అగత్యాలు చేసుకోవద్దని, దళితులందరికీ దళిత బంధు నిధులు వచ్చే వరకు బహుజన సమాజ్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల అధ్యక్షులు గిన్నారపు మహేందర్,జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్,అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మంద సమ్మన్న, ఇంచార్జ్ దొడ్డే శ్రీనివాస్, పులాల నరేష్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్,జమ్మికుంట మండల అధ్యక్షులు పంజల దిలీప్ గౌడ్,హుజురాబాద్ మండల ఉపాధ్యక్షుడు మటూరి అజయ్ గౌడ్,ఉపాధ్యక్షుడు రేంజిత్ తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెస్సార్ తనయుడు మేనేని రంగారావు



**కరీంనగర్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ని దివంగత నేత మాజీ మంత్రివర్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెస్సార్ కుమారులు మేనేని రంగారావు గురువారం హైదరాబాద్ సీఎం ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొదటిసారి కలవడంతో రంగారావు రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# బార్లీ వాటర్‌తో ఎన్ని ప్రయోజనాలో?



బార్లీ గురించి చాలా మందికి తెలుసు. ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. ఇప్పుడు వాతావరణం మారుతుంది. చలి వదిలి.. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మెల్ల మెల్లగా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.మధ్యాహ్నం అయ్యేసరికి ఎండ విపరీతంగా వస్తోంది. ఇలా వాతావరణం మారుతున్నప్పుడు అనారోగ్య పాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జ్వరం, జలుబు, నీసరం, అలసటగా అనిపించడం, చెమట ఎక్కువగా పట్టడం వంటి సమస్యలు కనిపిస్తూ ఉంటాయి. వీటిన్నింటి నుంచి మంచి ఉపశమనం పొందాలంటే.. బార్లీ వాటర్ తాగాల్సిందే. బార్లీలో శరీరంలోని వేడిని తగ్గించి, తక్షణ శక్తిని అందించే గుణాలు మెండుగా ఉంటాయి. ఇప్పుడు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి కాబట్టి.. బార్లీ నీళ్ల తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.



డీహైడ్రేషన్ సమస్య తగ్గిస్తుంది:
నెమ్మదిగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. చెమట కూడా ఎక్కువగా పట్టడం, ఎండలో ఉండటం వల్ల చాలా మంది డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి బార్లీ నీళ్ల తీసుకుంటే.. శరీరం హైడ్రేట్ అవుతుంది. కిడ్నీ సమస్యలతో బాధ పడేవారు సైతం బార్లీ వాటర్ తీసుకుంటే చాలా మంచిది.

**శరీరంలో వేడిని తగ్గిస్తుంది:**

శరీరంలో వేడిని తగ్గించడంలో బార్లీ వాటర్ బాగా సహాయ పడతాయి. బార్లీలో మాంగనీస్, మెగ్నీషియం, ఐరన్, ఫైబర్, క్యాల్షియం శరీరాన్ని చల్ల బరుస్తుంది. వేసవిలో బార్లీ వాటర్ తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ముఖ్యంగా డీహైడ్రేషన్ నిరోధించడానికి హెల్ప్ చేస్తుంది.

**వెయిట్ లాస్ అవుతారు:**

బరువు తగ్గాలి అనుకునే వారు బార్లీ వాటర్ తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. బార్లీ వాటర్ కొద్దిగా తాగినా పొట్ట నిండిన ఫీలింగ్ ఉంటుంది. అలాగే ఇందులో ఉన్న పోషకాలు సరిపడా శరీరానికి అందుతాయి. బరువు తగ్గాలి అనుకునే వారు బార్లీ వాటర్ తాగితే మంచి ఫలితాలు ఉంటాయి.


**క్యాన్సర్ కణాలను నశింప చేస్తుంది:**

బార్లీ వాటర్ తాగడం వల్ల భయంకరమైన క్యాన్సర్ కణాలను కూడా నశింపచేస్తుంది. అలాగే ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు పెద్ద ప్రేగులో క్యాన్సర్ కణాల పునరుత్పత్తిని ఆపుతాయి. అంతే కాకుండా శరీరంలో హానికరమైన వ్యాధులను నియంత్రించడంలో కూడా సహాయ పడుతుంది. అలాగే షుగర్ పేషెంట్స్ కూడా బార్లీ వాటర్ తాగడం వల్ల.. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

అవని

## కిడ్నీలకు మంచిదని నీళ్లు తెగ తాగేస్తున్నారా?

**కిడ్నీల ఆరోగ్యానికి నీరు మంచిదన్న విషయం తెలిసిందే. కానీ, అదేపనిగా నీళ్లు తాగితే కూడా చాలా సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. చాలా మందికి డీహైడ్రేషన్ గురించి తెలుసుగానీ ఓవర్ హైడ్రేషన్ గురించి అంత అవగాహన ఉండదు. పరిమితికి మించి నీరు తాగితే ఈ సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా అథ్లెట్లలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది.**



ఓవర్ హైడ్రేషన్ అరుదైన సమస్యే కానీ అథ్లెట్లు తన సామర్థ్యం పెంచుకునేందుకు కొన్ని సార్లు నీళ్లు ఎక్కువగా తాగుతారు. శరీరంలో నీరు తగినంత ఉంటే మరింత మెరుగ్గా క్రీడల్లో పాల్గొనచ్చనేది వారి నమ్మకం. ఈ క్రమంలో శరీరంలో నీరు ఎక్కువై ఎలక్ట్రోలైట్ల (లవణాలు) స్థాయిల్లో మార్పులు వస్తాయి. ముందుగా సోడియం స్థాయి తగ్గిపోతుంది. దీంతో, ఆలోచనల్లో స్పష్టత లోపించినట్టు ఉండటం, వాంతులు, కండరాల బలహీనత, పట్టేసినట్టు ఉండటం, తలనొప్పి వంటివి తలెత్తుత్తాయి అత్యంత అరుదైన సందర్భాల్లో.. మెంటల్ కన్‌ఫ్యూషన్, ఫిట్స్‌తో పాటూ కోమాలోకి కూడా వెళ్లొచ్చు.

ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే నీరు తాగే విషయంలోనూ నియంత్రణ పాటించాలని వైద్యులు చెబుతున్నారు. దాహం వేస్తోందా? లేదా? మూత్రం మరీ లేత పసుపు రంగులోకి ఉందా అనే విషయాలను గమనిస్తుండాలి. సాధారణంగా గంటకు ఒక లీటరు మించి నీటిని తాగకూడదని వైద్యులు చెబుతున్నారు. ఈ పరిమితికి లోబడి ఉంటే శరీరంలోని అదనపు నీటిని తొలగించేందుకు కిడ్నీలకు తగినంత సమయం దొరుకుతుంది. దీంతో, శరీరంలోని ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ ఆరోగ్యకర స్థాయిలో కొనసాగుతుంది.

ఇక ఓవర్ హైడ్రేషన్‌తో ఇన్‌ఫ్లమేషన్ తలెత్తిన సందర్భాల్లో పాటించాల్సిన కొన్ని చిట్కాలు కూడా ఉన్నాయి. పసుపు, అల్లం, ఆకుకూరలు, ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్, టమాటాలు, విత్తనాలు, గింజలు, గ్రీన్ టీతో ఈ ఇన్‌ఫ్లమేషన్ సులభంగా తగ్గించుకోవచ్చు.

# పేటీఎం, ఫాస్టాగ్‌పై ఆందోళనలు..

## ఆర్‌బీఐ మరో కీలక నిర్ణయం!




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం సంక్షోభం నుంచి వినియోగదారులను సురక్షితంగా ఉంచేందుకు ఆర్‌బీఐ సిద్ధమైంది. ఇందులో భాగంగా వచ్చే వారం నేషనల్ హైవే అథారిటీ (ఎన్‌హెచ్‌ఏఐ), కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రతినిధులతో భేటీ కానుంది. ఈ సమావేశంలో పేటీఎంపై విధించిన ఆంక్షల నేపథ్యంలో ఆ సంస్థ యూజర్ల భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ భేటీలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్(యూపీఐ) ద్వారా ఫాస్టాగ్ వ్యవస్థని నిర్వహిస్తున్న నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ)తో పాటు ఇతర వాటాదారులు ఆర్‌బీఐ అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. పేటీఎంపై ఆర్‌బీఐ గత వారం ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలపై పేటీఎం యూజర్లు ఫాస్టాగ్ గురించి, ఇతర చెల్లింపులు గురించి ఆర్‌బీఐని ప్రశ్నించారు. ఆ ప్రశ్నలన్నింటికి ఆర్‌బీఐ వచ్చే వారం ఎన్‌హెచ్‌ఏఐ, ఎన్‌సీపీఐతో భేటీ అనంతరం వివరణ ఇవ్వనున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి.

**టోల్ చెల్లింపుల కోసం ఫాస్టాగ్**

మన దేశంలోని టోల్ వసూళ్ల కోసం కేంద్రం ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఫాస్టాగ్ వ్యవస్థని అందుబాటులోకి తెచ్చింది. దీన్ని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏ ఐ) నిర్వహిస్తోంది. ఫాస్టాగ్లోని రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీ ద్వారా ఫాస్టాగ్‌కు అనుసంధానం చేసిన ప్రీ ప్రెయిడ్ లేదా సేవింగ్ ఖాతా నుంచి నేరుగా టోల్ చెల్లింపులకు అవకాశం కల్పిస్తుంది. ఈ ఫాస్టాగ్ చెల్లింపులు పేటీఎం ద్వారా జరుగుతున్నాయి. కానీ సెంట్రల్ బ్యాంక్ పేటీఎంపై ఆంక్షలు విధించడంతో ఇప్పుడు ఫాస్టాగ్ యూజర్లు.. టోల్ చెల్లింపులపై ప్రత్యామ్నాయ మార్గాల్ని అందుబాటులోకి తీసుకుని రావాలని కోరుతున్నారు.

నినాదం మార్కెట్

# ఇన్వెస్టర్లకు లాభాలు కురిపిస్తున్న స్టాక్...

**2 ఏళ్ల క్రితం కేవలం రూ.2 ఉన్న ఈ స్టాక్ భారీగాసంపదను కొన్ని రెట్లు రెట్టింపు చేసుకోవడానికి స్టాక్ మార్కెట్ అనేది బెస్ట్ రూట్. అయితే ఇందులో సరైన షేర్ వెతికిపట్టుకోవడం ముఖ్యమైన టాస్క్. సరైన జాగ్రత్తలు తీసుకొని, మంచి ఫండమెంటల్స్ ఉన్న షేర్స్ కొనాలే గానీ సిరుల పంట పండుతుందని చెప్పుకోవడంలో అతిశయోక్తి లేదు.**

ఏ షేర్ కొన్నా కూడా షార్ట్ టర్మ్ లో పానిక్ కాకుండా లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్మెంట్ చేయడం అనేది మదుపరులను లాభాల బాట పట్టిస్తుంది. స్టాక్ మార్కెట్ లో అద్భుతాలు చోటుచేసుకోవడం కొత్తేమీ కాదు. ప్రతి ఏడాది కొన్ని షేర్లు మల్టీబ్యాగర్లుగా మారి ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందిస్తుంటాయి. అలాంటి ఓ మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు చూద్దాం.

మీరు పెట్టుబడి పెట్టడానికి మల్టీబ్యాగర్ స్టాక్ కోసం చూస్తున్నట్లయితే, మీరు సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ షేర్లపై నిఘా ఉంచవచ్చు. ఇది EV ఛార్జర్‌ల తయారీలో దేశంలోనే ప్రముఖ కంపెనీ. ఈ రోజు ఫిబ్రవరి 8న కంపెనీ షేర్లు 4.99 శాతం పడిపోయి రూ.92.40 వద్ద ముగిశాయి. అదానీ టోటల్ ఎనర్జీస్‌తో.. సర్వోటెక్ కంపెనీ ఇటీవల ఒప్పందం కుదుర్చుకుంది. ఈ షేరు గరిష్టంగా రూ.108.70కు చేరింది.

**అదానీ టోటల్‌తో ఒప్పందం**

విమానాశ్రయాలు,ఇతర కీలక ప్రదేశాలలో ఛార్జర్‌లను అందించడానికి,ఇన్‌స్టాల్ చేయడానికి సర్వోటెక్.. అదానీ టోటల్ ఎనర్జీ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం..సర్వోటెక్ కంపెనీ ఛార్జర్‌ని తయారు చేసి సరఫరా చేస్తుంది..ఇన్‌స్టాల్ చేస్తుంది. 2030 నాటికి 75,000 గ్యాస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలనే అదానీ టోటల్ గ్యాస్ ప్రణాళికలో ఇది భాగం. అంతకుముందు, సర్వోటెక్ పవర్ సిస్టమ్స్.. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నుండి 1800 ఫాస్ట్ ఛార్జర్‌ల కోసం పెద్ద ఆర్డర్‌ను పొందింది. ఈ రూ. 120 కోట్ల ప్రాజెక్ట్‌లో..



**సర్వోటెక్ షేర్లు ఎలా పెరిగాయి?**

సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ షేర్లు గత నెలలో 22 శాతం పెరిగాయి. అదే సమయంలో, గత 6 నెలల్లో 24 శాతం రాబడిని ఇచ్చింది. గత ఏడాదిలో ఇందులో పెట్టుబడి పెట్టినవాళ్లు 343.46 శాతం అద్భుతమైన రాబడిని పొందారు. గత రెండేళ్లలో ఈ స్టాక్ 760 శాతం పెరిగింది. ఇది మాత్రమే కాదు, సెప్టెంబర్ 2021 నుండి ఇప్పటి వరకు 3,760 శాతం రాబడిని ఈ స్టాక్ ఇచ్చింది.

BPCL ఈ-డ్రైవ్ ప్రాజెక్ట్‌లో భాగంగా దేశవ్యాప్తంగా 1800 ఈవి ఛార్జర్‌లను తయారు చేయడం, సరఫరా చేయడం, ఇన్‌స్టాల్ చేయడం,వ్యూహాత్మకంగా ప్రధాన నగరాల్లోని బిపిసిఎల్ పెట్రోల్ పంపుల దగ్గర అమలు చేయడం వంటివి ఉంటాయి.

అదనంగా, BPCL యొక్క ఈ-డ్రైవ్ ప్రాజెక్ట్ కోసం దేశవ్యాప్తంగా అనేక ప్రదేశాలలో 2649 AC EV ఛార్జర్‌లను సరఫరా చేయడానికి,ఇన్‌స్టాల్ చేయడానికి కంపెనీ ఆర్డర్‌ను కూడా పొందింది. సర్వోటెక్ ఇప్పటికే 36 శాతం సరఫరా,ఇన్‌స్టాలేషన్ పనులను పూర్తి చేసింది. మొత్తం ప్రాజెక్ట్ మార్చి 2024 నాటికి పూర్తవుతుంది.

# భారీ డిస్కౌంట్లతో మెడ్‌ప్లస్..

## సొంతంగా తయారీ వల్లే సాధ్యమన్న కంపెనీ

**తక్కువ ధరలకు మందులను అందుబాటులోకి తేవడానికి రిటైల్ ఫార్మసీ చైన్ మెడ్‌ప్లస్ 'స్టోర్ జెనరిక్' అనే విధానాన్ని పరిచయం చేసింది. సొంతంగా తయారు చేసిన మందులను 50-80 శాతం వరకు డిస్కౌంట్‌తో అమ్ముతున్నట్లు ప్రకటించింది.**

ఈ మోడల్ కింద, 4,200 ఫార్మసీ స్టోర్లలో దాని సొంత బ్రాండ్‌కు చెందిన 600 లకుపైగా ఆఫ్ -పేటెంట్ మందులను అమ్ముతోంది. 'స్టోర్ జెనరిక్' అనేది అమెరికా వంటి దేశాల్లో విజయవంతంగా నడుస్తోంది. ఈ విషయమై కంపెనీ సీఈఓ గంగాడి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ " అకుమ్స్ ఇండియా, విండ్లాస్ బయోటెక్ వంటి ప్రఖ్యాత కాంట్రాక్ట్ డ్రగ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్స్ (సీడీఎంఓ)తో కలిసి పనిచేస్తున్నాం.

వారి ప్లాంట్లలోనే మందులను తయారు చేయిస్తున్నాం. మనదేశంలోని అన్ని టాప్ కంపెనీలు మందులకు ధీటుగా మా కంపెనీ మందులూ ఉంటాయి. ఈయూ, డబ్ల్యూహెచ్ఓ




ప్రమాణాలకు అనుగుణంగా ఇవి తయారవుతాయి. మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్ ఛానల్ ఖర్చులు లేకపోవడం వల్ల మేం మెడిసిన్స్‌పై 80 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నాం' అని ఆయన వివరించారు.

తెలంగాణలో విజయవంతమైన తర్వాత, మెడ్‌ప్లస్ ఇటీవలి నెలల్లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ ఒడిశాలో 'స్టోర్ జెనరిక్స్'ని ప్రవేశపెట్టింది.

## ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్ సెకండ్ లెవెల్ పరీక్షలలో ప్రతిభను చాటడం అభినందనీయం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్):**
ఇంటర్నేషనల్ మాథ్స్ ఒలింపియాడ్ సెకండ్ లెవెల్ పరీక్షలలో ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభనుచాటడం అభినందనీయం అని పాఠశా ల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ (ఎస్ ఎఫ్ ఓ) వారి ఆధ్వర్యంలో మాథ్స్ ఒలంపియా డ్ ఫస్ట్ లెవెల్ టెస్ట్ నిర్వహించగా ఐపీఎస్ పాఠ శాల 19 మంది విద్యార్థిని విద్యార్థులు మ్యాథ్స్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్ కి క్వాలిఫై కావడం జరిగిందని వీరు ఈనెల 11న కరీంనగర్లో జరగబోయే ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియా డ్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్ లో పాల్గొనడం జరుగు తుందని,విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఐపీఎస్ పాఠశాలకు మంచి పే రు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాథ్స్ ఉపాధ్యాయులు కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.500కు గ్యాస్ సిలిండర్ పై మొదలైన కసరత్తు

- మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున గౌడ్
- ప్రజా పాలన దరఖాస్తులను ఇంటింటా తిరుగుతూ పరిశీలన



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):**
రూ.5వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ పై కసరత్తు మొదలైందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని మున్సిపల్ కమిషనర్ తాటి మ ల్లికార్జున గౌడ్ మున్సిపల్ ప్రజలకు పిలుపుని చ్చాడు.ఈ మేరకు శుక్రవారంమున్సిపల్ కేంద్రం లోని ప్రతి వార్డు లో అంగన్వాడి,ఆర్ పి లు ఇం టింటా తిరుగుతూ మహాలక్ష్మి పథకం 5వందల కు గ్యాస్ సిలిండర్ పథకమునకు సంబంధించిన గ్యాస్ నెంబర్,ఆధార్ కార్డు ఫోన్ నెంబర్లు క్షుణ్ణం గా పరిశీలించి తప్పుల తడకను సవరిస్తున్నా రు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యా రెంటీ పథకాలలో భాగంగా ప్రజా పాలనలో మ హాలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదా రుల పేర్లు గ్యాస్ నెంబర్ లను అంగన్వాడి, ఆ ర్పీ లు ఇంటింటా తిరుగుతూ తప్పులను పరి శీలించి, సవరిస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో అంగన్వాడి,ఆర్పీలు సునీత,స్వాతి, అంజలి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగ పరుచుకోవాలి



**రామగిరి ఫిబ్రవరి 09( నినాదం న్యూస్):**
ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందు తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. శుక్రవారం నాగేపల్లి, బేగంపేట జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న తమ కళాశాలలో చేరి బంగారు భవష్యత్తును బాటలు వేసుకోవాలన్నరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమవతి , మేరీ, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుమల్, , ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, పాల్గొన్నారు.

## పీవీకి భారతరత్న గొప్ప విషయం



**మంథని ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):**
అపార చానికుడు బహుభాషా కోవిదుడు రాజకీయ దురంధరుడు పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటిం చడం గొప్ప విషయం అని డాక్టర్ సువర్ణ సులోచన శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ నుండి రాజకీయ అరంగరడం చేసి పీవీ నరసింహారావు దేశ ప్రధాని స్థాయి వరకు ఎదిగి దేశ కీర్తిని ప్రపంచంలో నలుదిశాల వ్యాపింప చేశారని కొనియాడారు. ఆయనకు భారతరత్న ప్రకటించడం తెలంగాణ ప్రజలకు, యావత్ తెలుగు ప్రజలకు గర్వకారణమని, మంథని గడ్డపైన జన్మించి నందుకు నాకు గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

## పారదర్శకంగా రూ.500కు గ్యాస్ సిలిండర్ వివరాలు నమోదు చేయాలి

- పెద్దపల్లి ఆర్డీవో మధు మోహన్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్):**
పారదర్శకంగా రూ 500 కు గ్యాస్ సిలిండర్ వి వరాలు నమోదు చేయాలి అని పెద్దపల్లి ఆర్డీవో మధు మోహన్ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం ఆల్లిపూర్, రెగ డిమద్దికుంట గ్రామాలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 లకు వంట గ్యాస్ దరఖాస్తు చేసు కున్న దరఖాస్తుదారుల ఇంటి ఇంటికి తిరిగి గ్యా స్ డీలర్,గ్యాస్ కనెక్షన్ వివరాలు,కస్టమర్ నెం బర్ ను యాప్ లో నమోదు చేయు ప్రక్రియను పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో శశి కళ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలనలో రూ .500 కే గ్యాస్ సిలిం డర్ మహాలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వివరాలు పారదర్శకంగా యాప్ లొ నమోదు చేయాలని సూచించారు.

# కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి!

- ఎస్పీ సురేష్‌కుమార్







**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 09(నినాదం న్యూస్):**
జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో నమోదు ఐ, పెండింగులో ఉన్నటువంటి కేసులలో నాణ్యమైన పరిశోదన చేసి, సత్వర పరష్కారానికి కృషీ చేయాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్ర వారం రోజున , జిల్లా పోలీస్ కార్యాలయం లో నెల వారీ నేర సమీక్షా,సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమోదు అయిన కేసులలో శిక్ష శాతం పెంచేందుకు,తీసుకోవాల్సిన చర్యలకై కృషీ చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు, న్యాయ అధికారులతో సమన్వాయం పాటీస్తు,బాధ్యతగా వ్యావహారించాలని సూచించారు. ఫాక్సో,ఎస్సీ,ఎస్టీ,గ్రేవ్ కేసులలో త్వరితగతిన పరిశో దన పూర్తి చేసి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేయాలని కోరారు.కేసు నమోదు నుండి ఛార్జ్ షీట్ వరకు ప్రతి విషయాన్ని కులకుషంగా పరిశోదన చేసి ఫైనల్ చేయాలి.రౌడీలు, కేడిలు,అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు.ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని తెలిపారు.సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోదన పూర్తి చేయాలని తెలిపారు.లక్ష్యం పెట్టుకొని పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలని కోరారు.దొంగతనం కేసుల్లో ప్రతి రోజూ కేసు చేదన గురించి అన్ని కోణాలలో పనిచేయలని కోరారు.ప్రతి ఉదయం,సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లోబాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ లో అధికారులు లాడ్జిలో మరియు పాత నేరస్థులను తనిఖీలు చేయాలని కోరారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. సి. సి. కెమెరా లను ప్రతి రోజూ మనిటర్ చేయాలని కోరారు.నేరాల అదుపునకు గురించి గ్రామాలలో ,పట్టణాలలో మరియు ప్రజలకు,ప్రజా ప్రతినిధిలకు ,యువకులకు ,గ్రామాల వి.పి.ఓ.లకు,పోలీస్ అధి కారులు సిబ్బంది అవగాహన కల్పించాలని సూచిన్చారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళుతున్న ఆసిఫాబాద్, రెబ్బన సీ. ఐ.లను సన్మా నించారు. ఆసిఫాబాద్ డిఎస్పీ వెంకటరమణ,కాగజ్నాగర్ డిఎస్పీ కరుణాకర్ ,జిల్లాలోని పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీ ఉండాలి



**మంథని ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పల్లెకు పోదాం బస్తీకి పోదాం కార్యక్రమం శుక్రవారం మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడలో ప్రారంభించి కేంద్రంలోని నరేంద్ర మోడీ పరిపాలనలో జరిగిన అభివృద్ధి పథకాలు ప్రజా సంక్షేమ పథకాలు ఇంటింటికి తిరుగుతూ దేశంలో మరోసారి ప్రభుత్వం రావాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా హిందువులకు కేంద్ర బిందువుగా అయోధ్య రామ మందిరం కేవలం మోడీ తోనే సధ్యమైనదని దేశంలో కరోనా కష్టకాలంలో వ్యాక్సిన్ అందించి కోట్లాది మంది ప్రజల ప్రాణాలు కాపాడారని అదేవిధంగా ప్రపంచ దేశాలకు సైతం మన దేశ వ్యాక్సిన్ సరఫరా అందించిన ఘనత కేవలం మోడీ కి సాధ్యమైందని విశ్వకర్మ యువజన పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక స్వావలంబన అందించి ఉపాధి కల్పన ఇవ్వడం జరుగుతుందని చిన్న సన్న కారు నిరుపేద రైతులందరికీ కిసాన్ సమాన్ యోజన కింద సంవత్సరానికి 6000 రూపాయల పెట్టుబడి సాయం అందివ్వడం జరుగుతుందని దేశంలోని నిరుపేదలకు ప్రతినెల ఉచిత రేషన్ బియ్యం 2029 వరకు అందివ్వడం జరుగుతుందని వివరించారు. వీధి వ్యాపారస్తులకు ముద్ర యోజన పథకం కింద సాయం చేస్తున్నారని బాలికా సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఆడపిల్లల తల్లిదండ్రులకు సాయం అందివ్వడం జరుగుతుందని గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీల నిర్మాణం రైతులందరికీ వ్యవసాయంలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గ్రామాలలో రైతు వేదికల నిర్మాణం వైకుంఠధామాల నిర్మాణం గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ స్థాయి పిల్లలకు పౌష్టికాహారం అందించడం స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించడం పల్లె దావకానాలు ఏర్పాటు చేయడం ఇంకా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర నిధుల ద్వారా నిర్మించడం జరిగిందని నేషనల్ హైవేల నిర్మాణాల ద్వారా ప్రతి గ్రామంతో కనెక్టివిటీ పెరిగిందని వివరించారు. అనంతరం మంథని పట్టణ ఇన్చార్జ్ సబ్బని సంతోష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశం విశ్వ గురువు స్థాయిగా ఎదగడానికి ప్రధానమంత్రి కృషి ఎంతో ఉందని లేబర్ కార్డు ఆయుష్మాన్ భారత్ లాంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి సుభిక్ష పరిపాలన అందించడం జరిగిందని గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించి మరోసారి కేంద్రంలో మోడీ రావాలని మరిన్ని ప్రజా సంక్షేమ పరిపాలన అందించే విధంగా ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్ మంథని అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ఫుల్ టైమర్ నరేందర్ పట్టణ ఉపాధ్యక్షులు దాసరి శ్రవణ్ కోశాధికారి పార్వతి విష్ణు భీమనపల్లి సురేందర్ దాసరి ప్రశాంత్ పాల్గొన్నారు.

## పీవీకి భారతరత్న రావడం గర్వకారణం

### ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):**
తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల సృష్టి కర్త, బహుభాషా కోవిదుడు పీవి నరసింహ రావు కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం పట్ల రాష్ట్ర ఐటి పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తంచేశారు. దేశ ప్రధాని గా పివి చేసిన సేవలు గుర్తు చేసుకోవడంతో పాటు పివీ కి భారత రత్న ప్రకటించాలని అనేక సార్లు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, ఇప్పటికైనా పీవీ గారి సేవలు గుర్తించి భారతరత్న ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి తెలిపారు.మంథని నియోజక వర్గం నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన పీవీ నరసింహారావు దేశ ప్రధాని స్థాయి వరకు ఎదిగారని తెలిపారు. పూర్వం మంథని ఎమ్మెల్యేగా పీవీ నరసింహారావు పనిచేశారని, అనంతర కాలంలో తన తండ్రి శ్రీపాదరావు కూడా అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని, ఇప్పుడు తాను కూడా మంథని నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించడం కేవలం మంథని ప్రజలకే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు గర్వకారణమని స్పష్టం చేశారు.

## ఫిబ్రవరి 12న సదరం స్లాట్ బుకింగ్ : డిఆర్డిఓ శ్రీధర్

**పెద్దపల్లి, ఫిబ్రవరి 09: (నినాదం న్యూస్):**
దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఫిబ్రవరి 12న సోమవారం ఉదయం 11.35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, దృష్టి లోపం ఉన్నవారు ఫిబ్రవరి 15, మార్చ్ 14 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఫిబ్రవరి 22, మార్చ్ 21 తేదీల స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు ఫిబ్రవరి 29, మార్చ్ 28 నాటి స్లాట్ నమోదు కొరకు ఫిబ్రవరి 12న ఉదయం 11.35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డిఆర్డిఓ శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజా పాలన దరఖాస్తుల సవరణలు గడువులోగా పూర్తి చేయాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి, ఫిబ్రవరి 09: (నినాదం న్యూస్):**
నిర్దేశిత సమయంలో ప్రజాపాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లిలోని 13వ వార్డులో జరుగుతున్న మహాలక్ష్మి పథకం గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అర్హులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజా పాలన కార్యక్రమం లో తీసుకున్న దరఖాస్తులలో వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన సమయంలోగా క్షేత్రస్థాయి ధ్రువీకరణ పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి తప్పనిసరిగా వివరాలను సేకరించాలని, అర్హులందరికీ ప్రభుత్వ పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్, 13వ వార్డు కౌన్సిలర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు

**బోథ్, ఫిబ్రవరి 9(నినాదం న్యూస్ )** విద్యార్థులకు గ్రంథాలయలు జ్ఞానబండాగారాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం తలమడుగు మండలంలోని రుయ్యడి గ్రామంలో దాతల సహకారంతో స్వామి వివేకానంద గ్రంథాలయంను అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించిన్నారు. ఈ కార్యక్రమన్ని ముందుఉండి నడిపించి, 40,000 రూపాయల విలువల గల స్టడీ మెటీరియల్స్ కొన్నిచ్చిన తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ని కుర్చీలు, ర్యకులు కొనిచ్చిన దాతలను అభినందించిన జిల్లా కలెక్టర్ గారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ బాబాన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ రావు, ఎంపీటీసీలు రమేష్ రెడ్డి, వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ పోత రెడ్డి, జిల్లా అధికారులు ఈఈ పిర్ మహవీర్, డీపీవో శ్రీనివాస్, డీపీరో ఓ విష్ణు, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీఓ రమాకాంత్, పంచాయతీ సెక్రటరీ అభయ్ కుమార్, వార్డ్ సభ్యులు లోక ప్రవీణ్ రెడ్డి, గ్రంథాలయం ఇన్చార్జి బొజ్జ మహేందర్, ఎస్సి సెల్ అద్యక్షులు అశోక్, దివాకర్, వెంకటేష్, గాజుల సాంబశివ్, రాకేష్, పడల మహేందర్, మేస్త్రి గంగారెడ్డి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి దొంగలతో అటవీశాఖ అబాసు పాలు...!


**కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అటవీప్రాంతంలో నాణ్యమయిన టేకు కలప లబ్యమవుతుంది. ఏజెన్సీ ప్రాంతాలలో లభించే నాణ్యమైన కలప కోసం, స్మగ్లర్లు విచ్చలవిడిగా అడవిని నరికి వేస్తూ అక్రమ కలప రవాణాలను కొనసాగిస్తున్నారు. గతంలో ఏజెన్సీ ప్రాంతాలలోని దట్టమైన అడవిని నరికివేసి సాగుభూములుగా మార్చివేశారు. అటవీ విస్తీర్ణం ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉండడంతో గత ప్రభుత్వం అడవి నరికివేతలపై దృష్టి సారించి, అటవీ విస్తీర్ణం పెంపుదల కోసం పలు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే అటవీ శాఖను ప్రతిష్టపరిచి, వారికి అవసరమైన వాహనాలను సమకూర్చింది, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిని నియమించింది. హరితహారం లాంటి పథకాన్ని గత కొన్ని సంవత్సరాలుగా అమలు చేయడం జరుగుతున్నది. హరితహారం కోసం ప్రభుత్వం భారీగానే నిధులు ఖర్చు చేయడం జరుగుతున్నది. కడప అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి, కలప స్మగ్లింగ్ ను కొంతమేర అరికట్టగలిగింది. సిబ్బంది నియామకం, వాహనాలను సమకూర్చడం,హరితహారం, తదితర చర్యల వలన అటవీ సంరక్షణ చేయగాల్గినారు. అంతే కాకుండా, అటవీ ప్రాంతం సమీపం లోని రైతులు తమ వ్యవసాయ పనిముట్లు కోసం,వంటచెరకు కోసం అడవి పైనే ఆధారపడే వారు, వారిని నిలువరించడంలో సఫలీకృతం అయ్యారు.

**ఇంటిదొంగలతో అబాసుపాలు.........**
కలప అక్రమ రవాణాపై కటిన చర్యలు చేపట్టిన అటవీ శాఖ, తదనంతరం ఇంటి దొంగల వలన అభాసుపలవుతున్నది. అటవీ శాఖ లోని కింది స్థాయి సిబ్బందిలో కొందరు, అక్రమ కలప స్మగ్లర్ల తో చేతులు కలిపడంతో అటవీ సంరక్షణ చర్యలు నిరుగారిపోతున్నాయి. ఇంటి దొంగల విషయమై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు, ఆయా ప్రాంతాలలో వీధుల పట్ల నిర్లక్షం చేస్తున్నవారిపై కటినంగా వ్యవహారిస్తు,వీధుల నుండి తొలగిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నవారీ పై ఓ కన్నేసి ఉంచుతున్నారు.ఆయా బిట్లలో పని చేస్తున్న సిబ్బంది పనితీరు సరిగా లేకుంటే సస్పెండ్ చేస్తున్నారు. అంతర్గత విచారణ జరిపి సిబ్బంది పై కటీన చర్యలు తీసుకుంటు న్నారు.అందుకు అనుగుణంగా గురువారం రోజున అటవీ శాఖ ఉన్నతధికారి, ధీరజ్ కుమార్ తె్రివల్,ఆదేశాల మేరకు ఆయా రేంజ్ లలో కార్డాన్ సెర్చ్ లు కొనసాగించారు, బృందాలుగా విడి పోయి ఏజెన్సీ ప్రాంతాలను జల్లేడా పట్టారు, జ్వోడేఘట్,రేంజ్ లోని బందర్,పెద్దద్దోబా, పిక్లితండ,వంజరిగుడ, గ్రామాలలో కార్డాన్ సెర్చ్ చేశారు సుమారు లక్ష రూపాయల కలప,నాలుగు లక్షల విలువ చేసే యంత్రాలను స్వాధీనం చేసుకూన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):**
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తు రసీదు,ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు )నెంబర్,ఆధార్ కార్డు నెంబర్ లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఒకవేళ ఏదైనా కారణం వలన తమ సిబ్బంది వచ్చినపుడు మీరు అందుబాటులో లేనట్లయితే పైన తెలిపిన వివరాలను మీ దగ్గరలో గల విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో గాని,విద్యుత్ సహాయ గణాంక అధికారి కార్యాలయంలో సంబంధిత వివరాలను ధ్రువీకరించుకోవాలని సూచించారు.

## దేశభక్తిని పెంచే నిత్య జన గణ మన గీతాలాపన



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలలో దేశభక్తిని పెంచే నిత్య జన గణ మన కార్యక్రమాన్ని ప్రతిరోజు ఉదయం 8గంటలకు నిర్వహిస్తున్నారు.ఈ నిత్య జన గణ మన కార్యక్రమాన్ని గత నెల జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభిం చారు.ప్రతిరోజు ఈ జన గణ మన జాతీయ గీతాలాపన కార్యక్రమం స్థానిక జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండడం విశేషం.ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బజార్ ఏరియా ప్రధాన రహదారి గుండా వెళ్లే ప్రజలు ప్రతి ఒక్కరు జాతీయ గీతాలాపన జరిగే సమయంలో ఎక్కడి వారు అక్కడే నిలిచిపోయి జాతీయ గీతానికి వందనం చేస్తు తమ దేశభక్తిని చాటుకుంటున్నారు.గత 15 రోజులుగా నిర్వహిస్తున్న ఈ జాతీయ గీతాలాపన కార్యక్రమానకి పట్టణంలోని ప్రతి ఒక్కరు హాజరై తమ దేశభక్తిని చాటుకుంటున్నారు.కొంతమంది యువకులైతే ప్రతి రోజు జాతీయ గీతాలాపన కార్యక్రమానికి ప్రత్యేకంగా సమయానికి హాజరవుతు దేశం పట్ల ఉన్న తమ దేశభక్తిని చాటుకుంటున్నారు.

# అబ్బురపరిచిన విద్యార్థి వరుణ్ కోమల్ ప్రతిభ






ఇల్లందు,ఫిబ్రవరి9(నినాదం న్యూస్):సింగరేణి హైస్కూల్ లో 9వ తరగతి విద్యనభ్యనిస్తున్న వరుణ్ కోమల్ ప్రతిభను చూస్తే ఔరా అనాల్సిందే.జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1వరకు విజయవాడలో జరిగిన సౌత్ జోన్ సైన్స్ ఫెయిర్ లో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ టీచర్ విష్ణు ప్రియ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు సహకారంతో ఆధునిక టెక్నాలజీని వాడుకుంటూ సరికొత్త స్మార్ట్ అగ్రి రోబో ప్రాజెక్టును రూపకల్పన చేశాడు.ఆలోచింపజేసే సాంకేతిక ఆవిష్కరణతో అందరినీ మెప్పించి ఏకంగా రెండవ స్థానంలో నిలిచాడు.ఈ సైన్స్ ఫెయిర్‌లో దక్షిణాదిలో ఉన్న ప్రతి రాష్ట్రం నుంచి 35 అత్యుత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేయగా మొత్తం 210 వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు.స్మార్ట్ అగ్రి రోబో ప్రాజెక్ట్ ద్వారా రైతులకు వ్యవసాయ భూమిని దున్నడం,సాగు చేయడం,వ్యవసాయ భూమికి కావాల్సిన మందును,నీళ్లను స్ప్రే చేయడం,రైతులకు కూలీల బెడదను నివారించడం,భూమి,గాలిలో తేమ శాతం ఎంత ఉందని తెలుకోవచ్చున్నారు. అంతేకాకుండా సెన్సార్ ద్వారా దాదాపు 5 కిలోమీటర్ల వరకు మొబైల్ ఫోన్ లింక్ తో వాతావరణము యొక్క వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. త్వరలోనే నేషనల్ స్థాయిలో వర్చువల్ మోడ్ ద్వారా ఈ ప్రాజెక్టును విద్యార్థి వరుణ్ కోమల్ ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.ఏది ఏమైనా వయసుకు మించిన పరిణతిని ప్రదర్శిస్తూ సాంకేతిక ఆవిష్కరణలతో అబ్బురపరిచిన విద్యార్థి ఇప్పటి నుంచే శాస్త్ర,సాంకేతిక పరిశోధనల వైపు మళ్లేందుకు ఈ ప్రాజెక్ట్ దోహదం చేస్తుందని ఉపాధ్యాయులు అంటున్నారు.మరో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ధనలక్ష్మి తోడ్పాటు అందించారు.

### జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులతో
# డిప్యూటీ మేయర్ సమీక్ష



హైదరబాద్, నినాదం న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి తార్నాక లోని తమ క్యాంప్ కార్యాలయంలో ఈరోజు జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, సిటీని ప్రణాళికా బద్ధంగా నిర్మించడంలో టౌన్ ప్లానింగ్ లో పనిచేసే అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. అలాగే అక్రమ కట్టడాల పై ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి అని అదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రజిత, సైట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, చైన్‌మెన్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతం యూనివర్సిటీని సందర్శించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్ ): రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం( 7) సెగ్మెంట్లకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల ఏర్పాటు కోసం శుక్రవారం పటాన్చెరు మండలం రుద్రారం వద్ద గల గీతం డీమ్డ్ యూనివర్సిటీని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సందర్శించి ఆయా గదులు, హాళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పటాన్చెరు డిఎస్పీ, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, పటాన్చెరు తాసిల్దార్ భాస్కర్, ఆర్ అండ్ బి అధికారులు, గీతం యూనివర్సిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు



పరకాల ఫిబ్రవరి 9 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. సత్తా ఏంటో చాటాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని పరకాల,నడికూడ,ఆత్మకూర్,దామెర,గీసుగొండ,సంగేమ్ మండలాల ఎంపిపి,జెడ్పిటిసి,మండల అధ్యక్షులు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులతో వారు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..గడిచిన పది సంవత్సరాలలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సక్రమంగా వినియోగిస్తూ, పంచాయతీలను అభివృద్ధి పర్చుకోవడంలో సర్పంచుల కృషి మరవలేనిదని అన్నారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన గడువు ముగిసిన సర్పంచులను చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా అభినందించారు.అదేవిధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడకుండా ముందుకు సాగాలని,వారికి తనతో పాటు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, తాను ప్రజల మధ్యే ఉంటానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానన్నారు.

# కార్యదర్శి ప్రవర్తనపై అధికారుల ఆగ్రహం

**నినాదం కథనానికి స్పందన**

**కార్యదర్శికి మెమో జారీ : ఎంపీఓ పర్వీన్**






కారేపల్లి, ఫిబ్రవరి 09 (నినాదం న్యూస్): నా స్టైలే వేరు.. నా రూటే సపరేటు... అన్న రీతిలో రెండు రోజుల క్రితం ధూమపానంతో ఊగిపోయిన రేలకాయలపల్లి కారదర్శిపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈయన ఎక్కడున్నా ఇదే పరిస్థితి ఉంటుందని, ఇప్పటికే మండల పరిషత్ కార్యాలయంలో గుసగుసలు మొదలయ్యాయి.

మెమో జారీ చేసాం : ఎంపీఓ

బహిరంగ ప్రదేశాల్లో రేలకాయలపల్లి కార్యదర్శి సైదా రెడ్డి ధూమపానం చేయడంపై ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ పర్వీనా లు చర్చ సాగింది. వారం క్రితం రేలకాయలపల్లి ప్రాంతంలో నర్సరీ ధ్వంసం విషయంలో నిర్లక్ష్యం వహించిన ఇదే కార్యదర్శికి ఎంపీడీవో మెమో జారీ చేశారు. ఎంపీఓ పర్వీన మాట్లాడుతూ.. పని సక్రమంగా చేయని వారిపై చర్యలు ఉంటాయని, కార్యదర్శి సైదా రెడ్డి ప్రవర్తన విషయంలో మెమో జారీ చేసి ఉన్నతాధికారులకు విషయం తెలియజేస్తామన్నారు.

కార్యదర్శి ప్రవర్తన ఇంతేనా

గతంలో జిల్లాలో పని చేసిన ప్రదేశాల్లో కార్యదర్శి పనితీరు ఇదేవిధంగా ఉందని, కలెక్టర్ నుండి ఉన్నతాధికారుల వరకు కార్యాలయంలో చర్చలు మొదలయ్యాయి. అంతేకాక గతంలో తను పనిచేస్తున్న ఉద్యోగం నుండి కూడా టర్మినేట్ అయ్యి మళ్లీ రీజన్ అయ్యాడని ఎంపీడీవో కార్యాలయంలో చర్చలు మొదలయ్యాయి. అయినా కార్యదర్శి లో మార్పు రాకపోతే ఎలా అని బహిరంగంగా తోటి ఉద్యోగులు పేర్కొంటున్నారు. లోతుగా వెళితే.. ఈ కార్యదర్శుల వ్యవహారం పై మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చేలా ఉన్నాయి..

## సినిమా నినాదం

# సైలెంట్ గా.... సినిమా చేసేస్తున్న అనుష్క



టాలీవుడ్ అగ్ర కథానాయిక, మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రలకు కేరాఫ్ స్వీటీ అనుష్క ఈ మధ్య సినిమాల్లో నెమ్మదించింది. కథల ఎంపికలో ఎప్పుడు ఆచితూచి అడుగులేస్తుంది. ఏ పాత్ర పడితే అది చేయకుండా వచ్చిన అవకాశాల్లో తనకు ఏది నప్పుతుందో చూసుకుని మాత్రమే సినిమాలు అంగీకరిస్తుంది. గత ఏడాది 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది. ఆ తర్వాత తన తాజా చిత్రంపై ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే ఆమె తెలుగులో ఇప్పటికే ఓ చిత్రాన్ని సైలెంట్‌గా పట్టాలెక్కించినట్లు తెలిసింది. ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్నట్లు, యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రిష్ శైలికి తగ్గట్టు ఓ బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఛాలెంజింగ్ పాత్రను అనుష్క పోషిస్తుందని ప్రచారం జరుగుతోంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాని త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అనుష్క మలయాళంలో 'కథనార్' అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిది. క్రిష్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో 'హరిహర వీర మల్లు' చిత్రంతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం పవన్ రాజకీయాలతో బిజీగా ఉండటంతో ఆ చిత్రం డిలే అవుతోంది. ఈ గాప్ లో క్రిష్ ఓ చిత్రం చేయాలనే భావనతో అనుష్కతో సినిమా చేస్తున్నట్లు తెలిసింది

# గజిబిజి గందరగోళంగా ఈగిల్



రవితేజ కథానాయకుడిగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా 'ఈగల్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా కూడా పెద్ద బడ్జెట్ మూవీ అవుతుంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్ ఒక ముఖ్యపాత్రలో కనిపించగా, కావ్య థాపర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా ప్రచార చిత్రాలు ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఢిల్లీలోని ఒక జాతీయ వార్తాపత్రికలో పనిచేసే జర్నలిస్ట్ నళిని రావు (అనుపమ పరమేశ్వరన్) అనుకోకుండా ఒక చేనేత వస్త్రాన్ని చూస్తుంది, ఆసక్తిగా అది ఎక్కడనుండి వచ్చింది, అది తయారు చేసే వ్యక్తి గురించి ఆరా తీసి ఒక చిన్న వార్తగా పత్రికలో రాస్తుంది. ఆ వార్త చూసిన ఇంటిలిజెన్స్, రా డిపార్టుమెంట్స్ రంగంలోకి దిగి ఆ పేపర్ ఒకరోజు ప్రింట్ అవకుండా అడ్డుకొని, ఆ వార్త ఎలా వచ్చింది, ఎవరు రాసారు అని ఆరా తీస్తారు. పత్రిక యాజమాన్యం ఆ వార్త రాసిన నళినిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. అప్పుడు నళినికి ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలన్న ఆసక్తి పెరిగి మదనపల్లి వచ్చి అక్కడ తన పరిశోధన ప్రారంభిస్తుంది. అక్కడ వున్న పోలీసు అధికారి చెంగల్ రెడ్డి (మిర్చి కిరణ్), ఎంఎల్ఏ (అజయ్ ఘోష్) అతని పిఏ (శ్రీనివాస్ రెడ్డి) వీళ్లందరినీ అడిగితే అతని పేరు సహదేవ్ వర్మ (రవి తేజ) అని తెలుస్తుంది. అతను అక్కడ పత్తిని పండించి చేనేత కార్మికులకు అండగా వున్నాడు అని తెలుస్తోంది. అతని గురించి చాలా లోతుగా పరిశోధన మొదలుపెట్టిన నళినికి సహదేవ్ వర్మ గురించి అనేక ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి. భారతదేశంతో పాటు విదేశీ ప్రభుత్వాలు కూడా ఈ సహదేవ్ వర్మ గురించి వెదుకుతున్నారని, ఎక్కడో యూరప్‌లో మారణాయుధాలు ఈగల్ పేరుపై దొంగతనంగా సప్లై చేసే అతను.. ఇక్కడ సహదేవ్ వర్మగా ఎందుకున్నాడు? అతని భార్య రచన (కావ్య థాపర్)కి ఏమైంది? అన్నదే కథ. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తీసిన ఈ 'ఈగల్' కూడా కెజిఎఫ్ కోవలోకి వస్తుంది. సినిమా

అనుపమ పరమేశ్వరన్ కథ చెప్పడంతో మొదలవుతుంది. అక్కడనుండి ఆమె పరిశోధనకు మదనపల్లె వస్తుంది, ఇక అక్కడనుండి రవితేజ పాత్ర కోసం బిల్డప్ మొదలవుతుంది. కథ ఏమీ లేకుండా వూరికే అందరూ రవితేజ పాత్ర కోసం బిల్డప్ ఇచ్చుకుంటూ వెళతారు. సినిమా మొదలైన 45 నిముషాల వరకు రవి తేజ పాత్ర అసలు తెరమీదకి రాదు. టూకీగా చెప్పాలంటే మారణాయుధాలని దొంగ రవాణా చేసి యూరప్ దేశాల్లో ఈగల్ గా పేరొంది తుపాకీ అద్భుతంగా పేల్చగల వ్యక్తి.. అదే మారణాయుధాలని ఎక్కడ దొంగ రవాణా అవుతున్నా పట్టుకొని తనదగ్గర ఉంచుకుంటాడు, ఎందుకు? దాని వెనకాల వుండే నేపథ్యం ఏమిటి అనేది కథ. వినటానికి చాలా బాగుంది, ఇది బాగా చెప్పొచ్చు కూడా. కానీ దర్శకుడు ఈ కథనే చిలవలు పలవలుగా చేసి, అటు ఇటు తిప్పి, ఎంతసేపూ ఒక్కో సన్నివేశం మీదే దృష్టి పెట్టాడు కానీ, కథ, కథనం మీద సరిగ్గా దృష్టి పెట్టలేదు. రెండో సగంలో రవితేజ, కావ్య థాపర్ మధ్య నడిచే సన్నివేశాలు కథానాయకుడికి తుపాకీ పేల్చడంలో ఎంత ప్రవేశం వుందో చెప్పటం కోసం అన్నట్టుగా తుపాకీతో సమాధానాలు చెప్పించాడు. అలాగే సహదేవ్ వర్మ వుండే ఇంటి దగ్గర ఏమి జరిగింది అనేది చిన్న పిల్లాడితో ఫ్లాష్ బ్యాక్ చెప్పించాడు, అతను గ్రనేడ్స్, గన్స్, పోలీసులు, మిలిటరీ వీటన్నిటి గురించి చెప్పేస్తూ ఉంటాడు. ఇలాంటివి విచిత్రాలు చాలా వున్నాయి సినిమాలో. రా చీఫ్ మధుబాల, డిఫెన్స్ మినిస్టర్, మిగతా ఇంటిలిజెన్స్ సభ్యులు అందరూ ఢిల్లీలో ఒక గదిలో మదనపల్లిలో జరిగే విధ్వంసాన్ని సీసీ కెమెరాల్లో చూస్తూ ఉలిక్కిపడుతూ వుంటారు. అలాగే కొన్ని కొన్ని సన్నివేశాలు మరీ నవ్వు తెప్పిస్తాయి. అనుపమ మదనపల్లిలో ఉంటుంది, ఏదో తెలుసుకోవాలంటే అజయ్ (నవదీప్)ని అడగాలి అంటారు, వెంటనే పోలాండ్ రాజధాని వార్సాలో నవదీప్ తో మాట్లాడుతూ కనిపిస్తుంది. దర్శకుడు కథని వెనక్కి, ప్రస్తుతానికి.. మళ్ళీ వెనక్కి ఇలా సరిగ్గా చెప్పలేకపోయాడు అనిపిస్తుంది. కథను నేరుగా వెండితెర పైన అర్థం అయేటట్టు చూపిస్తే బాగుందేమో అనిపిస్తుంది.దర్శకుడు సరైన విధంగా చూపించడంలో పూర్తిగా విఫలం అయ్యాడు అనిపిస్తుంది.


# 'ఐ హేట్ లవ్' నేనూ ప్రేమలో పడ్డాను

## 16న విడుదలకు సిద్ధం




సుబ్బు, శ్రీవల్లి, కిట్టయ్య ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'ఐ హేట్ లవ్'. 'నేనూ ప్రేమలో పడ్డాను' అనేది ఉపశీర్షిక. వెంకటేష్. వి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని డాక్టర్ బాల రావి నిర్మించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను 'గుడుంబా శంకర్' చిత్ర దర్శకుడు వీరశంకర్ చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఇదే కార్యక్రమంలో చిత్ర విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఫిబ్రవరి 16న ఈ చిత్రం థియేటర్లో విడుదల కానుంది.ట్రైలర్ విడుదల చేసిన అనంతరం డైరెక్టర్ వీర శంకర్ మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా బాగుంది. సహజత్వంగా చాలా బాగా చిత్రీకరించారని, అన్నివర్గాల వారికి ఈ చిత్రం నచ్చుతుందని అన్నారు. ప్రేక్షకులు మంచి చిత్రాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఫిబ్రవరి 16న వస్తున్న ఈ సినిమాని కూడా ప్రేక్షకులు మంచి సక్సెస్ చేస్తారని కోరుతూ.. చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నిర్మాత డాక్టర్ బాల రావి మాట్లాడుతూ.. కథ పరంగా ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించాము. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. మా సినిమా అంత ప్రశాంతంగా ఆస్వాదించవచ్చని తెలిపారు.

# మేకప్ తీసేసి రమ్మన్న మణిరత్నం సార్



బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, మనీషా కొయిరాలా, ప్రీతి జింటా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'దిల్ సే' ఈ సినిమాకు కోలీవుడ్ స్టార్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహించాడు. ఇక ఈ సినిమాతోనే ప్రీతి జింటా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా విషయాలను గుర్తు చేసుకుంటూ.. 26 ఏండ్ల తర్వాత ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోను 'దిల్ సే' మూవీ సెట్‌లో మొదటి రోజు తీశారు. ఈ సినిమాలో అవకాశం రాగానే మణిరత్నం సర్, షారుఖ్ ఖాన్‌లతో పని చేయడానికి ఆత్రుతగా ఎదురు చూశా. మణి సార్ నన్ను ఫస్ట్ చూడగానే నా దగ్గరకి వచ్చి ముఖం కడుక్కొని రమ్మని నవ్వుతూ చెప్పారు. అయితే నేను జోక్ చేస్తున్నారనుకున్నా. సార్? నా మేకప్ పోతుంది అన్నాను. నాకు కూడా కావలసింది అదే.. దయచేసి మీ ముఖం కడుక్కోండి అన్నాడు. దీంతో మేకప్ తీసేశాను. ఆ తర్వాత తీసిన క్లోజప్ షాట్ అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటో నా తొలి సన్నివేశంలోనిది. ఇంత అందమైన ఫొటో తీసిన మా ఫొటోగ్రఫీ డైరెక్టర్ సంతోష్ శివన్‌కు ధన్యవాదాలు అంటూ ప్రీతి జింటా రాసుకోచ్చింది.